జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 04 ఫిబ్రవరి 2026 | సంపుటి: 18 | సంచిక: 330 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మాఘ మాసము , ఉత్తరాయణము , శిశిర రుతువు, సూర్యోదయం : 06:44 AM , సూర్యాస్తమయం : 06:22 PM. దిన ఆనందాది యోగము : స్థిర యోగము, ఫలితము: శుభమైన దే కాని జాగ్రత్త అవసరము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## గవర్నర్ కోటా ఎమ్మెల్సీల ఎంపికకు నో అబ్జెక్షన్: సుప్రీం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3(ప్రజాజ్యోతి): తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల ఎంపిక విషయంలో సుప్రీంకోర్టు స్పష్టత ఇచ్చింది. ఎమ్మెల్సీల ఎంపికకు అడ్డంకిగా తమ ఉత్తర్వులు లేవని తేల్చి చెప్పింది. గతేడాది ఆగస్టు 13 నాటి మధ్యంతర ఉత్తర్వుల్లోనే స్పష్టంగా చెప్పామని

మిగతా1 2లో..

## మరోమారు ఝలక్ ఇచ్చిన పసిడి ధరలు

**తగ్గినట్లే తగ్గి పెరిగిన బంగారం, వెండి రేట్లు**

హైదరాబాద్,ఫిబ్రవరి 3(ప్రజాజ్యోతి): తగ్గినట్లే తగ్గిన బంగారం, వెండి ధరలు మరోసారి పెరిగాయి. యూఎస్ ఫెడ్‌కు కొత్త

మిగతా 2లో..



# మన సహనమే విజయానికి బాట

- విమర్శలు వచ్చినా ఓర్పుతో సహించాం
- అదే ఇప్పుడు మనలను ముందకు తీసుకెళ్లింది
- అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై ప్రధాని మోడీ
- ఎన్డీఏ సమావేశంలో మోడీని సన్మానించిన ఎంపీలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3(ప్రజాజ్యోతి): ఇంతకాలం సహనంగా ఉన్నందువల్లనే అమెరికాతో వాణిజ్య ఒప్పందం అమనకు అనుకూలంగా మారిందని ప్రధాని మోడీ అన్నారు. ఇది ఓ చారిత్రాత్మక ముందడుగగా ఆయన అభివర్ణించారు. ఎన్ని విమర్శలు వచ్చినా తట్టుకుని ఓర్పుతో ఓపిక పట్టామని అన్నారు. అమెరికాతో భారత్ కుదుర్చుకున్న చారిత్రక వాణిజ్య ఒప్పందంపై ఎన్డీఏ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు.భారత్, అమెరికా మధ్య జరిగిన వాణిజ్య ఒప్పందాన్ని(ట్రేడ్ డీల్) 'ఈ శతాబ్దపు అతిపెద్ద ఒప్పందం'గా ప్రధాని మోదీ అభివర్ణించారు. ఇది అంతర్జాతీయంగా పెరుగుతున్న భారత దేశ ప్రాముఖ్యతను మరింత పెంచుతుందని తెలిపారు. మంగళవారం ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశానికి ప్రధాని మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత్, అమెరికా మధ్య కుదిరిన ట్రేడ్ డీల్ కారణంగా ఇరు దేశాల పరస్పర సుంకాలు ప్రస్తుతం ఉన్న 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గాయని వెల్లడించారు. ప్రపంచ వ్యవహారాల్లో,

మిగతా 2లో..

## రష్యా నుంచి చమురు కొనుగోళ్లలో హామీ

- కొనుగోళ్లు తగ్గిస్తామని భారత్ హామీ ఇచ్చింది
- అందుకే ట్రేడ్ డీల్ కు అంగీకరించాం
- అమెరికా సెనెటర్ లిండ్సే గ్రాహమ్ వెల్లడి



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3(ప్రజాజ్యోతి): ఎట్టకేలకు భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం కుదిరింది. దీనిపై అటు అమెరికా, ఇటు ఆసియా రాజకీయ, వాణిజ్య వ్యవహారాల పరిశీలకులు, ప్రజా ప్రతినిధులు కీలకమైన విశ్లేషణలు చేశారు. ఈ డీల్‌కు దారితీసిన పరిస్థితులు, కారణాలను వారు లోతుగా విశ్లేషించారు. రష్యా నుంచి ఆయిల్

మిగతా 12లో..

## భారత్ రష్యా వ్యూహాత్మక భాగస్వామి

- చమురు దిగుమతులపై చర్చ జరగలేదు
- చమురు కొనుగోలు నిలిపివేస్తారన్నది అవాస్తవం
- డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలపై స్పందించిన రష్యా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3(ప్రజాజ్యోతి): అమెరికాతో భారత వాణిజ్య ఒప్పందం వేళ రష్యా పలు కీలక వ్యాఖ్యలు చేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై

మిగతా 12లో..

# రేవంత్‌ను చూసి యువత ఛీ కొడుతోంది

- నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోంది
- ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఎక్కడ?
- నిరుద్యోగుల ఉసురు తగులుతుంది
- ఉద్యోగాల నియామక హామీల్లో మోసం
- ఇప్పుడు ఐదేళ్లలో ఇస్తామంటూ మాటమార్చింది
- అబద్ధపు హామీలిచ్చి యువతను వంచించింది
- రైతుబంధు, మహిళల విషయంలోనూ మోసం
- జాబ్ క్యాలెండర్‌ను పాతరేసిన ప్రభుత్వం
- రెండేళ్లయినా మహిళకు రూ.2500 ఊసేలేదు
- ఆరు గ్యారెంటీలన్నీ అక్షరాలా గారడీలే
- 420 హామీలన్నీ నయవంచన మాత్రమే
- కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్ర విమర్శలు





హైదరాబాద్,ఫిబ్రవరి 3(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను నట్టేట ముంచిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు ఐదేళ్లలో ఇస్తామంటూ మాట మార్చడం నిరుద్యోగులను మోసం చేయడమేనని మండిపడ్డారు. తొలి ఏడాదే రెండు లక్షల నియామకాలు చేపట్టకపోతే ప్రభుత్వాన్ని కూల్చేయండని ప్రియాంక గాంధీ స్వయంగా చెప్పారని, ఆ లెక్కన చూస్తే ఈ పాటికే సర్కారు గద్దె దిగాల్సి ఉండేదని ఎద్దేవా చేశారు. కేవలం ఎన్నికల్లో గెలిచేందుకు అబద్ధపు హామీలిచ్చి యువతను వంచించారని, ఇప్పుడు పీసీసీ చీఫ్‌తో సీఎం కొత్త పల్లవి పాడుతున్నారని ఎక్స్ వేదికగా విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తుది దశకు చేరిన 65 వేల ఉద్యోగాలకు నియామక పత్రాలు ఇచ్చి గొప్పలు చెప్పుకోవడం మినహా, రేవంత్ రెడ్డి సాధించిందేమీ లేదని, రాష్ట్రంలో రిక్రూట్‌మెంట్ ప్రక్రియ పూర్తిగా స్తంభించిపోయిందని దుయ్యబట్టారు.కేసీఆర్

మిగతా 12లో..

# ట్రంప్ ఒత్తడికి ప్రధాని తలొగ్గారు

## మోడీ అమెరికాకు అమ్ముడు పోయారు

- ఆదానీ కేసులో మోడీకి భయం పట్టుకుంది
- అమెరికా ట్రేడ్ డీల్‌పై రాహుల్ విమర్శలు
- రెండోరోజూ ఉభయసభల్లో గందరగోళం
- అమెరికాతో ట్రేడ్ డీల్‌పై చర్చకు పట్టు
- లోక్‌సభలో విపక్షాల ఆందోళనతో వాయిదా



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3(ప్రజాజ్యోతి): అమెరికా, భారత్ మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందంపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. ప్రధాని మోదీ అమ్ముడుపోయినట్లు పేర్కొన్నారు. ట్రంప్ వత్తిడికి మోదీ తలొగ్గినట్లు ఆరోపించారు. పార్లమెంట్ ఆవరణలో మీడియాతో రాహుల్ మాట్లాడారు. ఎప్‌స్టీన్ ఫైల్స్ కేసు వల్ల ప్రధాని మోదీ తీవ్ర వత్తిడిలో ఉన్నట్లు ఆరోపించారు. అదానీపై అమెరికాలో కేసు కొనసాగుతున్న నేపథ్యంలో కూడా మోదీ ఆందోళనలో ఉన్నట్లు రాహుల్ పేర్కొన్నారు. మోదీజీ భయపడుతున్నారని, నాలుగు నెలలుగా వాణిజ్య ఒప్పందం స్తంభించిందని, కొన్ని కారణాల తప్ప ఏమీ మారలేదని

మిగతా 2లో..



## వీఎస్ఆర్ కంపెనీకి విమానయానశాఖ షాక్

**అజిత్ పవార్ విమాన ప్రమాదంపై డీజీసీఏ దర్యాప్తు**
**బ్యాలెన్స్ షీ, లాగ్ బుక్‌ను చెక్ చేయనున్న అధికారులు**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3(ప్రజాజ్యోతి): మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ విమాన ప్రమాదంపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్

మిగతా 2లో..

## జీవన్ రెడ్డి వర్గీయులకు మొండిచేయి

- జగిత్యాలలో ఎమ్మెల్యే సంజయ్ అనుచరులకు పెద్దపీట
- కాంగ్రెస్ తీరుతో మరోమారు తీవ్ర అసంతృప్తిలో జీవన్ రెడ్డి

జగిత్యాల, ఫిబ్రవరి 3(ప్రజాజ్యోతి): జగిత్యాల జిల్లాలో మున్సిపల్ టికెట్ల కేటాయింపు స్థానిక ఎమ్మెల్యే

మిగతా 12లో..

## ట్రాక్టర్ బోల్తా: నలుగురు కూలీల మృతి

జగిత్యాల,ఫిబ్రవరి3(ప్రజాజ్యోతి): జగిత్యాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదంజరిగింది. ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడిన ప్రమాదంలో నలుగురు వ్యవసాయ కూలీలు మృతి చెందారు. ఈ ఘటన జగిత్యాల జిల్లాలో మంగళవారం రాత్రి జరిగింది. వ్యవసాయ కూలీలు పసుపుకోతకు వెళ్లి తిరిగి వస్తుండగా.. మల్లాపూర్ మండలం ముగిలిపేట వద్దకు రాగానే ట్రాక్టర్

మిగతా 12లో..

# బడ్జెట్‌లో దక్కాల్సిన నిధులపై కార్యాచరణ

- వివిధ రంగాలకు కేటాయింపులపై ప్రణాళికలు
- అధికారులతో సమీక్షించిన సిఎస్ రామకృష్ణారావు



హైదరాబాద్,ఫిబ్రవరి 3(ప్రజాజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 2026 -27 ఆర్థిక సంవత్సర బడ్జెట్ లో రాష్ట్రానికి దక్కాల్సిన నిధులకు సంబంధించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు పేర్కొన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సి.ఎస్ రామకృష్ణా రావు మాట్లాడుతూ, కేంద్ర ప్రాయోజిత పథకాల నుండి అత్యధిక నిధులు పొందేలా ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సి.ఎస్.ఎస్ క్రింద ఐదు లక్షల కోట్ల రూపాయలు బడ్జెట్ లో ప్రతి పాదించిందని, దీనిలో భాగంగా 15 శాతం జనాభా ఉన్న తెలంగాణాకు కనీసం రూ. 25 వేలకోట్లు రావాల్సి ఉందని స్పష్టం చేసారు. ఈ కేంద్ర బడ్జెట్ లో ఫార్మా,

మిగతా 2లో..

# దేశ గోప్యతను అడ్డుకోలేరు

## వాట్సాప్ ప్రైవసీ పాలసీపై విచారణ

**ఇక్కడి చట్టాలను గౌరవించకుంటే వెళ్లిపోండి**

**మెటా సంస్థ తీరుపై సుప్రీం ఆగ్రహం**



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3(ప్రజాజ్యోతి): ప్రైవసీ పాలసీ విషయంలో వాట్సప్ మాతృ సంస్థ మెటాపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. మీరు మా దేశ గోప్యతతో ఆడుకోలేరు. మా డేటాలోని ఒక్క అంకెను కూడా పంచుకోవడానికి మేం అనుమతించం. ఒకవేళ దేశ చట్టాలను పాటించకపోతే భారత్‌ను వీడి వెళ్లొచ్చని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ హెచ్చరించారు. 2021 లో వాట్సప్‌లో గోప్యతా విధానానికి సంబంధించిన ఓ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. తమ వాణిజ్య ప్రయోజనాల కోసం వాట్సప్ వినియోగదారుల డేటాను మెటాతో పంచుకుంటోందని.. ఇది దోపిడీ కిందకే

మిగతా 12లో..

# సంపాదకీయం

## ఎపిలో కల్తీ నెయ్యి మంటలు!

తిరుమల కల్తీ నెయ్యి రాజకీయంతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు పరాకాష్టకు చేరాయి. విమర్శలు, ప్రతి విమర్శలు కాస్తా దాడుల వరకు పోయాయి. పరస్పర విమర్శలు కూడా హద్దులు దాటాయి. ఇళ్లను తగులబెట్టడం, ఇళ్లపై దాడులు చేయడం వంటి దారుణాలు చూస్తున్నాం. ఇంతకన్నా దారుణం మరోటి ఉండదు. వైకాపా ప్రభుత్వ హయాంలో ఇలాంటివి చూశాం. ఇప్పుడు చంద్రబాబు పాలనలోనూ ఇలాంటివి చోటు చేసుకోవడం సిగ్గుచేటు. రాజకీయంగా ఎన్ని విమర్శలు చేసినా ఫరవాలేదు. కానీ దాడులకు తెగించడం మాత్రం సరికాదు. జోగిరమేశ్ ఇంటిపై పెట్రో బాంబు విసిరి తగులబెట్టే యత్నం చేయడం వాంఛనీయం కాదు. అలాగే అంబటి రాంబాబు ఇంటిపైనా దాడిచేసి కారును, ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు. గతంలో నెల్లూరు జిల్లాలో నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటిపైనా దాడికి తెగించారు. ఇదంతా ప్రజాస్వామ్యంలో వాంఛనీయం కాదు. ఇలాంటి దాడులతో ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారో కూటమి నేతలు చెప్పాలి. ఓ రకంగా చెప్పాలంటే తిరుమల లడ్డూకు సంబంధించి కల్తీనెయ్యి సరఫరా వ్యవహారంలో తాజాగా సిబిఐ ఇచ్చిన నివేదక ఆజ్యం పోసిందని చెప్పాలి. కల్తీ జరగలేదని సిబిఐ చెప్పినట్లుగా వైసిపి నేతలు చేస్తున్న ప్రచారం కూడా పరాకాష్టకు చేరింది. తిరుమల దేవదేవుడిని మోసం చేయడంలో అందరూ ముందున్నారు. తిరుమల శ్రీవారిని దోచుకునేందుకు అందరూ ప్రయత్నించారు. దేవుడి డబ్బుపై కన్ను పడిన వైకాపా అక్కడ చేయని ఘోరం లేదు. ఇకపోతే కల్తీనెయ్యిపై విచారణ సాగుతోంది. సిట్ అన్నింటిని పరిగణించి దర్యాప్తు చేస్తోంది. తాజాగా ఇవో అనిల్ కుమార్ సింఘాల్‌ను కూడా బదిలీ చేశారు. అయితే ఈ వ్యవహారంలో పరస్పర దూషణలు, దాడుల వరకూ వెళుతున్న తీరు మాత్రం సభ్యసమాజం సిగ్గుపేడేలా చేసింది. అసలు కల్తీ తీవ్రతపైన సిబిఐ వెల్లడించిన విస్తృతాంశాలను వదిలేసి ఒక్క అంశమే తీసుకుని తాము నిర్దోషులమని చెప్పుకోవడానికి వైసిపి నేతలు రెచ్చిపోయి చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారి తీసిందని చెప్పాలి. అలాగే మాజీ సిఎం జగన్ కూడా తిరుమల వ్యవహారాన్ని చాలా చిన్నదిగా చేసి మాట్లాడిన తీరు కూడా సగటు భక్తుడి మనోభావాన్ని దెబ్బతీసింది. ఈ రెండు పార్టీల కుమ్ములాటల్లో ప్రజాసమస్యలన్నీ పక్కదోవ పట్టడం రోజూ చూస్తున్నాం. రాష్ట్రంలో ఎవరు అధికారంలో వున్నా అవినీతి ఆరోపణలు వస్తున్నాయి. ఇది సహజంగా మారింది. కానీ కల్తీ నెయ్యి అంశం మాత్రం భక్తుల మనోభావాలను దెబ్బతీసిందన్నది నిజం. వేలకోట్లకు అధిపతిగా ఉన్న దేవదేవుడి లడ్డూ ప్రసాందం కల్తీనెయ్యితో తయార య్యిందన్న వార్త ఇప్పటికీ జీర్ణించుకోలేనిదిగా మారింది. గతంలో ఆనాటి ప్రధానార్చకులు రమణదీక్షితులు పింక్ డైమండ్లు మాయం అయ్యాయని అన్నారు. ఆలయ భూములు, పూజా పద్ధతులు, నియామకాలతో సహా చాలా సమస్యలు వివాదం అయ్యాయి. వైకాపా హయాంలో తిరుమల పవిత్రతను దెబ్బతీయడం వంటి ఆరోపణలు ముందుకొచ్చాయి. 2024 మేలో చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి తొలిసారి తిరుమల సందర్శనలోనే అన్నీ ప్రక్షాళన చేస్తానని ప్రకటించారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా శ్యామలరావును నియమించారు. ఆ తరవాత తిరుమల లడ్డూ కోసం ఉపయోగించే నెయ్యిలో 'జంతువుల కొవ్వును వాడే పరిస్థితికి వచ్చారని' ఆరోపించడంతో దుమారం చెలరేగింది. జంతువుల కొవ్వు, పంది కొవ్వు కలిసినట్టు తేలిందని ప్రకటించడమేగాక టిటిడి అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దానిపై ప్రభుత్వం సిట్‌ను నియమించడం, నెలాఖరుకల్లా సిట్ రంగంలోకి దిగి దర్యాప్తు మొదలెట్టడం జరిగి పోయాయి. ఈ క్రమంలో మాజీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి చంద్రబాబు నియమించిన సిట్‌తో కాకుండా సిబిఐ విచారణ జరిపించాలని కోరుతూ సుప్రీం కోర్టులో కేసు వేశారు. విచారణ జరిపిన సుప్రీం కోర్టు ఏ దర్యాప్తు లేకుండా లడ్డూలో కొవ్వు కలిసిందని ఆరోపించి భక్తుల మనోభావాలను దెబ్బ తీయడమేమిటని తీవ్రంగా ఆక్షేపించింది. దేవుడిని రాజకీయాల్లోకి లాగవద్దని హితవు చెప్పింది. సిబిఐ మొత్తం 12 రాష్ట్రాల్లో అనేక మందిని విచారించింది. ఛార్జిషీటులో 36 మందిని నిందితులుగా పేర్కొంది. ఉత్తరాఖండ్‌లోని భోలే బాబా డెయిరీ నడిపే విపిన్ జైన్, పోమిల్ జైన్‌లను ప్రధాన కారకులుగా తేల్చింది. మొత్తం మీద రాజకీయంగా పాలక పార్టీలు ఏవైనా కొండ మీద అవినీతి సాగుతున్నదని దీన్నిబట్టి తెలుస్తున్నది. నెయ్యిలో భారీగా కల్తీ జరిగిందని, అసలది నెయ్యి కాదని తేల్చి చెబుతూనే కొవ్వు కలిపారనడానికి ఆధారం లేదని సిబిఐ నిర్ధారించడంతో యుద్ధం మొదలయ్యింది. తాము పరిశీలించిన నమూనాలలో నిజమైన నెయ్యి చాలా తక్కువగా వుందనీ, పామాయిల్, పామ్‌స్టెరియిన్, ఇతర కృత్రిమ పదార్థాలు రసాయనాలు కలిపారని స్పష్టం చేసింది. కొవ్వు కలిపినట్టు చెప్పే అవకాశాలు దాదాపు లేవని, పంది కొవ్వు కలిపిన ఛాయలు అసలే లేవని పేర్కొంది. భోలే బాబా డెయిరీ పాలు, నెయ్యి సేకరించిన దాఖలాలే లేవనీ, మొత్తం కల్తీ కృత్రిమ నెయ్యి తతంగమేనని దీంతో స్పష్టమయ్యింది. ఇదే తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందన్న రీతిలో ఎగిరి గంతేసిన వైసిపి నేతలైతే జగన్‌తో సహా తమ తప్పే లేనట్టు మాట్లాడుతున్నారు. ప్రాయశ్చిత్త హోమాలు, ఆలయ సందర్శనలు చేపట్టారు. ఫ్లెక్సీల పంచాయితీలు తిట్ల స్థాయికి దిగజారుతున్నాయి. నెయ్యిలో కొవ్వు లేదన్నది నిజమేగానీ, అందులో రసాయనాలు కలిపి నెయ్యి పేరిట 200 కోట్ల రూపాయల పైన సరఫరా చేయడం మాత్రం నిజం అన్నది ఇక్కడ గమనించాలి. కల్తీ జరిగిందన్నది కూడా నిజం. ఎవరు అధికారంలో ఉన్నా తిరుమలలో దారుణాలు సాగుతున్నాయి. అయితే ఇవన్నీ రాజకీయ విమర్శలను పరాకష్టకు చేర్చాయి. చివరాఖరుకు దాడుల వరకు వెళ్లాయి. ఇలాంటివి జరగడం సరికాదు. రేపు మరోకరు అధికారం లోకి వస్తే మరిన్ని దాడులు జరగవని చెప్పలేం. అందువల్ల ఇలాంటి దాడి రాజకీయాలను తిప్పి కొట్టాల్సిందే. ప్రజలు ఇలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలి.



# మన సహనమే విజయానికి బాట

మొదటిపేజీ తరువాయి..
సమతుల్యతను కాపాడుకోవడంలో భారత దేశ పాత్ర మరింత పెరుగుతుందని ఎన్డీఏ ఎంపీలతో ఆయన అన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయంతో కొంతమంది తీవ్ర నిరాశకు గురయ్యారని ప్రతిపక్ష పార్టీలను ఉద్దేశిస్తూ ప్రధాని మోదీ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధికి, ఎగుమతులు పెరిగేందుకు ఈ ఒప్పందం ఎంతో ఉపకరిస్తుందని ప్రధాని మోదీ వెల్లడించారు. మరోవైపు ఈ సమావేశంలో ఎన్డీఏ ఎంపీలు ప్రధాని నరేంద్ర మోదీని సత్కరించారు. భారత్‌పై అమెరికా విధించిన సుంకాలపై ఎన్ని విమర్శలు వచ్చినా.. సహనంతో ఉన్నానని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆ సహనమే ఇప్పుడు దేశానికి మంచి ఫలితాలను తీసుకుని వచ్చిందన్నారు. అగ్రరాజ్యంతో చేసుకుంటున్న ఈ ఒప్పందం అనుకూలమైన ఆర్థిక వాతావరణాన్ని సృష్టించిందని వెల్లడించారు.

వాణిజ్య చర్చలపై ప్రభుత్వ స్థిరమైన వైఖరికి ఇది నిదర్శనమన్నారు. ప్రపంచ దేశాల మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల వల్ల ఎన్నో దేశాలు వాణిజ్యపరంగా సమస్యలు ఎదుర్కొంటు న్నప్పటికీ.. భారత్ మాత్రం ప్రయోజనం పొందుతోందన్నారు. దేశంలో పారిశ్రామిక వృద్ధిని బలోపేతం చేయడానికి తమ ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందని మోదీ పేర్కొన్నారు. కొంతకాలంగా అమెరికాతో జరుగుతున్న వాణిజ్య చర్చల్లో అనేక సమస్యలు, ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. అయినప్పటికీ తమ ప్రభుత్వం వెనకడుగు వేయలేదన్నారు. గత దశాబ్దకాలంలో దేశంలో చాలా మార్పులు వచ్చాయని, పలు సంస్కరణలు మంచి ఫలితాలను ఇచ్చాయని తెలిపారు. వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థికవ్యవస్థల్లో భారత్ ఒకటిగా నిలిచిందని.. ప్రపంచ వేదికలపై మన ప్రాబల్యం పెరిగిందని వెల్లడించారు. మరికొన్నేళ్లలో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా భారత్ తప్పకుండా నిలుస్తుందని ధీమా వ్యక్తంచేశారు. అంతకుముందు ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల పార్లమెంటరీ పార్టీ భేటీ జరిగింది.

పార్లమెంట్ కార్యకలాపాలకు ముందు ఎన్డీఏ ఎంపీలు ప్రధాని నరేంద్ర మోదీని సన్మానించారు. భారత్‌తో ట్రేడ్ డీల్ కు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఓకే చెప్పిన నేపథ్యంలో.. ఒప్పందం కోసం ప్రధాని చేసిన కృషికి గాను ఈ సన్మానం చేశారు. పార్లమెంట్‌లో ప్రతిపక్ష, అధికారపక్ష సభ్యుల మధ్య ప్రతిష్టంభన కొనసాగుతోన్న నేపథ్యంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కీలక భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. ఇందులోభాగంగా ప్రతిపక్షాల విమర్శలపై స్పందనలు, పార్లమెంట్‌లో అనుసరించాల్సిన వ్యూహాలపై ప్రధాని మోదీ ఎంపీలకు దిశానిర్దేశం చేసారు.

# ట్రంప్ ఒత్తడికి ప్రధాని తలొగ్గారు

మొదటిపేజీ తరువాయి..
, నిన్న సాయంత్రం ఒప్పందం కుదుర్చుకున్నారని గాంధీ అన్నారు. నరేంద్ర మోదీపై తీవ్రమైన వత్తిడి ఉన్నట్లు రాహుల్ తెలిపారు. మోదీ ఇమేజ్‌కు చెందిన బెలూన్ వేల కోట్లతో తయారైందని, అది ఏ క్షణమైనా పేలుతుందని ప్రతిపక్ష నేత అన్నారు. మన ప్రధాని అమెరికా వత్తిడికి తలొగ్గారని, భారత దేశ ప్రజలు దీని గురించి ఆలోచించాలని, భారతీయ రైతులు ఆ డీల్ గురించి ఆలోచించాలని, మీ శ్రమ, రక్తం, చమటను మోదీ అమ్మేస్తున్నారని ఆరోపించారు. కేవలం రైతులే కాదు. యావత్ దేశాన్ని అమ్మేశారని, అందుకే తనను సభలో మాట్లాడనివ్వడం లేదని రాహుల్ అన్నారునాలుగు నెలలుగా నిలిచిపోయిన భారత్-అమెరికా ట్రేడ్ డీల్‌పై ఇంత అకస్మాత్తుగా సంతకాలు జరగడంపై రాహుల్ గాంధీ పలు ప్రశ్నలు గుప్పించారు. ఈ డీల్ వివరాలు కేంద్రం వెల్లడించాలని డిమాండ్ చేశారు. ట్రంప్ ఒత్తిడితోనే మోదీ ట్రేడ్ డీల్ కుదుర్చుకున్నారని, దేశాన్ని అమ్మకానికి పెట్టారని, తమ ఇమేజ్ ఎక్కడ దెబ్బతింటుందోనని మోదీ భయపడుతున్నారని విమర్శించారు. ప్రధాని మోదీ వణుకుతున్నారు. భారత్-అమెరికా ట్రేడ్ డీల్ నాలుగు నెలలుగా నిలిచిపోయింది. దానిపై సోమవారం రాత్రి నరేంద్ర మోదీ సంతకం చేశారు. ఆయనపై తీవ్రమైన ఒత్తిడి ఉంది. నరేంద్ర మోదీ ఇమేజ్ దెబ్బతినవచ్చు. రాష్ట్రపతి ప్రసంగంపై ప్రతిపక్ష నేతను మాట్లాడనీయక పోవడం ఇదే మొదటిసారి. ట్రేడ్ డీల్ విషయంలో రాజీపడ్డారు. దేశాన్ని అమ్మేశారు.

ఇంతవరకూ మలచుకుంటూ వస్తున్న తన ఇమేజ్ ఇప్పుడు దెబ్బతింటుందోనని మోదీ భయపడుతున్నారు' అని రాహుల్ విమర్శించారు. మోదీ భయపడడానికి కారణాలను రాహుల్ వివరిస్తూ.. 'అదానీపై అమెరికాలో కేసు ఉంది. నిజానికి ఇది మోదీపై కేసు. ఎప్‌స్టీన్ ÷ల్స్‌లో చాలా విషయాలున్నాయి. దానిని అమెరికా ఇప్పటికీ విడుదల చేయలేదు. ఆ ఒత్తిడి కూడా ఉంది. ఒత్తిడికి కారణమవుతున్న రెండు పాయింట్లు ఇవే. దేశం దీనిని అర్థం చేసుకోవాలి' అని అన్నారు. ప్రతిపక్షాల నిరసనల మధ్య మంగళవారం లోక్‌సభ మధ్యాహ్నానికి వాయిదా పడింది. లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో ప్రతిపక్షాలు నిరసన వ్యక్తం చేస్తూ వెల్‌లోకి దూసుకువెళ్లడంతో గందరగోళం నెలకొంది. కొత్తగా ప్రకటించిన భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై చర్చ చేపట్టాలంటూ కాంగ్రెస్ ఎంపి కె.సి.వేణుగోపాల్ వాయిదా తీర్మానం సమర్పించారు. దీనిపై చర్చించాలని డిమాండ్ చేస్తూ వెల్‌లోకి దూసుకుని వచ్చారు. అయితే స్పీకర్ ఓం బిర్లా పదేపదే వారిని సముదాయించే ప్రయత్నం చేశారు.రాష్ట్రపతి ప్రసంగం, బడ్జెట్‌పై చర్చ జరగాల్సి ఉందన్నారు. చర్చల ద్వారానే సమ్యలకు పరిష్కారం దక్కుతుందని అన్నారు. నినాదాలు, ఆందోళన సరికాదని అన్నారు. అయినా విపక్షం వెనక్కి తగ్గకపోవడంతో సభను మధ్యాహ్నం 12గంటలకు వాయిదా వేశారు. ఇక వాయిదా తీర్మనంలో కెసి వేణుగోపాల్ పలు అంశాలు ప్రస్తావించారు. నివేదించిన ఒప్పందంలో గణనీయమైన ఆర్థిక, వ్యవసాయ,

వ్యూహాత్మక చిక్కులు ఉన్నప్పటికీ, ప్రభుత్వం అధికారిక పకటన చేయలేదు అలాగే పార్లమెంటును విశ్వాసంలోకి తీసుకోలేదని అన్నారు. ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందంలో నిబంధనలు, షరతులు దేశ ప్రజలు తెలుసుకునే హక్కు ఉందని, అదేవిధంగా ప్రభుత్వం అన్ని వివరాలను పార్లమెంట్ మరియు దేశ ప్రజల ముందు ఉంచడం అత్యవసరం అని తీర్మానంలో పేర్కొన్నారు. ఈ అంశం ఆవశ్యకత, ప్రజాప్రాముఖ్యత దృష్ట్యా, ఈ అంశంపై వాయిదా తీర్మానం ద్వారా తక్షణ చర్చకు అర్హత ఉందని పేర్కొన్నారు. భారత్– అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం కుదిరింది. ఈ విషయాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నే స్వయంగా సోషల్‌మీడియా ద్వారా సోమవారం ప్రకటించారు. ఈ అంశంపై మంగళవారం పార్లమెంటు దద్దరిల్లింది. లోక్‌సభ, రాజ్యసభల్లో ప్రతిపక్ష సభ్యులు ఇటీవల యూరోపియన్ యూనియన్‌తో, తాజాగా అమెరికాతో కుదర్చుకున్న ఒప్పందాలపై చర్చ జరపాలని పట్టుబట్టాయి. దీంతో సభలో గందరగోళం నెలకొంది. రాజ్యసభలో ఈ ఒప్పందాలపై జైరాం రమేష్ చర్చకు లేవనెత్తరు. ఈ విషయంపై రాజ్యసభ స్పీకర్ సి.పి రాధాకృష్ణన్ స్పందించి.. తరువాత చర్చిస్తామని చెప్పి.. సభను మధ్యాహ్నం 12 వరకువాయిదా వేశారు. లోకసభలోనూ ఇదే తీరు నెలకొనడంతో.. దిగువ సభ కూడా మధ్యాహ్నానికి వాయిదా పడింది. ఇకపోతే మాజీ ఆర్మీ జనరల్ ఎంఎం.నరవణెకి చెందిన ఒక పుస్తకం నుడి కొన్ని అంశాలను ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ సోమవారం లేవనెత్తిన సంగతి తెలిసిందే. నవరణె ప్రచురించని పుస్తకం నుండి కొన్ని కోట్‌లను ఉపయోగించి కాంగ్రెస్ పార్టీపై తేజస్వీ సూర్య చేసిన ఆరోపణలకు ప్రతిస్పందించేందుకు రాహుల్‌గాంధీ యత్నించారు. ఆయనకు అవకాశం ఇవ్వకుండా అడ్డుకోవడంలో సభలో గందరగోళం నెలకోంది. దీంతో లోక్‌సభ మధ్యాహ్ననికి వాయిదా పడింది.మరోవైపు కాంగ్రెస్ నేతలు పార్లమెంటరీ పార్టీ ఆఫీస్‌లో సమావేశమయ్యారు. సోమవారం లోక్‌సభలో ప్రతిపక్ష, అధికార పక్షాల సభ్యుల మధ్య వాగ్వాదం జరిగిన నేపథ్యంలో ఇకపై పార్లమెంట్‌లో లేవనెత్తాల్సిన ప్రశ్నలు, అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చలు జరిపారు.



## గవర్నర్ కోటా ఎమ్మెల్సీల ఎంపికకు నో అబ్జెక్షన్: సుప్రీం


మొదటిపేజీ తరువాయి..
జస్టిస్ విక్రంనాథ్ ధర్మాసనం తెలిపింది. కేబినెట్ నిర్ణయానికి అనుగుణంగా గవర్నర్ నిర్ణయం తీసుకోవచ్చని స్పష్టం చేసింది. తమ ఎన్నికపై జారీ చేసిన ఉత్తర్వులు ఎత్తివేయాలని అమిర్ అలీ సుప్రీంకోర్టులో వెకేట్ పిటిషన్ వేశారు. అమిర్ అలీ పిటిషన్‌ను దాసోజు శ్రవణ్ వేసిన ప్రధాన పిటిషన్‌తో జతచేస్తూ ఈమేరకు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణ ధర్మాసనం మార్చి 19కి వాయిదావేసింది.

## మరోమారు ఝలక్ ఇచ్చిన పసిడి ధరలు

మొదటిపేజీ తరువాయి..
ఛైర్మన్ నియామకం, సీఎంఈ మార్జిన్‌ను పెంచడం, గరిష్ఠాల వద్ద భారీ ప్రాఫిట్ బుకింగ్ కారణంగా ఈ రెండు లోహాల ధరలు భారీగా పతనమైన సంగతి తెలిసిందే. దీన్ని అవకాశంగా తీసుకుని మదుపర్లు దీర్ఘకాలిక వ్యూహంతో కొనుగోళ్లకు దిగడంతో వీటికి మళ్లీ డిమాండ్ ఏర్పడింది. దీంతో అంతర్జాతీయ స్పాట్ మార్కెట్‌లో బంగారం ఔన్సు 4,887 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. వెండి 85.98 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.దీంతో దేశీయంగానూ ఈ రెండు లోహాల ధరలు పెరిగాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి 10 గ్రాముల మేలిమి పసిడి ధర 1.56 లక్షల వద్ద కొనసాగుతుండగా.. కిలో వెండి ధర రూ.2.74 లక్షలు పలుకుతోంది. సోమవారం ధరలతో పోలిస్తే బంగారం దాదాపు రూ.6 వేలు పెరగ్గా.. వెండి రూ.20 వేలకు పైగా పెరిగింది. కమొడిటీల ట్రేడింగ్ జరిగే ఎంసీఎక్స్‌లోనూ 10 గ్రాముల బంగారం ఏప్రిల్ కాంట్రాక్టు ధర రూ.1.51 లక్షల వద్ద ట్రేడవుతుండగా.. కిలో వెండి రూ.2.60 లక్షల వద్ద కొనసాగుతోంది.

### వీఎస్ఆర్ కంపెనీకి విమానయానశాఖ షాక్

మొదటిపేజీ తరువాయి..
ఏవియేషన్(డీజీసీఏ) దర్యాప్తును ముమ్మరం చేసింది. వీఎస్ఆర్ వెంచర్స్‌పై స్పెషల్ ఆడిట్‌కు ఆదేశించింది. ఫిబ్రవరి 15వ తేదీలోగా ఆడిట్ పూర్తి చేసే అవకాశం కనిపిస్తోంది. ఆడిట్‌లో భాగంగా వీఎస్ఆర్ కంపెనీకి చెందిన బ్యాలెన్స్ షీట్స్, లాగ్ బుక్స్‌ను అధికారులు చెక్ చేయనున్నారు. ఈ చెకింగ్స్ ద్వారా ప్రమాదానికి గురైన విమానానికి సంబంధించిన మెయిన్‌టెన్స్ వివరాలు తెలుసుకో నున్నారు. ప్రోటోకాల్ ప్రకారం లాగ్ బుక్ ఫిల్ చేస్తున్నారా? లేదా గుర్తించనున్నారు. మరో వైపు ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) కూడా ప్రమాదానికి గల కారణాలను అన్వేషిస్తోంది. కాగా, అజిత్ పవార్ లియర్‌జెట్ 45చీఫ్ విమానంలో



ప్రయాణిస్తూ ప్రమాదానికి గురయ్యారు. ఈ లియర్‌జెట్ 45చీఫ్ విమానం వీఎస్ఆర్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందినది. విమానాలను అ÷-దదెకు ఇచ్చే అతి పెద్ద సంస్థలలో వీఎస్ఆర్ ప్రైవేట్ లిమిటెడ్ కూడా ఒకటి. ప్రమాదం జరిగిన తర్వాత సంస్థ యజమాని వీకే సింగ్ మీడియాతో మాట్లాడుతూ.. 'నా దగ్గర ఉన్న విమానాలు అన్నీ చాలా మంచి కండీషన్‌లో ఉన్నాయి. అలాంటి వాటిని ఎందుకు నిలిపివేస్తాను. లియర్‌జెట్ విమానాలకు ప్రపంచవ్యాప్తంగా మంచి పేరుంది. అలాంటి వాటిని నేను కచ్చితంగా నిలిపివేయను' అని స్పష్టం చేశారు. అజిత్ అనంతరావు పవార్ జనవరి 28వ తేదీన బారామతిలో జరిగే ఓ కార్యక్రమానికి వీఎస్ఆర్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన లియర్‌జెట్ 45చీఫ్ విమానంలో బయలుదేరారు. బారామతి ఎయిర్‌పోర్టు వద్ద విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. ల్యాండ్ కావాల్సిన విమానం మళ్లీ గాల్లోకి లేచింది. ఉదయం 8.45 గంటల సమయంలో నేలపై పడి పేలిపోయింది. అజిత్ పవార్‌తో పాటు మరో నలుగురు ఈ ప్రమాదంలో చనిపోయారు.

# బడ్జెట్‌లో దక్కాల్సిన నిధులపై కార్యాచరణ

మొదటిపేజీ తరువాయి..
రంగ అభివృద్ధి, సెమి కండక్టర్ తయారీ, వ్యవసాయ రంగంలో పలు అంశాల అభివృద్ధికి ప్రాధాన్యత నిచ్చారని, ఈదిశగా తగు చర్యలు తీసుకోవాలని సి.ఎస్ సూచించారు. ఖమ్మం, వరంగల్ కరీంనగర్ జిల్లాను కలుపుతూ టెంపుల్ కారిడార్ అభివృద్ధికి అవకాశం అందని, దీనిలో భాగంగా వరంగల్ లో మామునూరు ఎయిర్ పోర్ట్ కూడా వస్తున్నందున ఈ జిల్లాల్లో టూరిజం, పారిశ్రామిక, వాణిజ్య రంగాల అభివృద్ధి కి గణనీయమైన అవకాశం ఉందని అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ రాష్ట్రానికి మరో పది వేల కోట్ల రూపాయలు రావాల్సి ఉందని ఈ విషయంలో సంబంధిత శాఖల కార్యదర్శులు ప్రత్యేక కృషి చేయాలన్నారు. 16 ఆర్థిక కమిషన్ లోభాగంగా 2011 జనాభా ప్రాతిపదికపై నిధుల మంజూరు



ఉంటుందని, దీనితో పాటు డెమోగ్రాఫిక్ ఏరియా, పథకాల అమలు సామర్థ్యం, నిధుల వినియోగం లాంటి ప్రాతిపదికలపై కూడా నిధుల కేటాయింపు ఉంటుందని వివరించారు. ప్రధానంగా అభివృద్ధి ఆధారిత ఇండికేటర్ల ప్రాతిపదిక ప్రకారం నిధుల కేటాయింపుకు ప్రాధాన్య నిచ్చారని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు సి.వీ. ఆనంద్, వికాస్ రాజ్, సంజయ్ కుమార్, జయేష్ రంజన్, సవ్య సాచి ఘోష్, అహ్మద్ నదీమ్, ముఖ్య కార్యదర్శులు సందీప్ సుల్తానియా, నవీన్ మిట్టల్, ఎన్. శ్రీధర్, కార్యదర్శులు పాల్గొన్నారు.

## డాక్యుమెంట్ పోయినది

నేను అనగా చిట్టెంపల్లి అనసూయ
రెడ్డిపల్లి గ్రామం నుండి మొయినాబాద్ వెళ్తుండగా
డాక్యుమెంట్ పేపర్లతో కూడిన బ్యాగు పోయినవి,
రెడ్డిపల్లి రెవెన్యూ గల శ్రీనివాస కాలనీ సర్వే నెంబర్.
110ఆ1/1/1ఆ, 110ఆ2/1, 110ఆ1/1/1ఆ,
110ఆ2/2 110
ఫ్లాట్ నంబర్ 02 చదరపు,127 ఫోన్ నెంబర్ ,9703601689

## ప్రేరణ కార్యక్రమంలో పాల్గొన్న టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు





**మంచిర్యాల, 3, ఫిబ్రవరి (ప్రజాజ్యోతి) :** జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ మంచి ర్యాల ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ వసతిగృహాలో విద్యను అభ్యసిస్తున్న పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ అలాగే అవగాహన తరగతులను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య ఐఏఎస్, విశిష్ట అతిథిగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య మాట్లాడుతూ, పదవ తరగతి పరీక్షల్లో కష్టపడి చదివి 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. తదుపరి టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లాలోని 10వ తరగతి విద్యార్థులు అందరూ మంచిగా చదువుకొని ప్రతి ఒక్కరు పదికి పది జిపిఏ సాధించాలని, భవిష్యత్తులో ఉన్నత విద్యావంతులు అయి ఐఏఎస్ లు,ఐపీఎస్ ఆఫీసర్లు అయి మంచిర్యాల జిల్లాకు వన్నె తేవాలని అన్నారు. జిల్లా వెనుకబడిన శాఖ ఆధ్వర్యంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ను ఈ సందర్బంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిని శ్రీమతి భాగ్యవతి,, షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ డిడి దుర్గాప్రసాద్ , జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిని శ్రీమతి రాజేశ్వరి, ఏటిడిఓ సురేష్, సైకాలజిస్ట్ డాక్టర్ సునీల్, సమీకృత బాలురవసతి గృహ సంక్షేమ అధికారి ధర్మానంద్ గౌడ్ వివిధ సబ్జెక్టులో నిష్ణాతులైన అధ్యాపకులు, వసతి గృహసంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవనంపై నిషేధాజ్ఞల కొనసాగింపు

- అనుమతి లేని డ్రోన్‌లు,డీజే సౌండ్స్‌పై కఠిన చర్యలు
- రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**మంచిర్యాల, 3, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి) :** సాధారణ పౌరులు, ముఖ్యంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల,పెద్దపల్లి జోన్‌లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను కొనసాగిస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.మద్యం మత్తులో వీధులు, రోడ్లపై అసభ్య పదజాలంతో మాట్లాడడం వల్ల అన్ని వర్గాల ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని,ఈ పరిస్థితులకు కళ్లెం వేసి ప్రజల భద్రతను పరిరక్షించేందుకు నిషేధాజ్ఞలు విధించినట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 1, ఫిబ్రవరి,2026 నుంచి 1, మార్చి,2026 వరకు అమలులో ఉంటాయని, పరిస్థితులను బట్టి ఈ కాలపరిమితిని మరింత పొడిగించే అవకాశం ఉందని పేర్కొన్నారు. భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) 223, హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

**డీజే, డ్రోన్‌లపై నిషేధాజ్ఞల పొడిగింపు......** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల,పెద్దపల్లి జోన్‌లలో డీజే సౌండ్స్ వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగించినట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. చిన్నపిల్లలు,వృద్ధులు, రోగులు,విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నివారించేందుకు భారీ శబ్దంతో కూడిన డీజే సౌండ్స్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధించినట్లు తెలిపారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ,ప్రదర్శనల కోసం డీజే సౌండ్స్ వినియోగి స్తున్నారని, అయితే కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసీపీ అనుమతి తీసుకోవాలని సూచించారు. ఏ ప్రాంతంలో ఎంత స్థాయిలో మైక్ సెట్ వినియోగించాలో స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నాయని తెలిపారు.ఈ నిషేధాజ్ఞలు కూడా 1, ఫిబ్రవరి, 2026 నుంచి 1, మార్చి,2026 వరకు అమలులో ఉంటాయని, పరిస్థితులను బట్టి కాల పరిమితిని పొడిగించే అవకాశం ఉంద దన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై భారతీయ న్యాయ సంహిత (బి ఎన్ ఎస్) 223, హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు.....:**రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జోన్‌లలో రామగుండం పోలీస్ కమిషనరేట్ యాక్ట్ 7(1), 2016, యాక్ట్ 22(1)(అ) నుండి (ఎఫ్), 22(2)(ఏ) అండ్ (బి), 22(3), సిటీ పోలీస్ యాక్ట్ 1348 నం. ×శ ఫసలీ,సెక్షన్ 30, పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం 1, ఫిబ్రవరి,2026 ఉదయం 6 గంటల నుంచి 1, మార్చి,2026 ఉదయం 6 గంటల వరకు అమలులో ఉంటుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.ఈ కాలంలో రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు,సభలు, సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు.ఈ తరహా కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. బంద్‌ల పేరిట వివిధ కారణాలు చూపుతూ సంస్థలు, కార్యాలయాలను బలవంతంగా మూసివేయిం చేందుకు ఒత్తిడి చేయడం, బెదిరింపులకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిరంతరం శ్రమిస్తున్న పోలీసు శాఖకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని పోలీస్ కమిషనర్ కోరారు.

## పుస్తకాల్లోని పాఠాలే కాదు..
# జీవితానికి ఉపయోగపడే పాఠాలు చెబుతున్న టీచర్...

**మమడ ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి) :** ప్రపంచంలోనే గౌరవప్రదమైనది టీచరు వృత్తి..అలాంటి టీచర్ ఎంతోమంది డాక్టర్లను, ఇంజనీర్లను, లాయ ర్లను, వ్యాపారవేత్తలను తయారు చేస్తుంటారు. నిర్మల్ జిల్లా మామడ మండలం పోన్కల్ ఉన్నత పాఠశాలకు చెందిన గణిత ఉపాధ్యాయుడు సిహెచ్. ప్రమోద్ కుమార్(ఇంపాక్ట్ ట్రైనర్) ఎప్పుడూ... కాస్త కాలి సమయం దొరి కినా చాలు, జిల్లాలోని అనేక స్కూలు లలోకి వెళ్ళి అక్కడ స్కూల్ పిల్లలకు జీవితపు మార్గ సూత్రాలను చేలుపుతూ, వారి జీవిత లక్ష్యాలు, విజ్ఞా నం, వికా సంతో పాటు సొసైటీ, అలగే విద్యార్థికి కేవలం తరగతిలో వచ్చే మార్కులే కాకుండా విద్యార్థుల ఆశ వారి(గోల్) జీవితపు గమ్య మార్గాలను ఎలా చేరు కోవాలో తెలియజేస్తూ నిరంతరా యంగా ఒక ఇంపాక్ట్ ట్రైనర్‌గా ఎప్పటికప్పుడు విద్యార్థులకు సరైన గైడెన్స్ ఇస్తూ ఎలాంటి ప్రశంస లకు, గుర్తింపుకు తావులేకుండా సింపుల్‌గా ఉండే సిహెచ్. ప్రమోద్ కుమార్ చాలా మంది విద్యార్థిని, విద్యార్థులు, తల్లి దండ్రులు, హృద యాలలో చోటు దక్కింకుట్టున్నారు. సొంత పనులకే సమయం దొరకని ఈ రోజులోను కాస్త టైమ్ ఉంటే సమ యాన్ని కేవలం విద్యార్థుల భవిష్యత్తు గురించి ఏ విధంగా ఇం పాక్ట్ చేయాలో ఆలో చించే ఇంపాక్ట్ ట్రైనర్‌గా తరగతి గదిలో ఉపా ద్యాయుడిగా విద్యార్థుల జీవితాలలో నిజమైన జీవిత రూప శిల్పులుగా మిమ్మల్ని అనవచ్చు. విద్యా ర్థులలోని ప్రతిభను వెలికితీస్తూ, జీవి తానికి ఉపయోగపడే బోధనను అందించే ఉపాధ్యాయులే నిజమైన గురువులు.


కేజీబీవీ పాఠశాల నిర్మల్


నిర్మల్ ఇంటర్మీడియట్ కళాశాలలో


సాంఘిక సంక్షేమ పాఠశాల జామ్


మామడ ఉన్నత పాఠశాలలో

# ప్రజా సౌకర్యార్థం వారసంత





**ఖానాపూర్ ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి) :** పాత ఎల్లాపూర్ గ్రామపంచాయతీ పరిధితోపాటు ప్రక్క గ్రామాల ప్రజల సౌకర్యార్థం వారసంత ఏర్పాటు హర్షనీయమని ఖానాపూర్ శాసనసభ్యులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొజ్జు పటేల్ అన్నారు మంగళవారం కొత్తగా వారసంత ఏర్పాటును ఎల్లాపూర్ లో సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న వారసంతలకు ఈ ప్రాంత ప్రజలు వెళ్లాలంటే వ్యయ ప్రయాసలు కలుగుతాయని అన్నారు. ఇక్కడ ఏర్పాటు వల్ల ఇక్కడే కూరగాయలు పప్పు దినుసులు బియ్యం తదితర వస్తువులు బహిరంగంగా సంతలో అమ్ముతారన్నారు దింతో పాటు పశువుల సంత సైతం ఏర్పాటు చేయడం వల్ల శుభఅశుభ కార్యక్రమాలకు గొర్లు మేకలు సరసమైన ధరలకు అందుబాటులో ఇక్కడ లభిస్తాయని సర్పంచ్ ప్రశాంత్ రెడ్డి తెలిపారు అదే విధంగా రైతులకు ఇబ్బందులు కలక్కుండా ఈ ప్రాంతంలోని పశువులు బర్రెలు గేదెలు ఆవులు సైతం ఈ సంతలో అమ్మకాలు కొనుగోలు కేంద్రంగా ఏర్పాటు చేశామని అన్నారు ఎల్లాపూర్ గ్రామం నడిబొడ్డులో కూరగాయల ఇతర నిత్యవసర వస్తువుల సంత కాగా గ్రామ పొలిమేరలోని మంచిర్యాల నిర్మల్ రహదారి అనుకొని ఫస్ట్ వసంత ఏర్పాటు చేశామని ప్రతి మంగళవారం ఈ వార సంతతో పాటు పశువుల సంతను ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో దిలావర్పూర్ తర్లపాడు సర్పంచులు చింతల మల్లేష్ పోలంపల్లి సచిన్ కుమార్ ఎల్లాపూర్ ఉప సర్పంచ్ పెద్దిరాజు మాజీ సత్తెనపల్లి పిఎసిఎస్ చైర్మన్ అమందా శ్రీనివాస్ వీరేశం లక్ష్మీనారాయణ గోశాల అధ్యక్షులు ఈ లక్ష్మీ ఆధ్వర్యంలో రానున్న వేసవిలో దాహాన్ని తీర్చేందుకు ఫిబ్రవరి నుండి జూన్ వరకు ఉచితంగా తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు ఈ కార్యక్రమాన్ని సైతం స్థానిక ఎమ్మెల్యే బొజ్జపటేల్ ప్రారంభించారు ఎమ్మెల్యే వెంటా ఖానాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాజీద్ ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ నాయకులు యూసుఫ్ ఖాన్ అబ్బు బాయ్ పాతల్లాపూర్ గ్రామపంచాయతీ పాలకవర్గంతో పాటు వివిధ గ్రామాల ప్రజలు రైతులు పాల్గొన్నారు.

# ఎన్నికల సందర్భంగా స్టాటస్టిక్ ఎన్నికల సిబ్బంది ఎమ్మెల్యే వాహనం తనిఖీ

### సామాన్యునిల సహకరించిన ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొజ్జు పటేల్





**ఖానాపూర్ ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా స్టాటిటిక్ ఎన్నికల సిబ్బంది మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాలలో వాహనాల్లో అక్రమంగా డబ్బులు ఓటర్లకు తరలిస్తున్నారన్నా నేపథ్యంలో మస్కాపూర్,ఖానాపూర్ సరిహద్దు ఇంద్రనగర్‌లో నిర్మల్ టు ఖానాపూర్ రహదారిలోని కొమరం భీమ్ చౌరస్తా ఖానాపూర్ పట్టణ ప్రవేశ సరిహద్దులో తనిఖీ కేంద్రాన్ని అలాగే తర్లపాడు గ్రామం నుండి ఖానాపూర్ పట్టణ సరిహద్దుల లో మరో తనిఖీ కేంద్రాన్ని ఎన్నికల కమిషనర్ ఆదేశానుసారం ఏర్పాటు చేశారు అయితే మంగళవారం స్థానిక ఎమ్మెల్యే ఖానాపూర్ పట్టణంలోని క్యాంపు కార్యాలయం నుండి పాతెల్లాపూర్ గ్రామంలో ఒక కార్యక్రమానికి వెల్లి వస్తుండగా ఖానాపూర్ పట్టణ రహదారి ప్రవేశంలో మండలంలోని తర్లపాడు చౌరస్తాలో నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ వాహనాన్ని ఎన్నికల సిబ్బంది తనిఖీ చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే అహంభావానికి పోకుండా సామాన్యుడి ల ఎన్నికల సిబ్బందికి సహకరించడం పట్ల సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు ఎవరి డ్యూటీ వాళ్లు నిర్వర్తించారని దీంట్లో తప్పేమీ లేదని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ప్రస్తావించారని ఎన్నికల తనికి సిబ్బంది తెలిపారు.

## బంబారా దిశ మోడల్ పాఠశాలలో వంటశాల అక్రమ నిర్మాణం - కొమురం భీం జిల్లా



**ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్ ఫిబ్రవరి 3 :** వాంకిడి మండలంలోని బంబారా గ్రామంలో ఉన్న దిశ మోడల్ పాఠశాల ప్రాంగణంలో వంటశాలను అక్రమంగా నిర్మిస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వంటశాల నిర్మాణానికి అనుకుని ఉన్న ప్రభుత్వ ఆరోగ్య శాఖకు చెందిన భూమిలోని కంచ అంపాలను తొలగించి, ఆరోగ్య శాఖ పరిధిలోకి చొచ్చుకుపోయి నిర్మాణ పనులు చేపడుతున్నారని తెలిపారు. ఈ విషయమై వాంకిడి ప్రభుత్వ ఆరోగ్య కేంద్ర డాక్టర్ గారు స్పష్టంగా అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ, వారి సూచనలను పట్టించుకోకుండా నిర్మాణ పనులు కొనసాగిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. అలాగే అక్కడ విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎం (టూచీవీ) కూడా తమ పరిధిలో వంటశాల నిర్మించవద్దని పలు మార్లు చెప్పినా, సంబంధిత వారు వినిపించుకోకుండా అక్రమంగా పనులు చేపడుతున్నారని సమాచారం. ఈ అక్రమ నిర్మాణంపై తక్షణమే అధికారులు స్పందించి, ప్రభుత్వ భూమిని కాపాడాలని గ్రామస్తులు మరియు ఆరోగ్య శాఖ సిబ్బంది కోరుతున్నారు.

## ఉపసంహరణల పర్వం కొనసాగేనా ?

- రెబల్స్ ఏకుకు మేకుగా మారేనా
- నామినేషన్లు వేసినంత ఈజీగా ఉపసంహరణ జరుగుతదా
- మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ఉపసంహరణ నేపథ్యంలో పటిష్ట బందోబస్తు
- పరిశీలించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల



**నిర్మల్, ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి) :** మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో నామినేషన్ ఉపసంహరణ ప్రక్రియ జరుగుతున్న దృష్ట్యా, జిల్లా ఎస్పీ మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన నామినేషన్ సెంటర్‌ను సందర్శించి అక్కడ ఏర్పాటు చేసిన పటిష్ట బందోబస్తును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. నామినేషన్ ఉపసంహరణ ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా సాగేందుకు అన్ని భద్రతా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని పోలీసు అధికారులకు, సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు, అభ్యర్థులు ఎన్నికల నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని, శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.

## శ్రీ రాం లైఫ్ ఇన్సూరెన్స్ మిషన్

10వ తరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి
- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్





**ఖానాపూర్ ఫిబ్రవరి 3(ప్రజా జ్యోతి) :** శ్రీ రాం లైఫ్ ఇన్సూరెన్స్ మిషన్ 10 తరగతుల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం ఖానాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శ్రీరామ్ లైఫ్ విద్యార్థులకు స్కాలర్షిప్ల పోస్టర్ లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ శ్రీ రాం లైఫ్ ఇన్సూరెన్స్ వాళ్లు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివి అత్యున్నత మార్కులు సాధించిన తెలంగాణ టాపర్ కు రూ. 5 లక్షలు, రెండవ స్థానం పొందిన విద్యార్థికి రూ. 3 లక్షలు, ప్రతి జిల్లా టాపర్ కి రూ. 2 లక్షలు, 119 నియోజకవర్గాల్లో ప్రతి నియోజకవర్గ టాపర్‌కి రూ.1 లక్ష, 612 మండలాల్లో ప్రథమ స్థానాన్ని పొందిన ప్రతి విద్యార్థికి రూ.10 వేల నగదు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్బంగా ప్రతిభవంతులైన విద్యార్థులను ప్రోత్సాహించడానికి ముందుకు వచ్చిన శ్రీ రాం లైఫ్ ఇన్సూరెన్స్ యాజమాన్యంను ఎమ్మెల్యే బొజ్జు అభినందిం చారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ యాజమాన్యం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్, ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం,మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కావాలి సంతోష్,మాజీ ఎంపీటీసీ జంగిలి శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పరిశీలన సర్పంచ్ మాడవి రాజేష్



**తిర్యాని, ఫిబ్రవరి 03(ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను స్థానిక సర్పంచ్ మాడవి రాజేష్ మంగళవారం పరిశీలించారు. నిర్మాణాల నాణ్యతను తనిఖీ చేసిన ఆయన, పనుల గురించి లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు.

?ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. లబ్ధిదారులు సకాలంలో నిర్మాణాలను పూర్తి చేసుకునేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. నిబంధనల ప్రకారం నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి, కార్‌బార్ తిరుపతి, వార్డు సభ్యులు, లబ్ధిదారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## మున్సిపాలిటీలపై కాంగ్రెస్ జెండా ఎగురవేత ఖాయం

### - వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ధీమా

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి): ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో వనపర్తి, పెబ్బేరు మున్సిపాలిటీలపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రానున్న ఎనిమిది సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీనే అధికారంలో కొనసాగుతుందని ఆయన అన్నారు. మంగళవారం వనపర్తి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ



జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కొత్త కాపు శివసేనారెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు బీఫాంలను ఎమ్మెల్యే మేఘారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి పట్టణంలోని 33 వార్డులలో అన్ని వార్డులు, పెబ్బేరు మున్సిపాలిటీలోని 12 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే అఖండ విజయం సాధిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజలు ఇక ప్రతిపక్షాల మాటలను నమ్మే పరిస్థితిలో లేరని, గత పదేళ్ల కాలంలో ప్రతిపక్ష నాయకులే లాభపడ్డారే తప్ప ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. నేటి ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని తెలిపారు. బీఫాంలు పొందిన ప్రతి కౌన్సిలర్ అభ్యర్థిని గెలిపించి మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు శివసేనారెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వనపర్తిలో సిపిఐ-కాంగ్రెసు పొత్తు ఖరారు

### - మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెసుకు సిపిఐ సంపూర్ణ మద్దతు

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 3 (ప్రజాజ్యోతి): వనపర్తి మున్సిపల్ ఎన్నికల పొత్తుపై కాంగ్రెసుతో సిపిఐ జరిపిన చర్చలు సఫలమయ్యాయని, పట్టణంలోని అన్ని 33 వార్డుల్లో కాంగ్రెసు అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని నిర్ణయించినట్లు సిపిఐ పట్టణ కార్యదర్శి జే.రమేష్ తెలిపారు. సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జిల్లాకార్యదర్శి విజయరాములు



ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డికి వినతిపత్రం సమర్పించి, 19, 21 వార్డులను సిపిఐకి కేటాయించాలని కోరినట్లు చెప్పారు. ఆ రెండు వార్డులకు నామినేషన్లు కూడా దాఖలు చేసినట్లు తెలిపారు. పొత్తులలో భాగంగా ఏఐసీసీ అబ్జర్వర్ విశ్వనాథన్, పశువర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, డీసీసీ అధ్యక్షుడు తదితరులను కలిసి రెండు సీట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు. అయితే ప్రతి వార్డులో కాంగ్రెస్ అభ్యర్థుల నుంచి తీవ్ర ఒత్తిడి ఉండటంతో సీట్లు కేటాయించడం సాధ్యం కాదని, ప్రత్యామ్నాయంగా నామినేటెడ్ పోస్టులు ఇస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో వనపర్తి పట్టణంలోని అన్ని వార్డుల్లో సిపిఐ కాంగ్రెసుకు మద్దతు ఇవ్వాలని నిర్ణయించిందని, పట్టణ ప్రజలు కాంగ్రెసుకు ఓటు వేసి వార్డు సభ్యులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నేత కళావతమ్మ, పట్టణ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, మాజీ వార్డు సభ్యుడు లక్ష్మీనారాయణ, డి.శేఖర్, జయమ్మ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## మునిసిపల్ ఎన్నికల ప్రచారంలో మంత్రి జూపల్లి కృష్ణారావు

కొల్లాపూర్ ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కొల్లాపూర్ పట్టణ పరిధిలో ఉన్న 1వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పసుల సుజాత సతీష్ కు అలాగే 19వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాటమోని లహరి వేణుగోపాల్ గౌడ్ కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. టౌన్ లో గడపగడపకు ప్రచారానికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ



పథకాలను ఓటర్లకు వివరించి పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.కొల్లాపూర్ మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే ఆదర్శ మున్సిపాలిటీగా కొల్లాపూర్ ను తీర్చిద్దుతామని మంత్రి అన్నారు. పట్టణంలో 19 వార్డులకు గానూ 19 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తారని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.



బీఆర్ఎస్ హయాంలో కొల్లాపూర్ మున్సిపాలిటీలో ఎలాంటి పరిపాలన చేశారో ప్రజలకు తెలుసు కబ్జాలు దౌర్జన్యాలు లాలూచీలను పట్టణ వాసులు ఇంకా మరిచిపోలేదు ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోతుందని తెలిసి కూడా ధనబలం ఉన్న నేతను నా మీద కోపంతో కొల్లాపూర్ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ గా పంపించారు. డబ్బులతో ఓటర్లను కొందామని చూస్తున్నారు మళ్లీ అలాంటి ఆగడాలు పునరావృతం ఉండాలంటే కొల్లాపూర్ పట్టణ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే నిజాయితీ పాలన అభివృద్ధి పనులు కొనసాగుతాయని కక్ష్య సాధింపులు ఉండవని చెప్పారు అన్ని వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి కొల్లాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని పుర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## మళ్లీ మక్తల్ మున్సిపాలిటిపై కమలం జెండా ఎగరవేస్తాం

### -బిజెపి అభ్యర్థులకు బి ఫాంలు అందజేసిన రాష్ట్ర నాయకులు,ఎన్నికల ఇంచార్జ్

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి): మక్తల్ మున్సిపాలిటీ ఎన్నికలకు నామినేషన్ దాఖలు చేసిన బిజెపి బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కొండయ్య,మక్తల్ నియోజకవర్గ మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జ్ అమర్నాథ్ బి ఫాంలు అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థులు, కార్యకర్తలతో కలిసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కొండయ్య, మక్తల్ నియోజకవర్గ మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జ్ అమర్నాథ్ శ్రీ పడమటి ఆంజనేయ స్వామి ఆలయం వరకు ఊరేగింపుగా వెళ్లి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బిజెపి బలపరిచిన అభ్యర్థులకు బి ఫాంలను అందజేశారు. అనంతరం మున్సిపాలిటీ కార్యాలయంలో వార్డుల వారి ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు అభ్యర్థులు బీఫామ్స్ దాఖలు దాఖలు చేశారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ మక్తల్ మున్సిపాలిటీగా ఏర్పడిన తొలిసారి ఆనాటి అధికార బిఆర్ఎస్ పార్టీనీ ఎదిరించి మున్సిపాలిటీ పైన కమలం జెండా ఎగురవేసిన అనుభవంతో రెండవ మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వర్గాల నుంచి విద్యావంతులు, వ్యవసాయ కుటుంబాల నుంచి వ్యాపారవస్తులు అన్ని వర్గాల నుంచి భారతీయ జనతా పార్టీ బలపరిచిన బలమైన అభ్యర్థులతో అధికార కాంగ్రెస్ పార్టీపై పోటీ చేసి రెండవసారి మక్తల్ మున్సిపాలిటీపై కమలం జెండా ఎగరవేసి భారతీయ జనతా పార్టీ తన మార్కు అభివృద్ధి, ప్రజా పాలనను కొనసాగించేందుకు కంకణ బద్ధులై పనిచేసే గతంలో గెలిచిన 8 స్థానాలకు అదనంగా 5 స్థానాలు గెలిచి క్లీన్ షిప్ చేయాలి మొత్తం మున్సిపాలిటీ అనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని, కావున మొత్తం




మున్సిపాలిటీ ప్రజానీకం ఆలోచన చేసి భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థుల కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి మక్తల్ అడ్డ బిజెపి అడ్డ అనే విధంగా మీ అందరి సహకారంతో నిరూపణ చేయాలని, గత ఐదేళ్ల పాలనలో బిజెపి అభ్యర్థులు ఏ విధమైన అక్రమాలకు పాల్పడా లేదని ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు వెళ్లారని, కావున బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థులను ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. అనంతరం మక్తల్ నియోజకవర్గ ఎలక్షన్ ఇంచార్జ్ అమర్నాథ్ మాట్లాడుతూ మక్తల్ మున్సిపాలిటీలో ఏమైనా అభివృద్ధి చెందిందంటే నరేంద్ర మోడీ ప్రభుత్వం ద్వారానే అని మున్సిపాలిటీలో తాగునీటి నల్లాలు, సీసీ రోడ్లు,డ్రైనేజీలు, ఉచిత సిలిండర్ తో మొదలుకొని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు నేడు మక్తల్ మున్సిపాలిటీ ప్రజలకు అందుతున్నాయన్నారు. మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చెందాలంటే కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి భారతీయ జనతా పార్టీ బలపరిచిన 14 మంది అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కర్నే స్వామి,బలరాం రెడ్డి,కల్లూరి నాగప్ప, బాల్చేడు మల్లికార్జున్, సుకన్య శేఖర్, బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో నిర్లక్ష్యం చేస్తేచర్యలుతప్పవు : కలెక్టర్ హెచ్చరిక

### - ఉపసంహారణ గడువు ముగిసిన వెంటనే ఫారం-7 సిద్ధం చేయాలి

### - బ్యాలెట్ పేపర్లలో పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి బ్యూరో ) : మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో అధికారులు అప్రమత్తంగా ఉండి, ఎలాంటి తప్పులకు తావివ్వకూడదని జిల్లా కలెక్టర్ విజయేందిర



బోయి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల నిర్వహణలో నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా ప్రతి దశను నిబంధనల ప్రకారం కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. మంగళవారం మహబూబ్ నగర్ నగర పాలక సంస్థ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, తహసీల్దారులు, మండల ఎంపీడీవోలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, మంగళ వారం సాయంత్రం 3.00 గంటల వరకు మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన అభ్యర్థిత్వ ఉపసంహారణ గడువు ముగుస్తుందని తెలిపారు. ఉపసంహారణ ప్రక్రియ పూర్తైన వెంటనే మిగిలిన అభ్యర్థుల వివరాలను నమూనా—7 (ఫారం—7)లో నమోదు చేయాలని ఆదేశించారు. బ్యాలెట్ పేపర్ల రూపకల్పనలో చిన్న పొరపాటు కూడా పెద్ద సమస్యలకు దారి తీసే అవకాశం ఉన్నందున అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.

మొదట రాజకీయ పార్టీల బీ—ఫారమ్‌ల ఆధారంగా అభ్యర్థులకు సరైన ఎన్నికల గుర్తులు కేటాయించాలని, అనంతరం స్వతంత్ర అభ్యర్థులు కోరుకున్న గుర్తులను ఎన్నికల సంఘం నిబంధనల మేరకు కేటాయించాలని తెలిపారు.

ప్రతి దశలో పారదర్శకత, నిబంధనల పాటింపు తప్పనిసరి అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శివేంద్ర ప్రతాప్, డి.ఆర్.డి.ఓ నరసింహులు, మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి, మాస్టర్ శిక్షకులు బాలు యాదవ్, బైకాని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ల ఉపసంహారణ పకడ్బందీగా పూర్తి చేయాలి - కలెక్టర్ ఆదేశాలు

### - భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీల్లో తుది జాబితా ప్రకటనకు సన్నాహాలు, ఎన్నికల ప్రక్రియ మొత్తం సీసీ కెమెరాల పర్యవేక్షణలో

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి బ్యూరో ) : 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా నామినేషన్ల ఉపసంహారణ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టి, నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర బోయి అధికారులకు సూచించారు. మంగళవారం భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీల పరిధిలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను కలెక్టర్ సందర్శించి, నామినేషన్ల ఉపసంహారణతో పాటు అభ్యర్థుల తుది జాబితా తయారీ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భూత్పూర్ మున్సిపాలిటీలో 10 వార్డులు, దేవరకద్ర మున్సిపాలిటీలో 12 వార్డులకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణను నిబంధనల ప్రకారం కచ్చితంగా నిర్వహించి, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితాను సమయానికి ప్రకటించాలని అధికారులకు ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత కోసం ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, మొత్తం ప్రక్రియను వీడియోగ్రఫీ చేస్తున్నట్లు వెల్లడించారు. ఫిబ్రవరి 11న పోలింగ్, 12న అవసరమైతే రీపోలింగ్, 13న ఓట్ల లెక్కింపు నిర్వహించి విజేతల ప్రకటన చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో (కలెక్టరేట్) కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికల సమాచారం లేదా ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై ఫిర్యాదుల కోసం 08542-241165 నంబర్‌ను సంప్రదించాలని



సూచించారు.ఈ కార్యక్రమంలో జడ్‌పిసీఈఓ వెంకట రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామిరెడ్డి, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## తగు జాగ్రత్తలు తీసుకొని కాన్సర్ మహమ్మారిని దూరం చేయండి - అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె. సురేష్

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి 03 ఫిబ్రవరి (ప్రజా జ్యోతి)

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాలకు అనుగుణంగా మంగళవారం నాడు "అంతర్జాతీయ కాన్సర్ డే " సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నారాయణపేట వారి ఆధ్వర్యంలో నారాయణపేట లోని చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వారి సహకారంతో విద్యార్థులతో కాన్సర్ వ్యాధి గురించి అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిదులుగా అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె. సురేష్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. లక్ష్మిపతి గౌడ్ హాజరయ్యారు. అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె. సురేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కాన్సర్ మహమ్మారి గురించి తెలుసుకొని దానిని నిర్మూలించడానికి తమవంతు కృషి చేయాలని పేర్కొన్నారు. ఇట్టి సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఏమనగా, క్యాన్సర్‌పై అవగాహన పెంచడం, నివారణ చర్యలను ప్రోత్సహించడం ఈ దినోత్సవం లక్ష్యం. క్యాన్సర్ అనేది ఒక మహమ్మారి వ్యాధి, దీనిని ముందుగానే గుర్తిస్తే నయం చేయవచ్చు. క్యాన్సర్‌కు కారణమయ్యే జన్యుపరమైన కారణాలు, జీవనశైలి, ఆహారపు అలవాట్లు, వాతావరణ కాలుష్యం, మద్యపానం, ధూమపానం. బాధ్యత గల పౌరులుగా మనవంతు భాగంగా, క్యాన్సర్‌ను నివారించడానికి ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, రోజూ వ్యాయామం చేయడం, కాలుష్యానికి దూరంగా ఉండడం, మద్యపానం, ధూమపానం మానేయడం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం వంటివి



పాటించాలని తెలిపారు. చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కె. లక్ష్మపతి విద్యార్థులతో మాట్లాడుతూ క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించ దానికి వైద్య పరీక్షలు అవసరమని క్రమం తప్పకుండా స్క్రీనింగ్ లాంటి పరీక్షలు చేయించుకోవాలని, సర్జరీ, కీమోథెరపీ, రేడియోథెరపీ, ఇమ్యునోథెరపీ, టార్గెటెడ్ థెరపీ వీటి గురించి అవగాహన పెంచడం ద్వారా, మనం ఈ వ్యాధిని నివారించవచ్చు, ముందుగానే గుర్తించవచ్చు, మరియు సరైన చికిత్స పొందొచ్చని తెలిపారు. హాజరైన అతిథులు కాన్సర్ అవగాహనతో పాటు విద్యార్థులకు అవసరమైన చట్టాల గురించి అవగాహన కల్పించారు. డిగ్రీ కళాశాల



ప్రిన్సిపాల్ మెర్సీ వసంత మాట్లాడుతూ ఇట్టి కార్యక్రమాన్నిజిల్లా న్యాయ సేవ అధికార సంస్థ వారు కళాశాలలో ఏర్పాటు చేసి విద్యార్థులకు కాన్సర్ పై అవగాహన కల్పించి, కాన్సర్ నిర్ములనకు మన వంతు పాత్ర పోషించాలని పేర్కొన్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి కళాశాల భోధన, బోధనేతర సిబ్బంది తో పాటు కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, న్యాయ శాఖా సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలకు రెండో రాండమైజేషన్ పూర్తి

### - 82 వార్డులు, 320 పోలింగ్ కేంద్రాలకు 1922 మంది సిబ్బంది కేటాయింపు – పారదర్శకతకే ప్రాధాన్యం

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి బ్యూరో ) : మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సిబ్బంది కేటాయింపులో భాగంగా రెండో దశ రాండమైజేషన్ ప్రక్రియను మంగళవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకురాలు కాత్యాయని దేవి సమక్షంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి విజయేందిర బోయి ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ చేపట్టారు.

జిల్లాలోని మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీల పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్లకు అవసరమైన



సిబ్బందిని కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. మొత్తం 82 వార్డుల్లో 320 పోలింగ్ కేంద్రాలు ఉండగా, 20 శాతం రిజర్వుతో కలిపి ప్రతి కేంద్రానికి ఒక ప్రీసైడింగ్ ఆఫీసర్, ఒక అసిస్టెంట్ ప్రీసైడింగ్ ఆఫీసర్, ఇతర పోలింగ్ సిబ్బంది చొప్పున మొత్తం 1922 మందిని రెండో రాండమైజేషన్ ద్వారా నియమించినట్లు వివరించారు.పోలింగ్ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాండమైజేషన్ విధానం అత్యంత కీలకమని, దీనివల్ల ఎన్నికల నిర్వహణలో విశ్వసనీయత పెరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నవీన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## మక్తల్ మున్సిపల్ పోరులో 65 మంది అభ్యర్థులు పోటీ

### -మక్తల్ మున్సిపాలిటీ అన్ని వార్డులకు కాంగ్రెస్ పోటి

### -బిజెపి,బిఆర్ఎస్ పార్టీలు 14 వార్డులకే పరిమితం

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి): మక్తల్ మున్సిపాలిటీలో 23345 మంది ఓటర్లకు గాను16 వార్డులకు ఎన్నికలు జరుగుతున్నందున అన్ని పార్టీలకు చెందిన అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులను కలుపుకొని 65 మంది పోటీలో ఉన్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్ తెలిపారు. మంగళవారం మూడో తేదీ మూడు గంటలకు వరకు నామినేషన్ల ఉపసంహారణ గడువు ఉండడంతో స్క్రూటీనీ తర్వాత ఉన్నటువంటి 87 మంది అభ్యర్థులలో ఉపసంహారణ గడువు ముగిసే సమయానికి 22 మంది పోటీదారులు తమ నామినేషన్ల ఉపసంహ




రించుకోవడంతో మక్తల్ మున్సిపల్ పోరులో 65 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఇదిలా ఉంటే మక్తల్ మున్సిపాలిటీలో ఉన్న 16 వార్డులలో కాంగ్రెస్ పార్టీ పోటీ చేస్తుండగా బిజెపి, తెరాస 14 వార్డులలో పోటీ చేస్తూ చెరి రెండు వార్డులలో పోటీ చేయడం లేదు అయితే మక్తల్ మున్సిపాలిటీ ఎన్నికల పోరులో జనసేన రెండు,ఐదు,ఏడవ వార్డులో అభ్యర్థులు పోటీలో ఉన్నారు బి ఎస్ పి 1,2,3,5,7,8,9,10 వార్డుల్లో పోటీలో ఉన్నారు, ఎఐఎంఐఎం 5,7,11 వాటిలలో పోటీ ఉండగా స్వతంత్రులు మూడో వార్డులో ఇద్దరు, 4వ వార్డులో ఇద్దరు, పదో వార్డులో ఇద్దరు,పన్నెండవ వార్డులో ఒక్కరు పోటీలో ఉన్నారు. 16 వార్డుల గాను మొత్తం 65 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారని తెలుగు అక్షర మాలగా వారికి వారి పేరులో మొదటి అక్షరాన్ని బట్టి పోలింగ్ చిట్టిలో వారి గుర్తు స్థానంలో ఉంటుందని కమిషనర్ శ్రీరామ్ తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అభ్యర్థులకు బి ఫామ్ లోను అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే సంపత్


అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 03: తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలవేళ అలంపూర్ నియోజకవర్గంలోని అలంపూర్,వడ్డేపల్లి,ఐజ మూడు మున్సిపాలిటీలకు సంబంధించిన



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు శాంతినగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బి పామ్ లను శాంతినగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేసిన అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్.

## చెక్‌పోస్ట్ తనిఖీలలో 7 కేజీల వెండి ఆభరణాలు స్వాధీనం: సిఐ శివ శంకర్

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి 03( ప్రజా జ్యోతి) మున్సిపల్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ IPS గారి ఆదేశాల మేరకు నారాయణపేట పట్టణంలోని ఎర్రమన్నుగుట్ట వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్‌లో ఎఫ్ఎస్‌టీ (FST) టీమ్, పోలీసులు సంయుక్తంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్‌కు చెందిన ప్రసాద్ అనే వ్యక్తి యద్దిరి నుంచి సికింద్రాబాద్‌కు తరలిస్తున్న



సుమారు 7 కేజీల వెండి ఆభరణాలను అధికారులు గుర్తించారు. వెండి ఆభరణాలకు సంబంధించిన తగు ఆధారాలు చూపించాలని కోరగా, సంబంధిత వ్యక్తి సరైన పత్రాలు సమర్పించలేకపోవడంతో వాటిని స్వాధీనం చేసుకొని ఎఫ్ఎస్‌టీ టీమ్‌కు అప్పగించడం జరిగింది.ఈ తనిఖీల్లో నారాయణపేట పట్టణానికి చెందిన యాదయ్య మరియు రూరల్ కానిస్టేబుల్ ఆనంద్ గౌడ్‌లు, ఎస్ఐ వెంకటేశ్వర్లు మరియు సిఐ శివ శంకర్ ల ఆధ్వర్యంలో పాల్గొని వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన వెండి ఆభరణాలను రాత్రి 12:00 గంటల సమయంలో గ్రీవియన్స్ కమిటీకి అప్పగించడం జరిగింది అని అధికారులు తెలిపారు.

## కాంగ్రెస్‌లో చేరుతున్న బిజెపి, బిఆర్ఎస్ నాయకులు

**16వ వార్డు స్వతంత్ర అభ్యర్థి పోరండ్ల కైలాసం**

**బిఆర్ఎస్ మైనారిటీ నాయకులు**




**పరకాల, ఫిబ్రవరి 03, (ప్రజాజ్యోతి) :** పరకాల మున్సిపాలిటీ 16 వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి పోరండ్ల కైలాసం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. పార్టీలో చేరిన బిఆర్ఎస్ మైనారిటీ నాయకులు పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు బిఆర్ఎస్ పార్టీకి చెందిన మైనారిటీ నాయకులు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. మున్సిపల్ ఎన్నికల్లో పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేద్దాం అని పిలుపునిచ్చారు. పరకాల అభివృద్ధి దిశగా టిఆర్ఎస్, బిజెపి నాయకులు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఎండి సబీర్,ఎండి ఖదీర్,ఎండి ఇర్ఫాన్,ఎండి యాకూబ్,ఎండి సమీర్, సద్దాం, తయ్యబ్, వసీం తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## 3వ వార్డులో జోరుగా బిఆర్ఎస్ ప్రచారం

**ప్రజల మద్దతుతో ముందుకు సాగుతున్న పంచగిరి సృజన**




**పరకాల, ఫిబ్రవరి 03, (ప్రజాజ్యోతి):** పరకాల పట్టణం 3వ వార్డులో బిఆర్ ఎస్ ప్రచారం ఉత్సాహంగా సాగుతోంది. నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ, వార్డు సమస్యలపై నేరుగా స్పందిస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి సృజనకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. మంగళవారం పరకాల పట్టణంలోని పద్మశాలి వాడ, గడ్డం వాడ, ప్రాంతంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థి మాట్లాడుతూ కాలనీలోని తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం వంటి మౌలిక సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆశీస్సులతో, ప్రజల ఆశీర్వాదం కోరుకుంటూ మీ ముందుకు వచ్చానని తెలిపారు. మీరు ఆశీర్వదిస్తే 3వ వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు పంచగిరి సుధాకర్, ఆలేటి మహేందర్, వార్డు ఇంచార్జి రవీందర్, నాయకులు విష్ణు, అనిల్, ఉమర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గండ్రవాడలో గులాబీ జెండా..

**14వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి కొక్కిరాల దీప్తికి ఉత్సాహభరిత స్పందన**




**పరకాల, ఫిబ్రవరి 03, (ప్రజాజ్యోతి) :** పరకాల పట్టణంలోని 14వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి కొక్కిరాల దీప్తి రాకేష్ రావు ప్రచారం జోరుగా కొనసాగుతోంది. మంగళవారం గంద్రవాడ, అయ్యగార్లవాడ ప్రాంతాల్లో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆమె ఓటర్లను కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న పలు సమస్యలను ప్రజల దృష్టికి తీసుకొచ్చిన దీప్తి, తమకు అవకాశం ఇస్తే వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గంద్రవాడలో ప్రచారం సాగుతున్నంతసేపు "బిఆర్ఎస్ పార్టీ మనది.. మనమే మనకు ఓటేస్తున్నాం" అంటూ ఓటర్లు ఉత్సాహంగా స్పందించడం విశేషంగా మారింది. అలాగే బ్రాహ్మణవాడలో పర్యటించిన సమయంలో అయ్యగార్లు "బిడ్డా.. మా ఓటు నీకే" అంటూ ఆశీర్వదించడంతో ప్రచారానికి మరింత ఉత్సాహం వచ్చింది. మొత్తం మీద 14వ వార్డులో బిఆర్ఎస్ గులాబీ జెండా గట్టిగా ఎగురుతూ, పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపుతోంది. ఈ ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ఎండీ జాకీర్ అలీ (ఎంపీపీ), నాయకులు పాడి నవతా భగవాన్ రెడ్డి, బండి వెంకటేష్, ఎండీ మాక్స్ ద్ అలీ, ఎండీ బియా బాని, జాలా రవీందర్ రెడ్డి, బొమ్మకంటి నాగరాజు, మంజూరు, ఖలీమ్, మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బీజేపీలకు షాక్!

**12, 14 వార్డుల్లో బీఆర్ఎస్‌లో భారీ చేరికలు**



**పరకాల, ఫిబ్రవరి 03, (ప్రజాజ్యోతి) :** పరకాల పట్టణంలో మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ప్రజా విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలను వీడుతూ 12వ, 14వ



వార్డులకు చెందిన పలువురు కీలక నాయకులు మంగళవారం భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)లో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో చేరారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ పాలన కొన సాగిందని, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చగల పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని చేరి కల సందర్భంగా నేతలు అభిప్రాయపడ్డారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో... మాజీ కో--ఆప్షన్ సభ్యులు ఎండి ఖాజా, ఎండి అబ్రార్, అలాగే ఏరుకొండ అవినాష్, బాలాజీ బ్రహ్మం, కనుగుల నరేష్, బోయిని గణేష్, దంచనాల హరీష్, బండి అభిలాష్, దంచనాల శ్రీకాంత్, బండ అరవింద్ (కన్ని) తదితర ప్రముఖ నాయకులు ఉన్నారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ పార్టీని నమ్ముకుని వచ్చిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం, అవకాశాలు కల్పి స్తామని హామీ ఇచ్చారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పరకాల పట్టణంలో బీఆర్ఎస్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లింగనిర్ధారణ నిరోధక చట్టం అమలుకు కృషి చేయాలి




**ఆత్మకూరు, ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి) :** లింగనిర్ధారణ నిరోధక చట్టం అమలుకు కృషి చేయాలని డాక్టర్ స్పందన ఆత్మకూరు మెడికల్ ఆఫీసర్ అన్నారు. మంగళవారం సర్వో దయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో లో ఆరోగ్య కార్యకర్తలకు లింగాధరిత హింస నివారణ,మహిళ రక్షణ చట్టాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా.స్పందన మెడికల్ ఆఫీసర్ ఆత్మకూరు మండలం పాల్గొని మాట్లాడుతూ.. సమాజంలో సగభాగమైన మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్న లింగ వివక్ష కు గురి అవుతున్నారని, పురుష అధికృత గల సమాజంలో మహిళలకు, బాలికలకు లింగ వివక్షత తో కూడిన ఆచార కట్టుబాట్లతో అనేక రకాల హింసకు గురి అవుతున్నారని అన్నారు. ఆశా కార్యకర్తలు గ్రామాలలో గర్భిణీ మహిళాలపై ప్రత్యేక దృష్టి పెట్టవలసిన అవసరం ఉంది అన్నారు. మొదటి బిడ్డ ఆడ బిడ్డ పుట్టినప్పుడు రెండవ సారి పుట్టబోయేది బిడ్డ ఆడ, మగ అని తెలుసుకోవడానికి లింగ నిర్ధారణ పరీక్షలు చేసుకుంటున్నారు. అది చట్ట రీత్యా నేరం అనేది వారికి తెలియజేయాలి అన్నారు. కార్యక్రమ సమన్వయ కర్త అడ్వకేట్ నాగరాజు మాట్లాడుతూ స్కానింగ్ కేంద్రాలు, డబ్బులకు ఆశపడి వ్యక్తులు లింగ నిర్ధారణ పరీక్ష లు చేయించి ఆడపిల్ల అని తెలిస్తే అబార్షనులు చేయించుకుంటున్నారు. లింగ నిర్ధారణ ఎంపికకు సంబంధించిన సదుపాయాల గురించి ఏ రూపంలో అయినా వ్యాపార ప్రకటనలు సమాచారం జారీ చేసిన ఎటువంటి లింగ నిర్ధారణ ప్రకటనలు ప్రచురించిన పంపిణీ చేసిన మూడు సంవత్సరాల జైలు, పదివేల వరకు జరిమానా విధించవచ్చు. లింగ నిర్ధారణ మరియు ఎంపికకు సహకరించిన సేవలందించిన స్కానింగ్ సెంటర్ యజమానులకు ఉద్యోగులకు మొదటిసారి నేరానికి మూడు నెలల వరకు జైలు పదివేల వరకు జరిమానా రెండవ సారి నేరానికి ఐదేళ్ల వరకు జైలు 50 వేల రూపాయల జరిమానా విధించవచ్చు. పై నేరాలకు డాక్టర్ల రిజిస్ట్రేషన్ రద్దు చేయవచ్చు కోర్టులో నేరం రుజువైతే మొదటిసారి నేరానికి ఐదు సంవత్సరాల పాటు రెండవ సారి నేరానికి శాశ్వతంగా రిజిస్ట్రేషన్ రద్దు చేయవచ్చు. చట్టం అనుమతించిన కారణాల కోసం కాకుండా లింగ నిర్ధారణ పరీక్షలు చేసే వ్యక్తులు వృత్తి నిపుణులు వైద్యులకు మొదటిసారి నేరానికి మూడు సంవత్సరాల జైలు 50 వేల జరిమానా రెండవ సారి నేరానికి ఐదు సంవత్సరాల జైలు లక్ష రూపాయలు జరిమానా విధిస్తారు. సర్వోదయ ట్రైనింగ్ కో ఆర్డినేటర్ ఇందిర మాట్లాడుతూ.. 15 సంవత్సరాలనుండి హింసకు గురి అవుతున్న మహిళలకు అండగా వారి హక్కుల కోసం,సంక్షేమానికి కృషి చేస్తోంది అన్నారు. వివక్ష లేని సమాజం మహిళ లకు కావాలని, కుటుంబం నుండే మగ పిల్లలకు ఆడపిల్లలకు తేడా ఏ విషయం లోను చూపించకూడదని, సమాన హక్కులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జావీద్ సి హెచ్ ఓ ఆత్మకూరు మాట్లాడుతూ.. ప్రభుత్వం మహిళలు మరియు బాలికల సంరక్షణ మరియు రక్షణ కోసం అవగాహనా మరియు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్న సర్వో దయ సంస్థ సేవలు అభినందనియం అని, శిక్షణలో పాల్గొన్నా వారు గ్రామాలలో తెలియజేయవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా పుష్పలత, ఆత్మకూరు మండలం లోని గ్రామాల నుంచి ఎ ఏన్ ఎమ్ లు,ఆశా కార్యకర్తలు, సర్వోదయ సంస్థ ఆత్మకూరు ఫీల్డ్ కో ఆర్డినేటర్ రవీందర్, సుహాసిని సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ రాష్ట్ర అధ్యక్షుడిగా నాగూర్ల ఎన్నిక

**నాగూర్ల రైతు సమాజానికి మేలు**

**నాగూర్ల వెంకటేశ్వర్లకు శుభాకాంక్షలు**

**టిఆర్ఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్**




**ఎల్కతుర్తి ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్ డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన నాగూర్ల వెంకటేశ్వర్లకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. మంగళవారం ఎల్కతుర్తి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సూకినే సంతాజి అదేవిధంగా తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా హన్మకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్, తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు హింగే రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి కోదాటి మాధవరావు, నాయకులతో కలిసి హనుమకొండలోని ఆయన నివాసంలో నాగూర్ల వెంకటేశ్వర్లకు హృదయపూర్వకంగా శాలువాతో సన్మానించి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు భాస్కర్ మాట్లాడుతూ, రైతులకు నాణ్యమైన ఎరువులు విత్తనాలు అందించడంలో ఫర్టిలైజర్ షాపు వ్యవస్థ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. అలాంటి బాధ్యతాయుతమైన పదవికి నాగూర్ల వెంకటేశ్వర్లు ఎన్నిక కావడం రైతు సమాజానికి ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతుల సమస్యలను గుర్తించి పరిష్కార దశగా ఆయన సమర్థవంతంగా పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఫర్టిలైజర్ రంగంలో ఉన్న అనుభవం సేవాభావం నాయకత్వ లక్షణాలతో నాగూర్ల వెంకటేశ్వర్లు ఈ పదవికి పూర్తిగా న్యాయం చేస్తారని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా కమిటీ విశ్వాసం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా మరోసారి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలంగాణ రైతు రక్షణ సమితి నాయకులు తెలిపారు.

## రాష్ట్ర ప్రభుత్వం బూటకపు హామీలతో మహిళలను మోసం చేసింది




**బీజేపీ మహిళా మోర్చా నాయకురాలు కొప్పిరాల శైలశ్రీ**

**నర్సంపేట ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట మున్సిపల్ ఎన్నికల సందర్భంగా నర్సంపేట పట్టణ బిజెపి కార్యాలయంలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని,మహిళా ఓటర్లు బిజెపికి అండగా నిలవాలని కోరారు. విశ్వ గురువు భారత ప్రధాని నరేంద్ర మోడీ మహిళా సాధికారత అభ్యున్నతే ధ్యేయమే లక్ష్యంగా పనిచేస్తున్నారని మహిళా మోర్చా నాయకురాలు కొప్పిరాల శైలశ్రీ కొనియాడారు. అదేవిధంగా మహిళల కోసం పార్లమెంటు మరియు రాష్ట్ర అసెంబ్లీలలో 33% సీట్ల రిజర్వేషన్ కల్పించే 'నారీ శక్తి వందన్ అధినియం',3 కోట్ల మంది మహిళలను లక్షాధికారులుగా మార్చే లక్ష్యంగా లఖ్‌పతి దీదీ పథకాన్ని,ఉచిత గ్యాస్ కనెక్షన్ల ద్వారా పొగ లేని వంటిల్లు, ఉజ్వల యోజన,బేటీ బచావో-బేటీ పడావో,ముద్రా యోజన వంటి మహిళా సంక్షేమ పథకాలను బిజెపి కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మహిళలు కేవలం కార్యకర్తలుగానే కాకుండా నిర్ణయాధికారాల్లో భాగస్వాములు కావాలని, స్థానిక సమస్యలపై పోరాడి నాయకులుగా ఎదగాలని శైలశ్రీ పిలుపునిస్తున్నారు. నర్సంపేట మున్సిపాలిటీలో బిజెపి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా నాయకురాలు బండి సుజాత, మార్త ఉషారాణి, సూత్రపు సరిత,మార్త సంధ్యారాణి మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై ప్రజలకు,విద్యార్థులకు అవగాహన సదస్సు

**టిజిబి మేనేజర్ భూక్య హుస్సేన్**



**రాయపర్తి, ఫిబ్రవరి 3, ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం గట్టికల్, శివరామాపురం గ్రామలలో గ్రామీణ వికాస్ బ్యాంక్ సిబ్బంది ఆధ్వర్యంలో మంగళవారం రైతులకు మహిళలకు యువకులకు విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పై సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బ్యాంకు మేనేజర్ భూక్య హుస్సేన్ పాల్గొని. ఆయన గ్రామీణ వికాస్ బ్యాంకు సేవలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని, క్రాప్ లోను తీసుకున్నవారు ఏడాది కాలంలో పునరుద్ధరణ చేయడం వలన ఏడు శాతం వడ్డీ మాత్రమే పడుతుందని, కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే మూడు శాతం వడ్డీ రాయితీ పొందవచ్చు అన్నారు. రైతులు వెంటనే బ్యాంకుకు వచ్చి రెన్యువల్ చేసుకోవాలని తెలిపారు. లేనియెడల వడ్డీ రాయితీ రాను రాను అధిక వడ్డీ విధించబడుతుందని తెలిపారు. సైబర్ నేరాలపై ఖాతాదారులు చాలా జాగ్రత్తగా ఉండాలని ఆధార కార్డు నెంబర్ గాని బ్యాంకు వివరాలు గానీ ఓటిపి కానీ అపరిచిత వ్యక్తులకు చెప్పకూడదని కేవైసీ బయట వ్యక్తులకు జిరాక్స్ ఇవ్వరాదని అన్నారు. ఇతర బ్యాంకులతో పోల్చితే టి జి బి లో ఫిక్స్ డిపాజిట్ లపై అధిక వడ్డీ పొందవచ్చు అన్నారు వయోవృద్ధులకు ఇంకా అదనపు వడ్డీ వర్తిస్తుందని తెలిపారు. ఆన్లైన్ లావాదేవీల సమయంలో స్మార్ట్ ఫోన్లను వాడేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళా సంఘాల రుణాలు, రైతులు పంట రుణాలు, వ్యాపారస్తులు వ్యాపార రుణాలు, విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం ఎడ్యుకేషన్ లోన్స్, హౌసింగ్ లోన్స్,మొబైల్ బ్యాంకింగ్,బ్యాంక్ మిత్ర,రూపే ఏటీఎం కార్డు, ప్రధానమంత్రి జీవనజ్యోతి,సురక్ష బీమా, అటల్ పెన్షన్ యోజన, ప్రమాద బీమా వంటి పథకాలు వివరాలు ప్రతి ఒక్కరు తెలుసుకొని ప్రయోజనాలు పొందాలని సూచించారు. కళాజాత ద్వారా ప్రైవేట్ సంస్థల్లో జరిగే మోసాలను, గ్రామీణ బ్యాంకుల ద్వారా కలిగే ప్రయోజనాలను వారిచే వివరించారు. ఈ కార్యక్రమంలో అకౌంటెంట్ సుమన్,క్యాషియర్ శైలజ,సబార్డినేట్ అంజి,ఆయా గ్రామాల సర్పంచులు చెవు హేమలత, శీల హేమలత రెడ్డి, సీసీ సుధాకర్, హైరిక్స్ బ్యాంకు మిత్ర ఉబ్బని సింహాద్రి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్‌కు ఎంపికైన జడ్పి హెచ్ ఎస్ కొత్తూరు విద్యార్థి



**రాయపర్తి ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి :** ఫిబ్రవరి 2న వరంగల్లో సోషల్ ఫోరం వరంగల్ వారి ఆధ్వర్యంలో జరిగిన సోషల్ టాలెంట్ టెస్ట్ లో జిల్లాలో రెండవ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్ కు కుమార్ పకిడే ప్రణీత్ అర్హత సాధించారు. మంగళవారం ప్రణీత్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.విఠోబా, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు కందగట్ల రమేష్, మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఫిబ్రవరి 7న జరిగే రాష్ట్రస్థాయి పోటీలో విజయం సాధించాలని ప్రణీత్‌ను ఆశీర్వదించారు.

## కొత్తూరు పాఠశాలను సందర్శించిన ఎంఈఓ శ్రీనివాస్



**రాయపర్తి ఫిబ్రవరి ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల విద్యాధికారి వెన్నంపల్లి శ్రీనివాస్ మంగళవారం కొత్తూరు ప్రాథమిక పాఠశాలలో గల ప్రీ ప్రైమరీ తరగతులు జరుగుతున్న తీరును మరియు విద్యార్థులు రంగులను గుర్తుపట్టు విధానాన్ని పరిశీలించడం జరిగింది. అనంతరం మిడ్ డే మీల్స్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిళ్ళ రాజేంద్రప్రసాద్, ప్రీ ప్రైమరీ టీచర్ సీనపల్లి అనిత, ఆయా కందికట్ల రజిని పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ సిఆర్పి లు. రాజు పాల్గొనడం జరిగింది.

## నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటూ అన్ని తానై ఆదుకుంటున్న ఎస్ఆర్ఆర్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో నిరుపేద కుటుంబనికి చెందిన బోయిని బుచ్చయ్య కుటుంబాన్ని ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, కాట్రాపెల్లి గ్రామంలో జంగిలి ఉప్పలయ్య కుటుంబాన్ని మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక క్వింటా బియ్యం, ఆయిల్ క్యాన్' సహాయం చేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ నాయకులు గజావెల్లి ప్రసాద్ వార్డ్ నెంబర్ లు పరుపాటి రవీందర్ రెడ్డి, గాడిపెల్లి రాములు, తాటికాయల కేతమ్మ, పార్టీ ముఖ్య నాయకులు సంధి దేవేందర్ రెడ్డి, గుండెల్లి వెంకటయ్య, గబ్బేట యాకయ్య, కోలా సంపత్, సంకినేని ఎల్లాస్వామి, బోయిని కొమురయ్య, బోయిని కుమార్, కోలా యాకయ్య, చిర్ర బిక్షపతి, సునీల్, బాధ సుధాకర్, బాధ రవి, బిక్షపతి, బోయిని అనిల్, చెన్నంగి, స్థానిక నాయకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు జడ్పీహెచ్ఎస్ ల్యాబర్తి విద్యార్థిని మంద నందిని




**వర్ధన్నపేట ఫిబ్రవరి 3, ప్రజా జ్యోతి :** ఈనెల2వ తేదీన జేఎన్ఎస్ హనుమకొండ క్రీడా ప్రాంగణంలో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి సబ్ జూనియర్ వాలీబాల్ (16 సంవత్సరాలు) ఎంపిక పోటీలో వర్ధన్నపేట మండలం జడ్పీహెచ్ఎస్ ల్యాబర్తి ఉన్నత పాఠశాల విద్యార్థిని మంద నందిని (10 వ తరగతి) పాల్గొని తన క్రీడా ప్రతిభతో నిజామాబాద్ జిల్లా కుమ్మరి పల్లి లో ఈనెల 5 నుండి 8వ తేదీ వరకు జరుగు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొనే ఉమ్మడి వరంగల్ జట్టుకు ఎంపికైందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగం శైలజ, వ్యాయామ ఉపాధ్యాయులు జలగం రఘువీర్ తెలిపారు. తన క్రీడా ప్రతిభతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఎం. నందిని ని గ్రామ సర్పంచ్ మన్నూరు శారద సోము, ఉప సర్పంచ్ సంకినేని గంగరాజు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ప్రపోజ్ సునీత మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు.

# సంక్షేమ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## బాపన్ బావి తండా సర్పంచ్ బి కోజి

తుంగతుర్తి, ఫిబ్రవరి 3,(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను పేద ప్రజల సద్వినియోగం చేసుకొని అభివృద్ధి లోకి రావాలని బాపన్ భావి తండా సర్పంచ్ బి.కోజి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బాపన్ బావి తండా గ్రామంలో గిరిజన మహిళకు సుమారు 100 ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో కోళ్లు, బర్రెలకు ఉచిత



ప్రభుత్వ టీకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకొని అభివృద్ధి లోకి రావాలని కోరారు. గ్రామ అభివృద్ధిలో అధికారులు ప్రజా ప్రతినిధులు అంకితభావంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొట్టిపర్తి సర్పంచ్ చిలుకల మంజుల వెంకన్న, ఉప సర్పంచ్ సాయిరాం, వి ఏ వోలు ఉమా, రజిత, వెటర్నరీ డాక్టర్ రవి ప్రసాద్, నరేష్, రాము, గ్రామ గిరిజన మహిళలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరా నిలిపివేతపై వినియోగదారులకు విజ్ఞప్తి

గుండాల, ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి): పెద్దపడిశాల 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో



ఫిబ్రవరి 04, బుధవారం రోజున విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు గుండాల ఏఈ అంబాల నరసింహ తెలిపారు.సబ్‌స్టేషన్‌లో 5 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను 8 ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌గా మార్చే పనులు చేపట్టనున్నందున ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 3.00 గంటల వరకు థర్డ్ ఫేజ్ విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ నిలిపివేత వస్త్రకొండూరు, బండాకొత్తపల్లి, పెద్దపడిశాల, తుర్కలషాపూర్, వంగాల గ్రామాల్లో అమలులో ఉంటుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి అధికారులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పేదల రాజ్యం అంటేనే బిఆర్ఎస్ సర్కార్

## ఒకటవ వార్డు అభ్యర్థి పాకాల మౌనిక హరీష్

ఆలేరు ఫిబ్రవరి 3 (ప్రజాజ్యోతి): పేదలు రాజ్యం ఎలాలీ అంటే బిఆర్ఎస్ సర్కారు అధికారంలోకి రావాలని అందుకు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఒకటో వార్డు అభ్యర్థి పాకాల మౌనిక హరీష్ అన్నారు. మంగళవారం యాదాద్రి





భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలో ఇంటింటి ప్రచారంలో వారు పాల్గొని మాట్లాడుతూ పేదవాళ్లు కడుపునిండా అన్నం తినాలంటే బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. ఆలేరులో బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు చేసిన అభివృద్ధి కండ్లకు కట్టొచ్చినట్టు అవుపిస్తుందన్నారు. ఒకటో వార్డు మున్సిపాలిటీలో కాంగ్రెస్ కౌన్సిలర్



ఉన్నప్పటికీ అభివృద్ధి శూన్యం అన్నారు. ఒకటో వార్డు సమస్యలు అనేకం ఉన్నాయని పేర్కొన్నారు. గల్లి గల్లికి కనీసం మట్టి రోడ్డు కూడా లేని పరిస్థితి ఉందన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించినట్లయితే ప్రతి సమస్య నా సమస్య అనే విధంగా పనిచేస్తానన్నారు. ముఖ్యంగా యువతకు ఉపాధి కల్పించేందుకు తాము సాయం శక్తుల కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నీళ్లపల్లి కవిత, సరపు సంతోష్, కటకం మల్లేష్, నర్సింలు, వంశీ, సుకులోతు, మహమూద్, రంజిత్, విజయలక్ష్మి , పద్మ ,ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లి 13 వార్డుల్లో కాంగ్రెస్ విజయం తథ్యం

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 03(ప్రజాజ్యోతి):



మున్సిపాలిటీలోని 13 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేయ స్వామి దేవస్థానంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి తడక వేంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు బీ-ఫారమ్‌లను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, రైతులకు రుణమాఫీ, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి అనేక సంక్షేమ పథకాల ద్వారా అన్ని వర్గాలకు మేలు జరుగుతోందని అన్నారు. ముఖ్యంగా పేదలు, రైతులు, మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాలతో లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నారు. భూదాన్ పోచంపల్లి



పట్టణ అభివృద్ధికి ఇప్పటికే రూ.49 కోట్లతో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించామని తెలిపారు. రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక వసతుల అభివృద్ధితో పట్టణాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నామన్నారు. ఇదే అభివృద్ధి, సంక్షేమ పాలనకు ప్రజలు మద్దతుగా మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో పోచంపల్లి 13 వార్డులలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరూ సమిష్టిగా పని చేసి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్ అభ్యర్థులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్ని పోలింగ్ స్టేషన్లకు అవసరమైన పోలింగ్ సిబ్బంది కేటాయింపు

నల్గొండ ఫిబ్రవరి 03(ప్రజా జ్యోతి ప్రతినిధి): మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సిబ్బంది కేటాయింపులో భాగంగా రెండవ రాండమైజేషన్ ప్రక్రియను మంగళవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో మున్సిపల్ జిల్లా ఎన్నికల పరిశీలకులు జి. రమేష్ సమక్షంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. జిల్లాలోని నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్, నందికొండ, చండూర్, చిట్యాల, దేవరకొండ, హాలియా, మిర్యాలగూడ మున్సిపాలిటీల పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్లకు అవసరమైన పోలింగ్ సిబ్బందిని కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. అన్ని మున్సిపాలిటీ లలోమొత్తం 162 వార్డులు, 475 పోలింగ్ స్టేషన్లు ఉండగా, 20 శాతం రిజర్వుతో కలిపి ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక పి ఓ, ఒక ఏ పి ఓ, ఇతర పి ఓ ల చొప్పున మొత్తం



1713 మంది పోలింగ్ సిబ్బందిని రెండవ రాండమైజేషన్ ద్వారా కేటాయించినట్లు తెలిపారు. పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాండమైజేషన్ విధానం అత్యంత కీలకమని అన్నారు. ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమానికి రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, తదితరులు హాజరయ్యారు.

# గ్రామ పంచాయతీ సిబ్బందికి తృటిలో తప్పిన ప్రమాదం

నార్కట్ పల్లి, ఫిబ్రవరి 3( ప్రజా జ్యోతి ): రోజువారిగారే గ్రామపంచాయతీ ట్రాక్టర్ ఎస్బిఐ బ్యాంక్ ఎదురుగా చెత్త సేకరణ కోసం వాహనము నిలుపుదల చేయగా నల్గొండ నుండి బయలుదేరిన లారీ ఒక్క సారిగా ఢీకొనడంతో ట్రాక్టర్ ట్రాలీ



ధ్వంసం అయినది. ఈ ప్రమాదంలో ఎవరికీ ప్రాణ నష్టం కాకపోవడంతో ఒక్కసారిగా అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# కాలం మారినా చెదరని స్నేహం

## ఆర్థిక సహాయం అందజేసిన చిన్ననాటి స్నేహితులు

తుంగతుర్తి, ఫిబ్రవరి 3,(ప్రజా జ్యోతి): తమ చిన్ననాటి స్నేహితుడి మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆర్థిక సహాయం అందజేసి బాల్య స్నేహానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు. తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన ఏగూరి కిరణ్ మాతృమూర్తి ఏగూరి వసంత అనారోగ్యంతో



బాధపడుతూ ఇటీవల మృతి చెందారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన దశదిన కార్యక్రమంలో 2010 బ్యాచ్ పదవ తరగతి స్నేహితులు పాల్గొని మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి రూ .8 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి కుటుంబానికి భారీ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈదురి పరశురాములు,ఇరుగు సుధాకర్,తడకమళ్ళ రవికుమార్, జటాంగి మధు, ఎస్ కే యాకూబ్ పాషా, బొజ్జ సాయికిరణ్, బరపటి సునీల్, కొమ్ము కిరణ్ మద్దెల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యానికి గంగాపురం ఫుల్ స్టాప్

**గ్రామసభలో సంచలన నిర్ణయం**

**అక్రమ మద్యం విక్రయాలకు రూ.25 వేల జరిమానా**

**సమాచారం అందించిన వారికి రూ.5 వేల బహుమతి**

**ఫిబ్రవరి 10 నుంచి అమలు!?**

గుండాల, ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి): గుండాల మండలంలోని గంగాపురం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో మద్యపానంపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు.గ్రామంలో మద్యపానం కారణంగా ఏర్పడుతున్న సామాజిక సమస్యలపై గ్రామస్థులు విస్తృతంగా చర్చించి, గ్రామాభివృద్ధి మరియు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పలు కఠిన చర్యలు అమలు చేయాలని తీర్మానించారు.గ్రామంలో ఫిబ్రవరి 10, 2026 నుండి అక్రమంగా మద్యం విక్రయాలు పూర్తిగా నిషేధించాలని గ్రామసభ ఏకగ్రీవంగా నిర్ణయించింది.ఈ నిర్ణయాన్ని ఉల్లంఘించి ఎవరైనా మద్యం విక్రయాలు నిర్వహిస్తే వారిపై రూ.25,000 జరిమానా విధించనున్నట్లు స్పష్టం చేశారు.అలాగే గ్రామంలో అక్రమ మద్యం విక్రయాలపై సమాచారం అందించిన వారికి రూ.5,000 బహుమతి ఇవ్వనున్నట్లు





ప్రకటించారు.గ్రామసభ నిర్ణయాలను అతిక్రమించిన వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని గ్రామ పెద్దలు హెచ్చరించారు. గ్రామ శాంతి భద్రతలను కాపాడుతూ, భవిష్యత్తు తరాల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మద్యపానం లేని ఆదర్శ గ్రామంగా గంగాపురాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమానికి ప్రతి గ్రామస్థుడు సహకరించాలని గ్రామసభలో పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాలి మంజుల ఆంజనేయులు,ఉప సర్పంచ్ చంద్రగిరి వెంకన్న, మాజీ సర్పంచ్ దారా సైదులు, వార్డు సభ్యులు ఎండి గౌస్య, భూష శేఖర్, అల్వాల అంజయ్య, అల్వాల కృష్ణ, గొల్లపల్లి స్వామి, అల్వాల రమ, కాలి సుమలతతో పాటు గ్రామస్తులు చంద్రగిరి రమేష్, కాలి అనిల్, కాలి శ్రీను, కొత్తూరు వెంకటేష్, సూరారం విక్రమ్, దెయ్యాల రాములు, అల్వాల్ నరసింహులు, అల్వాల్ ఎల్లయ్య, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళా సంఘ సభ్యులు,ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దశదినకర్మలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ద్వైద రవీందర్

నార్కట్ పల్లి, ఫిబ్రవరి 3 ( ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని నెమ్మని గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ కర్నాటి వెంకన్న గౌడ్ తండ్రి అంజయ్య గౌడ్ దశదినకర్మ లో తెలంగాణ వార్త కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ద్వైద రవీందర్ పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.



ఈ కార్యక్రమంలో అమ్మన బోలు సర్పంచ్ కొంపెల్లి సైదులు, బ్రాహ్మణ వెల్లంల సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య, అవురా వాణి సర్పంచ్ జక్కల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో విద్యార్థినుల ప్రాణాలు

**కాలుష్యం కోరల్లో కస్తూర్బా గాంధీ విద్యాలయం**

**విద్యాలయం పక్కనే కాలుష్యం వెదజల్లుతున్న డాంబర్ మిల్**

**పటించుకోని సంబంధిత అధికారులు, నాయకులు**

కొండమల్లేపల్లి,ఫిబ్రవరి 4, (ప్రజా జ్యోతి): మల్లేపల్లి మండలం పరిధిలోని కోలుముంతల్ పహాడ్ గ్రామపంచాయతీలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం సమీపంలో నడుస్తున్న డాంబర్ (బిటుమెన్) మిల్ నుంచి వెలువడుతున్న నల్ల పొగ విద్యార్థినుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.




పాఠశాలలో చదువుతున్న మొత్తం 297 మంది విద్యార్థినులు ఈ కాలుష్య ప్రభావానికి గురవుతున్నారని చెబుతున్నారు.స్థానిక సమాచారం ప్రకారం ఉదయం విద్యార్థినులు స్కూల్‌కు చేరుకునే సమయాల్లోనే మిల్ కార్యకలాపాలు ఎక్కువగా ఉండటంతో అసెంబ్లీ, మార్నింగ్ టిఫిన్ సమయాల్లో గాల్లో కాలుష్యం అధికమవుతోంది. దీంతో విద్యార్థినుల్లో దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, కళ్ల మంట, అలర్జీలు, తలనొప్పి వంటి సమస్యలు పెరుగుతున్నాయని తల్లిదండ్రులు అంటున్నారు.గ్రామ మాజీ సర్పంచ్ గతంలోనే ఈ మిల్ వల్ల వాయు కాలుష్యం పెరుగుతోందని అధికారులకు తెలియజేసినప్పటికీ యాజమాన్యం స్పందించలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**సర్పంచ్ వివరణ:**

ప్రస్తుత సర్పంచ్ రమావత్ సరస్వతి రవి నాయక్ మాట్లాడుతూ మిల్ యాజమాన్యానికి తక్షణమే నోటీసులు జారీ చేసి, పిల్లలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుని, త్వరలోనే యూనిట్‌ను ఆ ప్రాంతం నుంచి తొలగించే దిశగా నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

**కార్యదర్శి స్పందన:**

గ్రామపంచాయతీ కార్యదర్శి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ,మాకు ఇప్పటివరకు అధికారిక ఫిర్యాదు అందలేదు. ఫిర్యాదు అందిన వెంటనే సంబంధిత శాఖలతో సమన్వయం చేసి మిల్‌పై తగిన చర్యలు తీసుకుంటాం అని తెలిపారు.

**ప్రిన్సిపాల్ ఆందోళన:**

విద్యాలయ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఉదయం యాక్టివిటీ టైమ్, టిఫిన్ సమయం, అలాగే అసెంబ్లీ సమయంలో మిల్ నుంచి పొగ అధికంగా రావడం వల్ల విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పిల్లల ఆరోగ్యం దృష్ట్యా డాంబర్ మిల్‌ను అక్కడి నుంచి తరలించాలని కోరారు. గ్రామ ప్రజలు జిల్లా అధికారులు, అలాగే తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి వెంటనే తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

### శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యం
## నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు
– భద్రత ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర




**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 03. (ప్రజాజ్యోతి)** మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ (విత్డ్రాలు) చివరి రోజు సందర్భంగా, జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ చేపట్టిన పటిష్ట భద్రతా ఏర్పాట్లను ఆయన సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.నామినేషన్ ఉపసంహరణ ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా సాగేందుకు అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకున్నామని తెలిపారు. విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బంది ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అత్యంత అప్రమత్తంగా ఉండాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ప్రజలు మరియు అభ్యర్థులు ఎన్నికల నియమావళిని (మోడల్ కోడు ఆఫ్ కండక్ట్) తప్పనిసరిగా పాటించాలని కోరారు. ప్రజలు, అభ్యర్థులు ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని, శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలపై కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి టౌన్ ఎస్.హెచ్.ఓ నరహరి, రూరల్ ఇన్‌స్పెక్టర్ రామన్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్, ఎస్.ఐలు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలు మైనర్ డ్రైవింగ్‌పై పోలీసుల అవగాహన




**రాజంపేట ఫిబ్రవరి 3 (ప్రజాజ్యోతి)** రాజంపేట జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం మాదకద్రవ్యాల నివారణ, మైనర్ డ్రైవింగ్, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కామారెడ్డి జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు రాజంపేట సబ్ ఇన్‌స్పెక్టర్ ఎన్. రాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువుపై దృష్టి సారించాలని, సోషల్ మీడియా వేదికలైన ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌ను అప్రమత్తంగా వినియోగించాలని పోలీసులు సూచించారు. సైబర్ నేరాల బాధితులు టోల్‌ఫ్రీ నంబర్ 1930కు, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కు కాల్ చేయాలని తెలిపారు. పోలీస్ కళాబృందం ఇన్‌చార్జి హెడ్ కానిస్టేబుల్ రామంచ తిరుపతి, హెడ్ కానిస్టేబుల్ యు. శేషరావు, పీసీలు ప్రభాకర్, సాయిలు మాటలు––పాటల ద్వారా విద్యార్థుల్లో చైతన్యం కలిగించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పూర్ణచందర్ రావు, ఇన్‌చార్జి హెడ్‌మాస్టర్ స్వర్ణలత, ఉపాధ్యాయులు, షీటీం డబ్ల్యుపీసీ సౌజన్య, బ్లూకోట్ పీసీ రవీందర్ ప్రేమ్‌సింగ్ పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద గొర్రెల పంపిణీ
– జిల్లా అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి



**సధాశివనగర్ ఫిబ్రవరి 3 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలంలోని వజ్జపల్లి తండా మహిళా సంఘాలకు మంగళవారం ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద గొర్రెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ డి ఆర్ డి ఏ విజయలక్ష్మి మాట్లాడుతూ.. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా గొర్రెలు మేకల పెంపకం యూనిట్లను మహిళలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ పథకంలో వజ్జేపల్లి తండాకు చెందిన సేవాలాల్ మహిళా సంఘం సభ్యురాలు మాలోత్ నీలాకు గొర్రెలు, మేకల పెంపకం కొరకు ఒక్కో యూనిట్ రూపాయలు రెండు లక్షలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఫామ్ డిఆర్డిఏ సురేష్ కుమార్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు ఆర్థికశీగా అభివృద్ధి చెందానికి గొర్రెలు, మేకలు, నాటు కోళ్ల పెంపకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. వజ్జపల్లి తండా గ్రామ సర్పంచ్ సంధ్య విజయ్ కుమార్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో మహిళలు ప్రభుత్వ పథకాలు ఉపయోగించుకొని అభివృద్ధి చెందాలని మహిళలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు బాలంబాయ్, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ప్రసాద్, సీసీలు అంజాగౌడ్, ప్రతాప్, అంజయ్య, భూమయ్య, నరేందర్ రెడ్డి, అకౌంటెంట్ రమేష్ మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఒకసారి అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా..
– పదవ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి నీలం కళావతి రమేష్





**కామారెడ్డి టౌన్ ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి** ఒకసారి అవకాశం ఇయ్యండి అభివృద్ధి చేసి చూపిస్తా అని పదో వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం కళావతి రమేష్ అన్నారు. ప్రజా జ్యోతితో మంగళవారం మాట్లాడుతూ చదువుకున్న వ్యక్తురాలుగా 49 వార్డులలో పదవ వార్డును ఆదర్శవంతమైన, అభివృద్ధి చేసి చూపిస్తా అని అన్నారు. ప్రత్యేకించి 10వ వార్డులో పార్టీ ఆఫీసును ప్రారంభించి ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటాను అని తెలిపారు. అదేవిధంగా పదో వార్డుకు అత్యవసర సేవలు వినియోగించుకోవడానికి అంబులెన్సు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు, వార్డులో సిసి రోడ్లు గాని, డ్రైనేజీలు, ఏర్పాటు చేయడానికి తన వంతు సహకారం చేస్తానని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడంతో పాటు, ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు కావడంతో నిధులు మంజూరు చేయిస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి అయినా నన్ను గెలిపించి అధికార పార్టీలో ఉండడం వల్ల పనులు చేయించుకోవడానికి సులువ అవుతుందని, మీరు గెలిపిస్తారని నమ్మకంతో మీ ముందుకు వస్తున్నాను కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించి అధికార పార్టీకి అండగా ఉండాలని తెలిపారు.

# నేటి నుంచి శ్రీ ఖండేరాయు మహాదేవుని ఉత్సవాలు





– కోరిన కోరికలు తీర్చే భక్తుల కొంగుబంగారం
– ఒకే ప్రాణవట్టముకు రెండు లింగాలు
– ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు
– భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు

**సదాశివనగర్ ఫిబ్రవరి 3 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం ఉత్తునూర్ గ్రామంలోని శ్రీ ఖండేరాయ మహాదేవుని ఆలయంలో నేటి నుంచి 23వ వార్షికోత్సవ ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలకు పరిసర గ్రామాలతో పాటు జిల్లావ్యాప్తంగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తారు. ఈ ఆలయ ప్రత్యేకత ఏమిటంటే ఒకే ప్రాణవట్టంపై రెండు లింగాలు దర్శనమివ్వడం. ఇది చాలా అరుదైన విశిష్టతగా భావిస్తారు. ఈ ద్విలింగ స్వరూప దర్శనం చేస్తే కోరిన కోరికలు తప్పకుండా నెరవేరుతాయనే అపార నమ్మకం భక్తుల్లో ఉంది. అందుకే శ్రీ ఖండేరాయ మహాదేవుడు భక్తులకు “కొంగుబంగారం”గా విఖ్యాతి గాంచాడు. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ అభిషేకాలు, అర్చనలు, రుద్రాభిషేకం, ప్రత్యేక అలంకరణలు, దీపారాధన, మహాప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 6న శ్రీ ఖిడేరాయ మహాదేవుని – మాండాలమ్మ కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. ఉత్సవాల చివరి రోజున అగ్నిగుండాలు అత్యంత వైభవంగా జరగనుంది. భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు ముందస్తుగా విస్తృత ఏర్పాట్లు చేశారు. తాగునీటి సౌకర్యం, పారిశుధ్యం, వాహనాల పార్కింగ్, క్యూలైన్లు, ప్రసాద పంపిణీ ఏర్పాట్లు పూర్తయ్యాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వాలంటీర్లు నిరంతరం సేవలందిస్తున్నారు. ఈ ఉత్సవాల సందర్భంగా గ్రామం మొత్తం భక్తి శ్రద్ధలతో కళకళలాడుతోంది. ఆలయం వద్ద వేద మంత్రోచ్ఛారణలు, భజనలు, హరహర మహాదేవ నామస్మరణలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. శ్రీ ఖండేరాయ మహాదేవుని దర్శించుకుంటే సుఖశాంతులు, కుటుంబ శ్రేయస్సు, పంటలు బాగా పండుతాయనే విశ్వాసంతో భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై, క్రమశిక్షణ పాటిస్తూ సహకరించాలని కోరారు.

# ఇస్రోజీవాడిలో రైతు నేస్తం కార్యక్రమం విజయవంతం




**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి** రైతు వేదికలో వ్యవసాయ శాఖ విస్తృత అవగాహన సదస్సు ఇస్రోజీవాడి గ్రామంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమం ఘన విజయం సాధించింది. ఈ కార్యక్రమం ఉదయం 10.00 గంటల నుంచి 11.00 గంటల వరకు రైతు వేదిక ప్రాంగణంలో కొనసాగింది. ఈ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ ఏఈఓ దేవేంద్ర ముఖ్య అతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు శాస్త్రీయ పద్ధతులతో వ్యవసాయం చేయడం ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా ఎరువులు, పురుగుమందుల సరైన వినియోగంపై రైతులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా నిపుణులచే రైతులకు ఉపయోగపడే అనేక ముఖ్య అంశాలపై విస్తృత అవగాహన కల్పించారు. యూరియాను అవసరమైన మోతాదులో, సరైన సమయంలో మాత్రమే వినియోగించుకోవడం ద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. అలాగే సహజ వ్యవసాయ సూత్రాలతో సమగ్ర వ్యవసాయం చేయడం వల్ల దీర్ఘకాలికంగా భూమి సారాన్ని పెంచుకోవచ్చని తెలిపారు. యాసంగి వరి పంటలో వచ్చే పురుగులు, తెగుళ్లను గుర్తించి, ముందస్తు నివారణ చర్యలు చేపట్టాల్సిన అవసరాన్ని నిపుణులు వివరించారు. రసాయన ఎరువులపై ఆధారపడకుండా నానో ఎరువుల వినియోగం ద్వారా స్థిరమైన వ్యవసాయం సాధ్యమవుతుందని తెలిపారు. అలాగే రైతు రిజిస్ట్రీ వివరాలపై రైతులకు పూర్తి సమాచారం అందించారు. రైతుల పేర్లు, భూమి వివరాలు సరిగ్గా నమోదు చేసుకోవడం ద్వారా ప్రభుత్వ పథకాల లబ్ధి సకాలంలో అందుతుందని అధికారులు వివరించారు. కార్యక్రమం చివర్లో రైతులతో నిపుణుల మధ్య పరస్పర చర్చ నిర్వహించారు. ఈ చర్చలో రైతులు తమ సమస్యలు, సందేహాలను వ్యక్తపరచగా, నిపుణులు వాటికి తగిన పరిష్కారాలు సూచించారు. రైతుల అభిప్రాయాలను సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని పాల్గొన్న రైతులు తెలిపారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని వారు కోరారు. గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు బీఫామ్ అందజేత

**కామారెడ్డి టౌన్ ఫిబ్రవరి 3 ప్రజాజ్యోతి** కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల పోరులో కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని ముమ్మరం చేసింది. మంగళవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ బీఫాంలో అందజేశారుఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికే ప్రాధాన్యతనిచ్చామని పేర్కొన్నారు. అభ్యర్థులందరూ విభేదాలను పక్కన పెట్టి, ఒకే తాటిపైకి వచ్చి సమిష్టి కృషితో మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకోవాలి. ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ విజయం దిశగా అడుగులు వేయాలి” అని ఆయన పిలుపునిచ్చారు.వార్డుల వారీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల జాబితా 1, వ వార్డ్ గడ్డమీది రాని మహేష్, 2, వ వార్డ్ ధరావత్ మోతిలాల్,3, వ వార్డ్ మసూద్ అలీ,4, వ వార్డ్ షేక్ జావిద్,5, వ వార్డ్ తహసీన్ ఉన్నిసా ( లడ్డు) .6,వ వార్డ్ నీట్టు గంగాధర్ 7,వ వార్డ్ నర్సోల్ల శిరీష మహేష్,8,వ వార్డ్ గంప ప్రసాద్, 9, వ వార్డ్ వనిత ఉర్దొండ రవి,10,వ వార్డ్ నీలం కళావతి రమేష్,11,వ వార్డ్ బండారి లావణ్య రాజిరెడ్డి, 12,వ వార్డ్ ధర్పల్లి రజిత మధు, 13,వ వార్డ్ కొత్తపల్లి లలిత చిట్టి ,14, వ వార్డ్ రామ్ శెట్టి ఆర్షిత భూపతి, 15,వ వార్డ్ వనిత సూరోజ్ రామ్మోహన్, 16,వ వార్డ్ చాట దీక్షిత వంశీ 17,వ వార్డ్ ఆకుల కృష్ణ వివేక్ ,18,వ వార్డ్ పుట్నాల శ్రీనివాస్ ,19, గుడుగుల సవిత శ్రీనివాస్ ,20,వ వార్డ్ కళ్లెం సావిత్రి సత్యం, 21,వ వార్డ్ తాటి లావణ్య ప్రసాద్ 22,వ వార్డ్ ఆఫీసు సుల్తానా సిద్ధిక్ ,23,వ వార్డ్ సుల్తానా బేగం యూనిస్,24,వ వార్డ్ మహమ్మద్ అబ్దుల్ వాజిద్,25,వ వార్డ్ పద్మ రామ్ కుమార్ గౌడ్ 26, వ వార్డ్ పోదర్ల రాజు, 27,వ వార్డ్ ముదాం ప్రముఖ నవీన్,28,వ వార్డ్ మహమ్మద్ జమీరుద్దీన్, 29,వ వార్డ్ మహమ్మద్ అంజద్ ,30,వ వార్డ్ సహిం ఫాతిమా మజీద్,31,వ వార్డ్ పాక జ్ఞానేశ్వరి రవి ప్రసాద్ 32, వ వార్డ్ అఖిల గ్యార సాయిలు,33,వ వార్డ్ ముప్పారప్పా ఆనంద్, 34, వ వార్డ్ మమత చంద్రశేఖర్ 35,వ వార్డ్ నెట్టు వినోద వెంకట్రావు,36,వ వార్డ్ పంపరి శ్రీనివాస్,37,వ వార్డ్ నీట్టు కృష్ణ మోహన్ రావు 38,వ వార్డ్ రంగ మాధవి రమేష్ గౌడ్, 39,వ వార్డ్ జూలూరి సుధాకర్,40,వవార్డ్ జమాల్పురి కైరిక సుభాషిని సుధాకర్, 41,వ వార్డ్ కాళ్ల రాజమణి గణేష్ 42,వ వార్డ్ కుబ్ర ఫాతిమా అతీక్ ,43,వ వార్డ్ సోమన్న గారి రాజు. 44,వ వార్డ్ పార్శి సరిత ధనుంజయ్, 45,వ వార్డ్ ఆకుల అభిమన్యు,46,వ వార్డ్ కోయల్కర్ కన్నయ్య, 47,వ వార్డ్ మెట్టు స్నేహ రాజ్ కిషోర్ 48,వ వార్డ్ ఫెరోస్ సుల్తానా అన్వర్,49,వ వార్డ్ మహమ్మద్ ఇసాక్ షేరు బీఫామ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో టిపీసీసీ జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, టీ పీసీసీ జనరల్ సెక్రెటరీ ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షులు కైలా శ్రీనివాసరావు, కామారెడ్డి పట్టణ అధ్యక్షులు పండ్లరాజు మరియు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### పంచాయతీ భవనానికి గ్రామస్థులకు
## ఆమోదయోగ్యమైన స్థలాన్ని కేటాయిస్తాం
– ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థ సింహారెడ్డి



**నాగిరెడ్డిపేట్, ఫిబ్రవరి03 (ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట మండలం అక్కంపల్లి గ్రామంలో నూతన పంచాయతి భవన నిర్మాణానికి గ్రామస్థులందరికి ఆమోదయోగ్యమైన స్థలాన్ని కేటాయిస్తామని ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి అన్నారు. ఇటీవలే అక్కంపల్లి గ్రామా శివారులోని 95/1 సర్వే నంబర్ లో అక్కంపల్లి గ్రామస్థులు నూతన పంచాయితీ భవనం కొరకు స్థలాన్ని కేటాయించాలని,కిచ్చన్నపేట్ గ్రామస్థులు తమ ఆదీనంలో ఉన్న స్థలాలకు పట్టాలివ్వాలని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టడంతో,మంగళవారం ఆర్డీవో అక్కంపల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామా శివారులోని 95/1 సర్వే నెంబర్ లో స్థలాన్ని పరిశీలించి ఇరు గ్రామల ప్రజలతో మాట్లాడారు. ఈ స్థలంతో పాటు మరొక స్థలాన్ని పరిశీలించి ఇరుగ్రామాల సర్పంచులతో మాట్లాడారు. ఇరు గ్రామస్థులకు ఆమోదయోగ్యమైన స్థలాన్నిగ్రామా పంచాయితీ భవన నిర్మాణానికి కేటాయించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఆర్డీవో వెంట ఇంచార్జి తహసీల్దార్ రాజేశ్వర్,ఇంచార్జి ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, ఆర్ఐ మహమ్మద్,తాండూర్ గ్రామా సర్పంచ్ యాదాగౌడ్ అక్కంపల్లి గ్రామా సర్పంచ్ వెంకాగౌడ్,ఉపసర్పంచ్ శ్రీనివాస్, గ్రామస్తులు విఠల్ గౌడ్,అంజయ్య తదితరులు ఉన్నారు.

### ప్రభుత్వ దవాఖానల్లో
## ప్రసవాల సంఖ్యా పెంచాలి
– డిప్యూటీ డిఎంహెచ్ఓ నర్సింగ్ చౌవాన్



**నాగిరెడ్డిపేట్, ఫిబ్రవరి03 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ నర్సింగ్ చౌవాన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి ఏఎన్ఎం,ఆశాలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది సమయపాలన పాటించాలని, ప్రజలకు నాణ్యమైన సత్వర సేవలు అందించాలని ఆదేశించారు. రోగులకు వైద్య సేవలు మరింత మెరుగ్గా పరచాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్యా పెంచాలని ,వంద శాంతం నార్మల్ డెలివరీలు చేయాలన్నారు. గర్భిణీలకు అవగాహన కల్పించి,అవసరమైన ఐరన్,కాల్షియం టాబ్లెట్లు సమయానికి అందించాలన్నారు. హై రిస్క్ ప్రెగ్నెన్సీ ఉన్న గర్భిణీలను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. 30 సంవత్సరాల పైబడి వయస్సు ఉన్న ప్రతి ఒక్కరికి బిపి,షుగర్ టెస్టులు చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సృజన్ కుమార్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యమే గ్రామ అభివృద్ధికి పునాది




**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 3** బీబీపేట మండల కేంద్రంలో పారిశుధ్యం పరిశీలించిన గ్రామ సర్పంచ్మరియు ఉప సర్పంచ్ అధికారులు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎదుల్ల సాత్విక సాయి మాట్లాడుతూ గ్రామ స్వచ్ఛతలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం తప్పనిసరి అని వారు సూచించారు. ఇళ్లలోని చెత్తను రోడ్లపై, డ్రైనేజీల్లో వేయడం వల్ల మురుగు నీరు నిలిచి అంటువ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. చెత్తను తడి––పొడి విధానంలో వేరు చేసి పంచాయతీ వాహనాలకు అందించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యతగా పేర్కొన్నారు. ప్రభుత్వం ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రానంత వరకు మార్పు సాధ్యం కాదన్నారు. గ్రామం పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, దోమల నివారణ, ప్లాస్టిక్ రహిత గ్రామం ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని తెలిపారు. సమిష్టి కృషితోనే గ్రామాలు రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తాయని వారు స్పష్టం చేశారు. అనంతరం ఇందిర ఇళ్లను పరిశీలించి తొందరగా ప్రభుత్వం చూపించిన కొలతలు ప్రకారం నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. మరియు కస్తూర్బా పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించి పిల్లలకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలని ఎలాంటి ఒడిదుడుకులు ఉన్న సహించబోము అని మధ్యాహ్న భోజన యాజమాన్యం కు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ ఎదుల్ల సాత్విక సాయి, ఉప సర్పంచ్ చందుపట్ల ప్రశాంత్, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎం పీ ఓ అబ్బాగౌడ్, సెక్రెటరీ రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు 'లైట్'.. ప్రమాదాలకు 'రెడ్ కార్పెట్'.!



నర్సాపూర్ జనవరి 03 (ప్రజాజ్యోతి) నర్సాపూర్ పట్టణ కేంద్రంలో ట్రాఫిక్ క్రమశిక్షణ కరువైంది. మంగళవారం పట్టణంలోని ప్రధాన కూడలి వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ వెలుగుతున్నా, కొందరు వాహనదారుల తీరు మాత్రం మారడం లేదు. ప్రభుత్వం లక్షలు ఖర్చు చేసి ట్రాఫిక్ నియంత్రణ కోసం సిగ్నల్స్ ఏర్పాటు చేస్తే, వాటిని కనీసం పట్టించుకోకుండా, నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు. సిగ్నల్ పడినా ఆగకుండా వెళ్తున్న వాహనాలు, అడ్డదిడ్డంగా రోడ్డు దాటుతున్న పాదచారులతో జంక్షన్ కాస్తా గందరగోళంగా మారింది. రెడ్ సిగ్నల్ ఉన్నా లెక్కచేయకుండా దూసుకెళ్తున్న బైకర్లు, ఆటోలు. వాహనదారులు నిబంధనలు పాటించకపోవడంతో రోడ్డు దాటాలంటేనే పాదచారులు జంకుతున్నారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, జరిమానాలు విధించాలని స్థానికులు కోరుతున్నారు. ముఖ్యంగా రద్దీ సమయాల్లో ట్రాఫిక్ పోలీసుల పర్యవేక్షణ పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందనీ స్థానిక ప్రత్యక్షులు కోరారు.

## దురలవాట్లకు దూరంగా ఉంటేనే సంపూర్ణ ఆరోగ్యం

### అవగాహన కల్పించిన వైద్యులు, న్యాయ నిపుణులు




నర్సాపూర్, ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి) ప్రజలు దురలవాట్లకు దూరంగా ఉండి ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని నర్సాపూర్ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పావని, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ డి. శ్రీధర్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేటి యువత పొగాకు, పాన్ మసాలా, మాదకద్రవ్యాలకు బానిసై ప్రాణాంతక క్యాన్సర్ బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించకుండా పోషకాహారం, ఆకుకూరలు, పండ్లు తీసుకోవాలని సూచించారు. శారీరక వ్యాయామం, యోగాను నిత్యకృత్యం చేసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చన్నారు. ఆర్ఎన్ఓ డాక్టర్ రాజేష్, లీగల్ సర్వీస్ న్యాయవాదులు స్వరూప రాణి, మధుశ్రీ తదితరులు పాల్గొని క్యాన్సర్ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు సరళ కుమారి, కవిత, ట్రైనీ డాక్టర్లు, లీగల్ సర్వీస్ సిబ్బంది ఆంజనేయులు, అరుణ, శ్రీనివాస్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## కమలం పువ్వు గుర్తుకు ఓటేసి బీజేపీ అభ్యర్థులను గెలిపించండి

### - ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి

### - జిన్నారం మున్సిపాలిటీలో రోడ్ షో నిర్వహించిన నాయకులు





ప్రజాజ్యోతి/పటాన్ చెరు జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికలలో బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు పిలుపునిచ్చారు. మంగళవారం రోజు ఎమ్మెల్సీ అంజిరెడ్డి బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి తో కలిసి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో ఆయన పర్యటించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాలు పరిపాలించిన బిఆర్ఎస్ పార్టీ అన్ని కుంభకోణాలేనని ఆ పార్టీకి ఓటు వేస్తే ఒరిగేదేమీ లేదని అన్నారు .గత రెండు సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎటువంటి వాగ్దానాలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తూనే ఉన్నదని ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు బుద్ధి చెప్పాలంటే బిజెపి పార్టీ కి ఓటు వేసి అభ్యర్థులను గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో జగన్ రెడ్డి. ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భార్యల స్థానంలో భర్తలు

### - తిప్పారం పంచాయతీలో నిబంధనలకు తూట్లు



కొండపాక ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి):- మహిళా ప్రజాప్రతినిధుల ముసుగులో భర్తలు పెత్తనం చలాయిస్తున్న ఘటన కుక్కునూరుపల్లి మండల పరిధిలోని తిప్పారం గ్రామ పంచాయతీలో వెలుగుచూసింది. మంగళవారం ఎంపీడీవో సమక్షంలో నిర్వహించిన గ్రామ పంచాయతీ పాలకవర్గ సమావేశంలో చట్టానికే తూట్లు పడ్డాయి. 2వ వార్డు సభ్యురాలు ముద్దాపురం భారతికి బదులుగా ఆమె భర్త రామస్వామి, 3వ వార్డు సభ్యురాలు కోరే రాజమణి స్థానంలో ఆమె భర్త మల్లేశం సమావేశానికి హాజరై చర్చల్లో పాల్గొన్నారు. సీసీ రోడ్ల మరమ్మతులు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు వంటి కీలక అంశాలపై భర్తలే నిర్ణయాలు తీసుకోవడం గ్రామస్తుల్లో తీవ్ర అసంతృప్తికి దారితీసింది. ఎంపీడీవో సమక్షంలోనే అనధికార వ్యక్తులు సమావేశంలో పాల్గొనడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇది 'ప్రోక్సీ పాలనకు' నిదర్శనమని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఇటువంటి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## గ్రామంలోని విద్యుత్ సమస్యలను పరిష్కరించండి

### - విద్యుత్ అధికారుల ప్రజా బాటలో గ్రామ సర్పంచ్




సిద్దిపేటఅర్బన్, ఫిబ్రవరి 3(ప్రజాజ్యోతి):- గ్రామంలోని విద్యుత్ సమస్యలను విద్యుత్ అధికారులు త్వరగా పరిష్కరించాలని మిట్టపల్లి గ్రామ సర్పంచ్ చింతల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామంలో విద్యుత్ అధికారులు ప్రజాబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామం లో నెలకొన్న విద్యుత్ సమస్యలు, పలుచోట్ల అవసరమైన నూతన స్తంబాలు, ట్రాన్స్ ఫార్మర్ లను ఏర్పాటు చేయాలనీ విద్యుత్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను తీర్చాలని, నూతన ట్రాన్స్ఫార్మర్లను స్తంభాలను కేబుల్ వైర్లను త్వరగా ఏర్పాటు చేసి సమస్యలను తీర్చాలని కోరినట్లు తెలిపారు. విద్యుత్ సమస్యలతో పలు ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. విన్నవించిన సమస్యలను విద్యుత్ అధికారులు పరిశీలించి త్వరితగతిన పూర్తి చేసేందుకు సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ డి ఈ శ్రీనివాస్, ఏ ఈ శ్రీధర్ రెడ్డి, ఉప సర్పంచ్ దారం వాణి కిషన్ వార్డ్ మెంబర్లు విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి జాతరకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

### - ఏఐఎంఐఎం పార్టీ మండల అధ్యక్షులు షేక్ రబ్బానీ



జహీరాబాద్, ఫిబ్రవరి 03( ప్రజా జ్యోతి న్యూస్) మహాశివరాత్రి జాతర కోసం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేయాలని ఝరాసంగం మండల ఏఐఎంఐఎం పార్టీ అధ్యక్షులు షేక్ రబ్బానీ అన్నారు. ఈ నెల 15, 16, 17వ తేదీల్లో శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవ స్థానంలో నిర్వహించనున్న మహాశివరాత్రి జాతర ఏర్పాట్లపై ఝరాసంగం మండల ఏఐఎంఐఎం పార్టీ అధ్యక్షులు షేక్ రబ్బానీ మాట్లాడుతూ ఉత్సవాలను ఎలాంటి ఇబ్బంది లేకుండా నిర్వహించేందుకు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఏర్పాట్లు పకడ్బందీగా. మహా శివరాత్రి జాతరను పండుగగా భావించి భక్తులు సులభంగా, వేగంగా దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేయాలన్నారు. శివ స్వాములకు సులభ దర్శనం జరిగే విధంగా చూడాలని, దర్శన సమయం కూడా అరగంట అదనంగా పెంచాలన్నారు. పుర ప్రముఖులకు గతంలో మాదిరి అందజేసి సులభ దర్శనం చేసుకునే లా ఏర్పాట్లు చేయాలాని. ప్రస్తుతం భక్తుల కోసం రెండు క్యూలైన్‌ల సిస్టం ఉన్న దృష్ట్యా వీఐపీల కోసం మూడో క్యూలైన్ శివరాత్రి లోగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఆలయ ప్రాంగణం వద్ద భక్తులకు తాగునీరు, కుర్చీలు, పందిల్ల సౌకర్యం కల్పించాలని. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంతో భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్న దృష్ట్యా భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగ కుండా ప్రత్యేక బస్సుల సంఖ్యను పెంచాలన్నారు. బస్టాండ్ లో మూత్రశాలలు, తాగునీరుకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని. కంట్రోల్ రూమ్‌ల వద్ద ప్రజా సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసి మైకు ద్వారా భక్తులకు తెలియజేసే సౌకర్యం కల్పించాలన్నారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు శాశ్వత సీసీ కెమెరాలను పెట్టాలన్నారు. జాతర విజయవంతం చేసేందుకు సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు సూక్ష్మస్థాయి ప్రణాళికలు రూపొందించాలన్నారు. జాతరలో ఆధ్యాత్మి కత, భక్తిభావం ఉట్టిపడేలా భక్తులు మెచ్చేలా ఏర్పాట్లు ఉండాలన్నారు. మహా శివరాత్రి జాతరకు వచ్చేభక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి తగిన ఏర్పాట్లు చేయాలని. భక్తులు స్వామి వారి దర్శనాన్ని వేగంగా, సౌకర్యంగా చేసుకునేలా ఏర్పాట్లు ముమ్మరంగా చేయాలని కోరారు. మహా శివరాత్రి జాతర సందర్భంగా యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసి జాతర సందర్భంగా ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా వలంటీర్‌లను ఏర్పాటు చేయాలని. అగ్ని మాపక అధికారులు ఆలయ సిబ్బందికి అగ్ని మాపక పరికరాలు వాడే విధానంపై ముందస్తు అవగాహన కల్పించాలని తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్య కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. మూడు రోజులు తాగునీటి సదుపాయాలు ఏర్పాటు చేయాలని నీటి సరఫరా. అంత రాయం లేకుండా విద్యుత్తు సరఫరా నిరంతరం వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని మెరుగైన పారిశుద్ధ్యం పనులు చేపట్టాలని. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా తగిన భద్రతా చర్యలు ఏర్పాటు చేయాలని అన్నారు. అమృత గుండం దగ్గర కర్ణాటక మహారాష్ట్ర తెలంగాణ నుంచి దర్శనానికి వచ్చిన భక్తులను స్నానాలు చేసి బట్టలు మార్చుకోవడానికి ప్రత్యేక గదులను ఏర్పాటు చేయాలన్నారు.

## మాట నిలబెట్టుకున్న సర్పంచ్ మధుసూదన్ రెడ్డి

### - హామీల అమలులోనూ అదే నిబద్ధత - ఆడపిల్లకు 5116 రూ.. అందజేత - సర్పంచ్ సి హెచ్ మధుసూదన్ రెడ్డి



కొల్చారం( ప్రజాజ్యోతి) పిబ్రవరి 03: ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడం గెలుపొందాక వాటిని పట్టించుకోక పోవడం చూస్తుంటాం. కానీ మంగళవారం ఇందిరమ్మ రాజ్యం ప్రజాపాలనలో భాగంగా గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఇచ్చిన హామీని కొల్చారం మండలం చిన్న ఘనాపూర్ గ్రామా సర్పంచ్ చందాపురం మధుసూదన్ రెడ్డి మాట నిలబెట్టుకున్నారు. సర్పంచ్ గా తనను గెలిపిస్తే చిన్న ఘణపురు గ్రామంలో ఎవరైనా ఆడపిల్ల పుడితే మీ ఇంటి మహాలక్ష్మి కి మా ఇంటీ చిరు కానుకగా 5116 రూపాయలు స్వంత డబ్బులు ఇస్తానని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం పకారం చాకలి జోతి శీనివాస్ దంపతులకు ఆడపిల్ల పుట్టినందుకు మంగళవారం గ్రామస్థుల సమక్షంలో జ్యోతి శ్రీనివాస్ దంపతులకు 5116 నగదు అందజేశారు. చిన్న ఘన్ పూర్ సర్పంచ్ చందాపురం మధుసూదన్ రెడ్డి ఇచ్చిన హామీల అమలు ఆచరణ రూపం దాలుస్తోంది. సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన నేలలోనే తన మేనిపెస్టోలో ఆడపిల్ల పుడితే 5116 /- రూపాయలు ఇస్తానని ఇచ్చిన హామీని అమలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు ప్రభాకర్ రెడ్డి, లక్ష్మి పతి, మంద నాగయ్య, నర్సిములు తదితరులు ఉన్నారు.

## ఇంటర్ ప్రాక్టికల్స్ ప్రశాంతంగా జరగాలి

### - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్







కొల్చారం (ప్రజాజ్యోతి) పిబ్రవరి 03: ఇంటర్ ప్రాక్టికల్స్ ప్రశాంతంగా జరగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఇంటర్ విద్యాధికారులకు సూచించారు. మంగళవారం కూల్చారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ ప్రాక్టికల్స్ను పరిశీలించారు. ల్యాబ్ రూముల్ని, ల్యాబ్ మెటీరియల్ పరిశీలించి, ప్రాక్టికల్స్ ఏవిధంగా జరుగుతున్నాయని విద్యార్థులను ఆరా తీశారు. విద్యార్థుల రికార్డులను,సీసీ కెమెరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడు తూ ఇంటర్ విద్యార్థులు ప్రాక్టికల్స్ ని ప్రశాంతంగా చేసుకొని, ఆర్ట్స్ గ్రూప్ విద్యార్థులు స్పెషల్ క్లాసులు అటెండ్ కావాల న్నారు. ఈ నెల 10 వ తేదీ వరకు జరగనున్న ప్రాక్టికల్స్ ని ప్రశాంతంగా జరగాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ విద్యాధికారి మాధవి, చీఫ్ సూపర్డెంట్ నవీన్, కళాశాల అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం కప్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారునికి సన్మానం



బెజ్జంకి ఫిబ్రవరి 03(ప్రజాజ్యోతి): మండల కేంద్రంలో ఇటీవల నిర్వహించిన సీఎం కప్ పోటీల్లో లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన తాటిచెట్టు మారుతి ప్రసాద్ అథ్లెటిక్స్ పోటీలు లాంగ్ జంప్, 100, 200 మీటర్ల పరుగు పందెంలో ఉత్తమ ప్రతిభ కనబర్చి, మూడు విభాగాల్లో ప్రథమ బహుమతులు గెలుచుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామసర్పంచ్ ముక్కిస కవితరత్నాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మారుతి ప్రసాద్ కు శుభాకాంక్షలు తెలిపి, అభినందిస్తూ, సన్మానించడం జరిగింది. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంనుండి మండలస్థాయిలో మూడు మొదటి బహుమతులు గెలుచుకోవడం సంతోషకరమని, రానున్న రోజుల్లో జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయికి ఎదిగి, మరెన్నో బహుమతులు సాధించాలని, గ్రామానికి గుర్తింపు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గంగాధర హరీష్, వార్డుసభ్యులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, బోనగిరి తిరుమల, ముక్కిస శ్రీనివాస్ రెడ్డి, చిలువేరు రాజిరెడ్డి, చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, బోనగిరి శంకర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### పదవ తరగతి విద్యార్థులు ఎలాంటి

## భయం లేకుండా ఒక ప్రణాళికతో చదువుకోవాలి



గజ్వేల్ పిబ్రవరి 03 (ప్రజా జ్యోతి): సాక్షి పత్రిక ఆధ్వర్యంలో నిపుణుల చేత తయారు చేయబడిన పదోవ తరగతి మోడల్ పేపర్స్ బుక్ లేట్ ను తిమ్మాపూర్ జెడ్ పి హెచ్ ఎస్ హైస్కూల్లో పదో తరగతి విద్యార్థులకు స్థానిక సర్పంచ్ పోసాన్ పల్లి రాజు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా పోసానిపల్లి రాజు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా ఒక ప్రణాళికతోటి చదువుకోవాలని సూచించారు. సాక్షి దినపత్రిక ద్వారా అందించిన మోడల్ పేపర్స్ ను విద్యార్థులందరూ ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ సమయంలో సాక్షి దినపత్రిక అందించిన బుక్ లేట్ ను విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ,సాక్షి దినపత్రిక సర్కులేషన్ నియోజకవర్గ ఇన్చార్జి చిన్న రాజు, కిషన్ టి పాలన అధికారి శివకుమార్ మాజీ సర్పంచ్ శ్రీశైలం విద్యా కమిటీ అధ్యక్షులు కొంతం కృష్ణంరాజు విద్యా కమిటీ కోశాధికారి కొంతం కిష్టయ్య కల్చరర్, స్పోర్ట్స్ కమిటీ సభ్యులు బచ్చలి దినేష్ వీరభద్రుని కుమార్ బోన్ల కనకయ్య రాసముల్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### మల్లికార్జున స్వామి దేవాలయ

## ఏఈఓ గంగా శ్రీనివాస్‌కు ఘనంగా సన్మానం



కొమురవెల్లి, ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి):- కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో ఏఈఓగా విధులు నిర్వహిస్తున్న గంగా శ్రీనివాస్ బదిలీపై బాసర జ్ఞాన సరస్వతి దేవస్థానానికి నియమితులైన సందర్భంగా ఆలయ అధికారుల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దేవస్థాన కార్యనిర్వాహణాధికారి, డిప్యూటీ కమిషనర్ టంకాశాల వెంకటేష్ బదిలీపై వెళ్లుతున్న ఏఈఓ గంగా శ్రీనివాస్‌కు శాలువాతో సత్కరించారు. అనంతరం ఈవో మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో బదిలీలు సర్వసాధారణమైన విషయమని, దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు ఆయన మాతృ సంస్థ అయిన బాసర జ్ఞాన సరస్వతి దేవస్థానానికి బదిలీ కావడంతో విధుల నుంచి రిలీవ్ చేయడం జరిగిందని తెలిపారు. 2019 సంవత్సరం నుంచి మల్లికార్జున స్వామి దేవాలయంలో ఏఈఓగా గంగా శ్రీనివాస్ విధులు నిర్వహిస్తూ దేవాలయ పరిపాలనలో కీలక పాత్ర పోషించారని ఈఈవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, పర్యవేక్షకులు నీల చంద్రశేఖర్, జూనియర్ అసిస్టెంట్ శంకర్, మధుకర్, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాస్, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ

### - మున్సిపల్ బరిలో 105 మంది అభ్యర్థులు

### - ముమ్మరం కానున్న ఎన్నికల ప్రచారం



దుబ్బాక ప్రతినిధి , ఫిబ్రవరి 03( ప్రజా జ్యోతి): దుబ్బాక మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ఉప సంహరణ ప్రక్రియ మంగళవారం ముగిసింది. మున్సిపల్ ఎన్నికల బరిలో స్క్రూటినీ అనంతరం 127 మంది అభ్యర్థులు ఉండగా వారిలో 22 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నట్లు ఎన్నికల సహాయ అధికారి రమేశ్ కుమార్ తెలిపారు. కాగా 105 మంది అభ్యర్థులు 20 వార్డుల్లో ఆయా పార్టీల గుర్తులతో ఎన్నికల బరిలో నిలువనున్నారని, వీరిలో స్వతంత్రులకు గుర్తులు కేటాయించడం జరుగుతుందన్నారు. నామినేషన్ ఉపసంహరించుకున్న వారిలో బి.ఆర్.ఎస్. తరుపున 6, బిజెపి తరుపున 4, కాంగ్రెస్ తరుపున 6, ం స్వతంత్రులు 5 మంది ఉన్నారు. అసలే దుబ్బాక రాజకీయం ఎప్పుడు ఎలా ఉంటుందో ఎవరి ఊహకు అందని పక్షంలో నామినేషన్ల ఉపసంహరణ పూర్తి కావడంతో రాజకీయం మరింతగా వేడెక్కనుంది. అయితే ఆయా పార్టీలు నేటి నుండి ప్రచారం ముమ్మరం చేస్తుండడంతో ఆశావాహులు ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారనే చెప్పవచ్చు.

## మాస కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే టీఆర్ఆర్ దంపతులు



**పరిగి, ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో పరిగి పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించిన మాస కల్యాణ మహోత్సవంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి వారి సతీమణి ఉమా రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే టీఆర్ఆర్ దంపతులకు ఆశీర్వచనాలు అందించారు. స్వామివారి ఆశీస్సులు పరిగి నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

## విద్యుత్ షాక్‌తో ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతి..!



**యాలాల్ ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి :** విద్యుత్ షాక్‌తో ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతి చెందిన ఈసంఘటన మంగళవారం యాలాల మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కోకట్ గ్రామానికి చెందిన మహమూద్ హింధీ ఉపాధ్యాయునిగా జెడ్పీహెచ్ఎస్ రాస్నం పాఠశాలలో పనిచేస్తున్నారు. కోకట్ గ్రామంలోని తన నివాసంలో పిండి గిర్నికి సంబంధించిన విద్యుత్ వైర్లను సరిచేస్తుండగా ప్రమాద వశాత్తు షాక్‌కు గురయ్యారు. గమనించిన కుటుంభీకులు చికిత్స నిమిత్తం తాండూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మహమూద్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మహమూద్ మృతితో ఇంట్లో విషాదం నెలకొంది. ప్రభుత్వ ఉపాధ్యాయుడు మహమూద్ మృతి పట్ల పీఆర్టీయూ నేతలు సంతాపం తెలిపారు. పీఆర్టీయూ యాలాల మండల అధ్యక్షులు సి.కృష్ణారెడ్డి, కార్యదర్శి రాములులు కుటుంబానికి సానుభూతి తెలిపారు. మహమూద్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## కంటోన్మెంట్ బోర్డు విలీనంపై రేణుకా చౌదరితో ఎమ్మెల్యే శ్రీగణేష్ భేటీ



**బోయిన్‌పల్లి, ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి) :** కంటోన్మెంట్ బోర్డు విలీనం అంశంపై కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మంగళవారం కేంద్ర మాజీ మంత్రి, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరితో భేటీ అయ్యారు. బంజారా హిల్స్‌లోని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే, కంటోన్మెంట్ ప్రజల తరఫున బోర్డు విలీనంపై చేపట్టిన ఉద్యమానికి లభించిన విస్తృత స్పందనను ఆమెకు వివరించారు. కేంద్ర ప్రభుత్వం గత ఆరు సంవత్సరాలుగా కంటోన్మెంట్ బోర్డుకు ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్ వ్యవస్థను కొనసాగించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆవేదన వ్యక్తం చేశారు. జిహెచ్ఎంసి పరిధిలోని అభివృద్ధితో పోలిస్తే కంటోన్మెంట్ ప్రాంతం దాదాపు 30 సంవత్సరాలు వెనుకబడి ఉందని పేర్కొన్నారు. నామినేటెడ్ వ్యవస్థను రద్దు చేసి కంటోన్మెంట్ బోర్డును వెంటనే రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ ఇటీవల చేపట్టిన రిలే నిరాహార దీక్షకు ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని తెలిపారు. ఈ సందర్భంగా రేణుకా చౌదరి మాట్లాడుతూ, కంటోన్మెంట్ ప్రాంత అభివృద్ధి కోసం ఎమ్మెల్యే శ్రీగణేష్ చేస్తున్న పోరాటానికి తన పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. బోర్డు విలీనం ఆవశ్యకతపై రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ను ప్రత్యేకంగా కలిసి మాట్లాడతానని హామీ ఇచ్చారు. కంటోన్మెంట్ ప్రజల న్యాయమైన డిమాండ్లను కేంద్రం దృష్టికి తీసుకెళ్లేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తానని తెలిపారు.

## సూరారం విశ్వకర్మ కాలనీలో సీఎంఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్





**కుత్బుల్లాపూర్ ఫిబవరి 3(ప్రజా జ్యోతి) :** సూరారం విశ్వకర్మ కాలనీలో సీఎంఆర్ హాస్పిటల్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంచార్జ్ దుర్గ ప్రసాద్ రెడ్డి అధ్యక్షతన మెడికల్ క్యాంప్ నిర్వహించబడుతోంది ఈ కార్యక్రమంలో కాలనీ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులుకాలనీ అధ్యక్షులు కె శ్రీనివాస్ రెడ్డి దొడ్ల శ్రీనివాస్ కే, నర్సింహా,, కాలనీ బి ఆర్ ఎస్ అధ్యక్షులు ఎస్ జీవన్ రెడ్డి విశ్వకర్మ సంఘం అధ్యక్షులు కృష్ణమాచారి , మల్లేష్,మస్తుదన్ రెడ్డి వెంకట్ రాములు కిరణ్, మురళి,జిలాని గోపాల్ రెడ్డి,సందీప్ లత,,రమ,, పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వృద్ధులు మహిళలు కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొని వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు,,, విశ్వకర్మ కాలనీలో చాలామంది నిరుపేదలు మధ్యతరగతి కుటుంబాలు ఎన్నో ఉన్నాయి ఇలాంటి మంచి కార్యక్రమాలు ప్రతినెల నిర్వహించాలని శ్రీనివాస్ రెడ్డి మరియు జీవన్ రెడ్డి నివేధించారు

# 13వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి మీర్ తాహేర్ అలీ ఇంటింటా ప్రచారం

• ప్రచారంలో విశేష స్పందన • పిలిస్తే పలికే నాయకులుగా కొనియాడుతున్న ప్రజలు





**పరిగి, ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి) :** పరిగి మున్సిపాలిటీలోని 13వ వార్డులో బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి మీర్ తాహేర్ అలీ మంగళవారం విస్తృతంగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారానికి వార్డువాసుల నుంచి విశేష స్పందన లభించింది. ప్రచారంలో భాగంగా వార్డులోని ప్రతి వీధి, ప్రతి ఇంటిని సందర్శించిన మీర్ తాహేర్ అలీ స్థానికుల సమస్యలను తెలుసుకున్నారు. కాలనీలలో ఏ సమస్య వున్న తన దృష్టికి వచ్చన వెంటనే పరిష్కారానికి కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. తనను కౌన్సిలర్‌గా గెలిపిస్తే 13వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం, అంతర్గత రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ పటిష్టత, పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ, వీధిదీపాల ఏర్పాటు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తానని వెల్లడించారు. అలాగే గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అమలైన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. రైతులకు రైతుబంధు, రైతు బీమా, ఆసరా పెన్షన్లు, మహిళలకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలతో పాటు విద్య, వైద్య రంగాల్లో చేపట్టిన చర్యలను గుర్తు చేశారు. ఈ పథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందని వారు తెలిపారు. భవిష్యత్తులో ప్రతి సమస్యకు వెంటనే స్పందించే కౌన్సిలర్‌గా ప్రజలకు అందుబాటులో ఉంటానని, అన్ని వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని మీర్ తాహేర్ అలీ భరోసా ఇచ్చారు. ఈ ఇంటింటా ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వార్డులో బిఆర్ఎస్‌కు అనుకూల వాతావరణం నెలకొని ఉందని, ప్రజలు అభ్యర్థికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారని పార్టీ నేతలు తెలిపారు.

# బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థుల ఖరారు



- గెలుపు గుర్రాలకే పార్టీ టికెట్లు
- మాజీ ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన అభ్యర్థులు
- గెలుపు కోసమే పని చేయాలి
- తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



**తాండూరు ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి :** తాండూర్ పురపాలక సంఘం ఎన్నికలలో తలపడేందుకు గెలుపుగుర్రా లకే పార్టీ టికెట్లు ఇస్తుందని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి చెప్పారు. మంగళవారం రోజు తాండూరు పట్టణంలోని ఆయన నివాసం వద్ద పార్టీ టికెట్ల కోసం కార్యకర్తల క్యూ కట్టారు. తాండూరు మున్సిపాలిటీలోని 36 వార్డులలో కూడా గెలుపు గుర్రాలకే పార్టీ టికెట్స్ కేటాయించడం జరుగుతుందని కరాకండిగా చెప్పారు. పార్టీ గుర్తించిన అభ్యర్థులకు ప్రతి ఒక్కరు శ్రమించి పార్టీ జెండా కింద పని చేయాల్సిన బాధ్యత తీసుకోవాలని సూచించారు. 36 వార్డులలో పోటీ చేస్తున్న అభ్యర్థులకు బిఆర్ఎస్ పార్టీ బీ--ఫారమ్‌లను అందజేసి అభినందించారు. తాండూరు మున్సిపల్ అభివృద్ధికి నిజాయితీగా పనిచేసే నాయకులను పార్టీ గుర్తించి అవకాశం ఇచ్చిందని ఆయన తెలిపారు. ప్రతి వార్డులో ప్రజల సమస్యలపై స్పష్టమైన అవగాహనతో అభ్యర్థులు ముందుకు సాగాలని సూచించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలన్నారు. ఈనెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తాండూరు మున్సిపాలిటీలో మరోసారి బీఆర్ఎస్ జెండా ఎగరేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ వార్డులకు చెందిన పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్యాట్ ఒలింపియాడ్‌లో విజయ దుందుభి మ్రోగించిన శ్రీ చైతన్య విద్యార్థులు

క్యాట్ ఒలంపియాడ్‌లో 120 మంది విజేతలకు పురస్కారాలు



**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 03(ప్రజాజ్యోతి) :** హయత్ నగర్ లోని శ్రీ చైతన్య పాఠశాల ఖల్సా బ్రాంచ్ విద్యార్థులు జాతీయ స్థాయి క్యాట్ (నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్)ఒలింపియాడ్ పరీక్షలో అద్భుత ప్రతిభ కనబరిచి పాఠశాల కీర్తిని నలు దిశల చాటి చెప్పారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను నిర్వహించిన లెవల్-2 ఫలితాల్లో మొత్తం 120 మంది విద్యార్థులు విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజేతలకు నగదు బహుమతులు,మెడల్స్, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ చైతన్య పాఠశాల ఏజీఎం ఎం.వెంకట్ రెడ్డి విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా నగదు బహుమతి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖల్సా బ్రాంచ్ విద్యార్థులు ఇంతటి భారీ స్థాయిలో జాతీయ స్థాయి ఒలింపియాడ్ పురస్కారాలు సాధించడం అభినందనీయమని కొనియాడారు. విజేతల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. 10 మంది విద్యార్థులు ఒక్కొక్కరు రూ. 1,000 నగదు బహుమతి, మెడల్ మరియు మెరిట్ సర్టిఫికెట్‌ను సాధించారు. 65 మంది విద్యార్థులు: మెడల్ మరియు మెరిట్ సర్టిఫికెట్లను అందుకున్నారు. 45 మంది విద్యార్థులు: మెరిట్ సర్టిఫికెట్లను కైవసం చేసుకున్నారు. విద్యార్థుల ఈ విజయానికి సహకరించిన తల్లిదండ్రులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులకు పాఠశాల యాజమాన్యం ధన్యవాదాలు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో డీన్ ఉమాకాంత్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష్, ఏవో చంద్రశేఖర్, ఇన్చార్జీలు రాజశేఖర్, అరుణ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ప్రజల ఆశీర్వాదంతో వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతా

• రోడ్లు-డ్రైనేజ్-వీధిదీపాలే తొలి ప్రాధాన్యం • కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కర్నె శివప్రసాద్







**చేవెళ్ల ఫిబ్రవరి 03(ప్రజా జ్యోతి) :** ప్రజల ఆశీర్వాదంతో 1వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కర్నె శివప్రసాద్ అన్నారు. మంగళవారం వార్డులో కాంగ్రెస్ పార్టీ నాయకులు తన మద్దతు దారులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా శివప్రసాద్ కు మహిళల ఓటర్లు బొట్టు పెట్టి మా మద్దతు మీకే అంటూ ఆశీర్వదిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల ఆశీర్వాదంతో 1వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చేవెళ్ల మున్సిపల్‌లోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు. ప్రజలందరికీ అందు బాటులో ఉండి ప్రజాసేవ చేస్తానన్నారు. ఎంపీటీసీగా చేవెళ్ల వైస్ ఎంపీపీగా ఊరెళ్ళ మొండి వాగు గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేశానని గుర్తు చేశారు. చేవెళ్ల వెంకటేశ్వర గార్డెన్ నుంచి వయా దేవుని ఎర్రవల్లి ఊరెళ్ళ మీదుగా కొత్తపల్లి మాణికేశ్వరి మాత ఆలయం వరకు రోడ్డు విస్తరణ (రెండు లైన్ల రోడ్డు) నిర్మాణం చేయిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. వార్డులో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా కృషి చేస్తానన్నారు. అలాగే అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డు అందేలా చొరవ తీసుకుంటానని తెలి పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందన్నారు. పట్టణ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. మున్సిపాలిటీల అభి వృద్ధి కొరకు కాంగ్రెస్ కృషి చేస్తుందని వార్డు కౌన్సిలర్‌గా గెలిపిస్తే ప్రభుత్వం నుంచి అత్యధిక నిధులు మంజూరు చేయించి వార్డును ఆదర్శంగా చేస్తానన్నారు. చేవెళ్ల మున్సిపల్‌లో 1 వ వార్డు (ఊరెళ్ళ, మొండివాగు) లో మౌలిక వసతులు రోడ్లు, అండర్ డ్రైనేజ్, వీధి దీపాల ఏర్పాటుకు మొదటి ప్రాధాన్యత ఇస్తానన్నారు. వార్డు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

## వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న స్థానిక కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ ఫిబవరి 3(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ లో వెలసిన 168 సంవత్సరాల చరిత్ర కలిగిన వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈరోజు స్వామివారి సేవలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ఆ వేణుగోపాలస్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు, అనంతరం ఆలయ కమిటీ వారు శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి పురాతన చరిత్ర కలిగిన శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆశీస్సులు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందని, నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయు ఆరోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఽ ధర్మకర్త ఠాకూర్ రాజేందర్ సింగ్, శ్రీరాములు గౌడ్, నల్ల లింగం గౌడ్, మనోహర్, లక్ష్మణ్, పులి బలరాం, నర్సింగ్ ళిఏటిఎంరి మరియు స్థానిక డివిజన్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు..

## ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంర్ఫ్) చెక్కులు పంపిణీ

చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 3(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఎనిమిది మందికి మంజూరైన సుమారు మూడు లక్షల విలువైన చెక్కులను అనారోగ్యం కారణంగా చికిత్స చేయించుకున్న సయ్యద్ సమ, మేరీ, గణేష్ గౌడ్, ఓం ప్రకాష్, వీరభద్ర రావు మంజూరైన చెక్కులను ఈరోజు కాంగ్రెస్ పార్టీ నాయకుడు కూన శ్రీనివాస్ గౌడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ళిసీఎంర్ఫ్‌రి అనేది నిరుపేదలకు ఆర్థిక అవసరాన్ని తీర్చే ఒక గొప్ప కార్యక్రమం అని తెలియ జేశారు, నియోజకవర్గం పరిధిలో నిరుపేదలు అనారోగ్యం బారిన పడి చికిత్స చేయించుకున్నట్లయితే వాటికి సంబంధించిన రసీదులను తమ సిబ్బందికి అందజేసి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నిధులు మంజూరుకు కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేస్తా!

– ఓటర్లకు చిన్నోళ్ల ప్రేమ్ కుమార్ విజ్ఞప్తి



**మేడ్చల్ పిబ్రవరి 3 (ప్రజాజ్యోతి) :** ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని నూతనకల్ 21వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో దిగిన తనను వార్డు ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చిన్నోళ్ల ప్రేమ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో చిన్నోళ్ల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ.. 21వ వార్డు అభివృద్ధికి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. తాను డబ్బులు సంపాదించుకోవడానికి రాజకీయంల్లోకి రాలేదని, ప్రజలకు సేవ చేయడానికి మాత్రమే వచ్చానని పేర్కొన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఓట్లేసి గెలిపిస్తే వార్డు అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు వార్డు ప్రజలకు ఎల్లవేళలా అందజేయడానికి ముందుంటానని తెలిపారు. దీంతోపా టుగా ఎల్లవేళలా వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేస్తానని హామీ ఇచ్చారు. వార్డు అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తూ మున్సిపాలిటీ అధికారులతో మాట్లాడుతూ సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్తానని తెలియజేశారు. అధికారంలో ఉన్న పార్టీకి అండగా ఉంటే వార్డు పరిధిలోని సమస్యల పరిష్కారం సులువుగా జరుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. వార్డు అభివృద్ధికి ఒక ప్రత్యేక ప్రణాళిక ఏర్పాటు చేసుకొని ముందుకు సాగుతానని హామీ ఇచ్చారు. వార్డు పరిధిలోని యువకులకు స్థానికంగా ఉన్న పరిశ్రమలలో ఉద్యోగాలు వచ్చే విధంగా తనవంతు సహకారం ఉంటుందని అన్నారు. వార్డు పరిధిలోని ఓటర్లందరూ హస్తం గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చిన్నోళ్ల ప్రేమ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

## మిత్రుని జ్ఞాపకార్థం ప్రాథమిక పాఠశాలకు 20 వేల సామాగ్రి వితరణ,

### పోడియం,తివాచీ అందించిన మిత్రబృందం,

ఎండపల్లి,ఫిబ్రవరి 3(ప్రజా జ్యోతి)
ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో కుక్కకాటుకు గురై ఇటీవల మృతి చెందిన కీర్తి శేషులు కాంపెల్లి దిలీప్ జ్ఞాపకార్థం (2020-21)పదవ తరగతి మిత్ర బృందం,20 వేల విలువ గల



పోడియం,ఆకుపచ్చని తివాచీ సామాగ్రిని,ప్రాథమిక పాఠశాల గుల్లకోట విద్యార్థులు,పాఠశాల సౌకర్యార్థం అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి తెలిపారు.కాగా మిత్రుని జ్ఞాపకార్థం పాఠశాలకు సామాగ్రిని అందించిన మిత్ర బృందానికి ధన్యవాదములు తెలిపారు,ఈ కార్యక్రమంలో బాల్య మిత్రులు, ఉపాధ్యాయులు రమాదేవి, మాలతి ప్రశాంత్,నరేష్ కుమార్, క్రిష్ణారెడ్డి,శ్రీలత,పూర్వ ప్రాథమిక శిక్షకురాలు శిరీషా తదితరులు పాల్గొన్నారు..

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు భోజన ప్లేట్లు వితరణ

కథలాపూర్, ఫిబ్రవరి 3(ప్రజాజ్యోతి):
మండలంలోని చింతకుంట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా భోజన ప్లేట్లు, గ్లాసులను వితరణ చేశారు. ఈ సందర్భంగా లయన్



అతికం ధనంజయ్ సహకారంతో రూ.ముప్పై వేల విలువగల స్టీల్ ప్లేట్లు, గ్లాసులను అధ్యాపక బృందం సమక్షంలో విద్యార్థులకు అందించారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలంటే పరిశుభ్రతతో పాటు శుభ్రమైన ఆహారం ఎంతో అవసరమని ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులను వాడవద్దని సూచించారు. గ్రామ సర్పంచ్, లయన్స్ క్లబ్ మెంబర్ నాగం భూమయ్య, లయన్స్ క్లబ్ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి జవిడి ప్రతాపరెడ్డి, క్లబ్ సభ్యులు మామిడిపల్లి శ్రీనివాసరెడ్డి, అల్లే పరమేశ్వర్, పూండ్ర జనార్దన్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు వేదికల్లో సాగు అంశాల సమీక్ష

### కందుల కొనుగోలుపై వీసీలో మంత్రి హామీ

కొడిమ్యాల,ఫిబ్రవరి 03,(ప్రజాజ్యోతి):
మండలంలోని కొడిమ్యాల,పూడూరు, తిర్మలాపూర్ రైతు వేదికలలో రైతు నేస్తం కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. యూరియా సరైన వినియోగం, సహజ వ్యవసాయం,యాసంగి వరి పంటలో పురుగులు–వ్యాధుల యాజమాన్యం, నానో ఎరువుల



వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు.
రైతులతో శాస్త్రవేత్తల పరస్పర చర్చ జరిపి సూచనలు సేకరించారు. జిల్లాలో కందుల కొనుగోలు కేంద్రాలను త్వరగా ప్రారంభించాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులు కోరగా సానుకూలంగా స్పందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఈవోలు శ్రీలత,తేజస్విని,గ్రీష్మ,రాజేష్, సర్పంచులు, ఉపసర్పంచులు,ఆర్ఏడబ్ల్యూఈపి వ్యవసాయ విద్యార్థులు మరియు రైతులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి:

### ఎమ్మెల్యే విజయరమణారావు

సుల్తానాబాద్ ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి)
పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలంతా సుభిక్షంగా, సుఖసంతోషాలతో జీవించాలని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఆకాంక్షించారు. సుల్తానాబాద్ మండలం దేవునిపల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీలక్ష్మి నంబులాద్రి స్వామి రథోత్సవం, జాతర సందర్భంగా మంగళవారం ఆయన ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక



పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో పెద్దపల్లి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. వ్యవసాయం, మౌలిక వసతులు, సంక్షేమ పథకాల అమలులో గణనీయమైన పురోగతి సాధించామని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. జాతరకు వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఉపాధి హామీతో పేదలకు ఆర్థిక భరోసా

### ఉపాధి హామీ పనులు ప్రారంభించిన సర్పంచ్.గొల్లపెల్లి మల్లేష్ గౌడ్,

ఎండపల్లి,ఫిబ్రవరి 3,(ప్రజా జ్యోతి), మండల పరిధిలోని గుల్లకోట గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ (గ్రామీణ్).పనులు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్,ఉప సర్పంచ్ అరిగేల జయవ్వ,రవి,ఉపాధి హామీ సహాయకులు రాజుతో కలిసి ఈ కార్యక్రమాన్ని కొబ్బరి కాయ కొట్టి లాంఛనంగా లోయ చెరువు పనులను ప్రారంభించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,గ్రామాలలోప్ర స్తుత తరుణంలో ఉపాధి లేక ఇబ్బంది పడుతున్న నిరుపేద
కుటుంబాలకు,ఆర్థికంగా అండగా నిలిచేందుకే ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో వలసలను నివారించి,ప్రతి ఒక్క పేద వారికి పని కల్పించడమే లక్ష్యమని వారు తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ గొప్ప అవకాశాన్ని అర్హులైన వారందరూ వినియోగించుకోవాలని,ఆర్థికంగా బలోపేతం కావాలని వారు ఈ సందర్భంగా గ్రామస్తులకు



సూచించారు,గ్రామ అభివృద్ధిలో ఉపాధి హామీ పనులు కీలక పాత్ర పోషిస్తాయని,పనుల్లో బాగంగా చెరువుల పూడికతీత,అలాగే ఇతర సామాజిక పనుల ద్వారా ఊరి రూపురేఖలు మారుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,ఉపాధి హామీ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొని పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు,

## బస్తీ దవాఖాన సిబ్బంది సమయపాలన పాటించాలి..

### జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సుజాత...

జగిత్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 3, ప్రజా జ్యోతి.. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో జిల్లాలోని బస్తి దావాఖానలో



పనిచేస్తున్న వైద్యాధికారులకు నర్సింగ్ ఆఫీసర్లకు ఫార్మసీ ఆఫీసర్లకు మరియు సపోర్టింగ్ స్టాప్ కు జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి సుజాత ఆధ్వర్యంలో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య సిబ్బంది కచ్చితంగా సమయపాలన పాటించాలని ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉండాలని, సిబ్బంది అందరూ ఆధార్ బేస్డ్ అటెండెన్స్ ఇవ్వాలని లేనిచో వచ్చే నెల నుండి జీతాలు ఆపబడతాయని హెచ్చరించారు. ప్రతిరోజు ఓపి 80 కి మించి ఉండాలని ఇందులో కనీసం 10 టు 15% మంది నుండి రక్త నమూనాను సేకరించి టీహబుకు పంపించవలసిందిగా ఆదేశించారు. ప్రతినెల వెల్నెస్ సెంటర్ యాక్టివిటీస్ ను జరపాలని అదేవిధంగా జాస్ మీటింగ్లు ప్రతినెల నిర్వహించాలని తెలిపారు. జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ జనవరి 30 నుండి ఫిబ్రవరి 13 వరకు ఆక్టివిటీ నడుస్తుందని ప్రజలలో విస్తృతమైన అవగాహన కల్పించవలసిందిగా కార్యక్రమాలు
నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ నరేంద్ర డాక్టర్ రాజేందర్ డి పీ ఓ రవీందర్ హెల్త్ ఎడ్యుకేటర్ తరాల శంకర్ , హెచ్ ఈ ఓ రాజేశం వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## అంతర్జాతీయ పోటీలకు బధిర విద్యార్థులను సిద్ధం చేయండి

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 3.(ప్రజాజ్యోతి) అంతర్జాతీయ స్థాయిలో వివిధ పోటీల్లో పాల్గొనేందుకు ప్రభుత్వ బదిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులను సిద్ధం చేయాలని, అందుకు గల అవకాశాలను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.గత నెల 29 నుండి ఈనెల 1 వరకు రౌండ్ టేబుల్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో " ది సైలెంట్ ఒలంపియాడ్ -2026" పేరుతో ముంబైలో నిర్వహించిన జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో కరీంనగర్ ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు పాల్గొని ఆల్ ఇండియా ఓవరాల్ ఛాంపియన్ గా నిలిచారు. మొత్తం 28 మంది బంగారు, వెండి, రజత పతకాలు సాధించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో బధిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు చక్కని ప్రతిభ చాటారని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో వివిధ దేశాల్లో జరిగే క్రీడా పోటీల్లోనూ ఈ విద్యార్థులు పాల్గొనేందుకు



గల అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. అంతర్జాతీయ స్థాయిలోనూ బధిర విద్యార్థులు రాణించేందుకు సంసిద్ధం చేయాలని, మరింత శిక్షణ ఇప్పించాలని అన్నారు. ఇందుకు జిల్లా యంత్రాంగం తరఫున అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, బదిరుల ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ జి.కమల ఉదయ కుమారి, ఉపాధ్యాయులు జే.తులసీరామ్, కె.శ్రీనివాస్ ఎస్.సుజాత, బి.అఖిల్, ఎం.రాజశేఖర్ పాల్గొన్నారు

## విద్యార్థుల ప్రయోగాలు ప్రజల వినియోగం వరకు వెళ్లాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 3( ప్రజాజ్యోతి) విద్యార్థులు రూపొందించే ప్రాజెక్టులు కేవలం సైన్స్ ఫెయిర్లకే పరిమితం కాకుండా, సమాజానికి ఉపయోగపడే వస్తువుల్లాగా మారడం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల(కుమార్వాడి)లో అటల్ టింకరింగ్ ల్యాబ్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. కరీంనగర్ జిల్లాలోని 17, రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 8 అటల్ టింకరింగ్ ల్యాబ్ సౌకర్యం ఉన్న వివిధ పాఠశాల విద్యార్థులు తమ ప్రదర్శనలను ఇక్కడ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రారంభించి మాట్లాడారు. పాఠశాల స్థాయి ఎగ్జిబిషన్ ఎక్కడ జరిగినా అటల్ టింకరింగ్ ల్యాబ్ సౌకర్యం ఉన్న పాఠశాల విద్యార్థులు పాల్గొనడం మంచి విషయమని అన్నారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్, కోతుల సమస్య-పరిష్కారం వంటి ఎన్నో ఆవిష్కరణలను ఈ విద్యార్థులు తమ ప్రాజెక్టుల ద్వారా రూపొందించారని తెలిపారు. జిల్లాలోని 35 పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ఉన్నాయని తెలిపారు. విద్యార్థుల ప్రయోగాలను ప్రదర్శించేందుకు, మరిన్ని సైన్స్ ఆవిష్కరణలు రూపొందించేందుకు కరీంనగర్లో జిల్లా సైన్స్ మ్యూజియంను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. అటల్ టింకరింగ్ ల్యాబ్, రోబోటిక్స్, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ ప్రదర్శనలు అక్కడ ఏర్పాటు






చేస్తామని అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన వస్తువులు వినియోగ వస్తువులుగా మారి సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని అన్నారు. అందుకు విద్యార్థులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, యూనిసెడ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి గిరిజాశంకర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన సీఎం కప్ క్రీడా పోటీలు

సుల్తానాబాద్, ఫిబ్రవరి 03(ప్రజా జ్యోతి):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ క్రీడా పోటీలు
సుల్తానాబాద్ మండలం, మున్సిపాలిటీ స్థాయి పోటీలు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో దివ్యదర్శనరావు, మున్సిపల్ కమిషనర్ రమేష్, మండల విద్యాశాఖ అధికారి ఆరెపల్లి రాజయ్య, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్ హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యువత శారీరకంగా దృఢంగా ఉండేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని, సీఎం కప్ ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రతిభకు మంచి వేదిక లభిస్తోందని పేర్కొన్నారు. క్రీడలతో క్రమశిక్షణ, ఐక్యత పెరుగుతాయని తెలిపారు. ఈ పోటీల్లో వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో, అథ్లెటిక్స్ వంటి విభాగాల్లో పోటీలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను



ప్రదర్శించారు. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్ జి ఎఫ్ కార్యదర్శి తాండ్ర ప్రణయ్, ప్రకాష్ (పెద్దన్న) వ్యాయామ ఉపాధ్యాయులు ప్రసాద్, సంధ్య, శ్రీవాణి,ఆసియా, సరోజ,స్వప్న,వెంకటేష్, మధుకర్, సంపత్, సత్యం, ఇక్బాల్, అజ్జు, రంజిత్, మమత విద్యార్థులు పాల్గొన్నారు.

## ముగిసిన మండల స్థాయి సీఎం కప్ పోటీలు

కొడిమ్యాల,ఫిబ్రవరి 03,(ప్రజాజ్యోతి):
మండలంలో నిర్వహించిన సీఎం కప్ 2వ ఎడిషన్ మండల స్థాయి క్రీడా పోటీలు మంగళవారం విజయవంతంగా ముగిశాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసీల్దార్ కిరణ్ కుమార్,ఎస్సై



సందీప్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శారీరక,మానసిక ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయని అన్నారు.మండల స్థాయిలో విజయం సాధించిన క్రీడాకారులు రాష్ట్రస్థాయిలోనూ రాణించాలని ఆకాంక్షించారు.అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్,ప్రధానోపాధ్యాయురాలు విజయేంద్ర,ఎస్‌జీఎఫ్ మండల కార్యదర్శి బూట్ల రాజమల్లయ్య,మాజీ జిల్లా కార్యదర్శి లక్ష్మీరాంనాయక్,ఫిజికల్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి మునిపల్లి ఫణిత చేరిక

కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 3( ప్రజాజ్యోతి)
కరీంనగర్ 9వ డివిజన్‌కు చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త మునిపల్లి ఫణిత కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ కరీంనగర్



అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు సమక్షంలో ఆమెకు పార్టీలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఫణిత పార్టీలో చేరడం కాంగ్రెస్‌కు మరింత బలం చేకూర్చిందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి ఆమె కీలక పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలోకి భారీ చేరికలు

కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 3( ప్రజాజ్యోతి)
కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో బీజేపీ నుంచి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. 10వ డివిజన్ నుంచి దేవసాని వేణు, 62వ డివిజన్ నుంచి దిండిగాల శ్రీదేవి





రమేష్, 8వ డివిజన్ నుంచి మేకల మానేటి అశోక్ రెడ్డి, 30వ డివిజన్ నుంచి మేకల రమ్యశ్రీ, రాజకుమార్ తదితరులు తమ అనుచరులతో కలిసి ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరారు.రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో సింహం గుర్తుపై పోటీకి ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సిద్ధమవుతోందని నేతలు తెలిపారు.

## నవోదయ పరిమిత సీట్లకు ప్రవేశ పరీక్ష

చొప్పదండి, ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి):
జవహర్ నవోదయ విద్యాలయంలో 2026-27 విద్యా సంవత్సరానికి 9వ, 11వ తరగతిలో మిగిలిన సీట్ల కొరకు ఈనెల 7న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బ్రహ్మానంద రెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకోని అభ్యర్థులు డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. హాల్ టికెట్ లో జెండర్, పట్టణం ,గ్రామీణ ప్రాంతం, అభ్యర్థి ఫోటో లేనట్లయితే ఈ నెల 4 లోపు చొప్పదండి నవోదయ విద్యాలయ కార్యాలయంలో సరి చేసుకోవాలని తెలిపారు. ప్రతి అభ్యర్థికి వాట్సాప్ లో సమాచారం పంపినట్లు తెలియజేశారు. అభ్యర్థులు వారికి కేటాయించడం సెంటర్ కు ఈనెల 7న ఉదయం 10:30 గంటలకు చేరుకోవాలని చెప్పారు. అభ్యర్థులు తమతో పాటు పరీక్ష ప్యాడ్, బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్ను తీసుకొని రావాలని అన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ......

### సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్....

ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి( 3 ప్రజా జ్యోతి)
ఎల్లారెడ్డిపేట మండలంలోని దుమల బండ లింగంపల్లి గ్రామాలలో సిరిసిల్ల డి.ఎస్.పి నాగేంద్ర చారి ఆదేశాల మేరకు ఎల్లారెడ్డిపేట బీ శ్రీనివాస్ గౌడ్ ఎస్ఐ రాహుల్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ను కరదీపికలను అందజేశారు .ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని పోలీస్ శాఖ వారు ప్రజాసేవలో సామాజిక బాధ్యతగా విద్యను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఈ సందర్భంగా తెలియజేశారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ అండ్ పీసీ సిబ్బందికి ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతులు ప్రారంభం





**కొత్తగూడెం సింగరేణి, ఫిబ్రవరి 3 - ప్రజాజ్యోతి:** సింగరేణి వ్యాప్తముగా ఉన్న ఎస్‌డపిసి సెక్యూరిటీ గార్డులకు విడతల వారీగా నిర్వహించే ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతులలో భాగముగా మంగళవారం నుండి 6 వ తేదీ వరకు కొత్తగూడెం ఎస్‌డపిసి ట్రైనింగ్ సెంటర్ నందు నిర్వహించే 53 వ ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఏరియా సెక్యూరిటీ అధికారి/ ట్రైనింగ్ అధికారి యం.డి. జాకీర్ హుస్సేన్ హాజరై ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భముగా ఏరియా సెక్యూరిటీ అధికారి/ ట్రైనింగ్ అధికారి యం.డి. జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ... సెక్యూరిటీ సిబ్బంది అందరికీ క్రమశిక్షణ అనేది ముఖ్యం అని, మనం క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్నపుడే మనకు గుర్తింపు వస్తుందని, ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణ సెక్యూరిటీ సిబ్బంది అందరికీ అవసరం అని, ఈ శిక్షణ వలన డ్యూటీ జీవితం లోనే కాకుండా, వ్యక్తిగతంగా కూడా ఉపయోగకరమైనదని, ఈ నాలుగు రోజుల శిక్షణా కాలంలో ట్రాఫిక్ రెగ్యులేటరీ చట్టం, మాండేటరీ, కాషనరీ, ఇన్ఫర్మేటరీ సిగ్నల్స్, ట్రాఫిక్ పాయింట్ మన్ డ్యూటీస్, క్రౌడ్ కంట్రోల్ వంటి అంశాలపై అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీచే పూర్తి అవగాహన కలిగించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ వలన ఎటువంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా, మెయిన్ గేటు వద్ద, చెక్ పోస్ట్ ల వద్ద రద్దీ లేకుండా సాఫీగా అందరు తమ విధులను సక్రమంగా నిర్వహించేందుకు దోహదం చేస్తుంది అని, యస్ అండ్ పిసి విభాగము పటిష్టంగా ఉండేందుకు కావలసిన అన్ని రకాల చర్యలు, యస్ అండ్ పిసి ట్రైనింగ్ సెంటర్ అభివృద్ధికి అన్ని రకాల సహాయ సహకారాలు యాజమాన్యం అందిస్తుంది అని, కావున సెక్యూరిటీ సిబ్బంది అందరు మెరుగైన వృత్తి నైపుణ్యంతో, అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ, సింగరేణి ఆస్తులు, స్థలాలను పరిరక్షించాలని, సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలి అని తెలిపారు. అనంతరం ట్రాఫిక్ యస్.ఐ ప్రవీణ్ కుమార్ మాండేటరీ, కాషనరీ, ఇన్ఫర్మేటరీ సిగ్నల్స్, డ్రైవర్ హ్యాండ్ సిగ్నల్స్, రోడ్డు భద్రతా నియమాల గురించి బోధించారు. ఈ కార్యక్రమంలో ఏరియా సెక్యూరిటీ అధికారి/ ట్రైనింగ్ అధికారి యం.డి. జాకీర్ హుస్సేన్ తో పాటు డి. నారాయణరెడ్డి, ట్రైనింగ్ ఇన్ స్పెక్టర్, ట్రైనింగ్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

## పినపాక మండలంలో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం





**పినపాక, ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి):** పినపాక మండలంలోని ఐలాపురం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో మంగళవారం సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పినపాక తహసీల్దార్ గోపాలకృష్ణ, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఎంఈఓ నాగయ్య హాజరై క్రీడలను ప్రారంభించారు. మండల స్థాయిలో ఖో-ఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. క్రీడల ద్వారా యువతలో క్రీడాస్ఫూర్తి, శారీరక దృఢత్వం పెంపొందుతుందని వారు పేర్కొన్నారు. ఈనెల 5వ తేదీ నుండి నియోజకవర్గస్థాయిలో ఈ క్రీడలు కొనసాగుతాయని తెలియజేశారు. నియోజకవర్గ స్థాయి నుండి జిల్లా స్థాయికి జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయికి క్రీడాకారులను ఎంపిక చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీలు వీరన్న, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు, సర్పంచులు స్వప్న, నాగ కుమారి, అనిత, అలివేలు, భాగ్యలక్ష్మి, శోభారాణి, విజయలక్ష్మి, సింధుజ, ఉమామహేశ్వరి, మద్దెల సమ్మయ్య, వాగబోయిన చందర్రావు, వెంకటేష్, ఉప సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## యడవల్లిలో కరెంట్ సబ్ స్టేషను ఏర్పాటుకు డిప్యూటీ సీఎం గ్రీన్ సిగ్నల్

- డిప్యూటీ సిఎం భట్టి దృష్టికి కందిమళ్ళ వీరబాబు - స్పందించిన డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క
- స్థలాన్ని కేటాయించుతూ ఆర్డర్ కాపీని పంపించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ముదిగొండ ఫిబ్రవరి 3(ప్రజా జ్యోతి )** ముదిగొండ మండలం యడవల్లిలో గ్రామంలో నూతంగా ఏర్పాటు చేయనున్న కరెంటు సబ్ స్టేషనుకు రెవిన్యూ అధికారులు, కరెంటు డిపార్ట్మెంట్ అధికారులు స్థల స్వాధీన పత్రాలను గతంలోనే రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపించగా, నేడు రాష్ట్ర ప్రభుత్వం సబ్ స్టేషన్‌కు స్థలాన్ని కేటాయించుతూ ఆర్డర్ కాపీను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులకు పంపించారు. ఈ సందర్భంగా యడవల్లి గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మధిర బీ బ్లాక్ అధ్యక్షులు కందిమళ్ళ వీరబాబు అధ్వర్యంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్ళటంతో వెంటనే స్పందించిన డిప్యూటీ సిఎం సబ్ స్టేషనుకు సంబంధించిన నివేదికను పంపించమని ఆదేశాలు ఇవ్వటంతో, కరెంటు డిపార్ట్మెంట్ అధికారులు, రెవెన్యూ అధికారులు కలిసి యడవల్లి గ్రామ రెవెన్యూలోని గల్ స్థలాన్ని పరిశీలించి సబ్ స్టేషన్ కు సంబంధించిన నివేదికలను ప్రభుత్వానికి అందజేశారు. ఈ సందర్భంగా కందిమళ్ళ వీరబాబును యడవల్లి గ్రామస్థులు, మండల నాయకులు అభినందించారు. అయన మాట్లాడుతూ యడవల్లి గ్రామంలో అడిగిన వెంటనే స్పందించి యడవల్లి గ్రామానికి సబ్ స్టేషన్ మంజూరుకు స్థలాన్ని కేటాయించిన రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కి యడవల్లి గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. యడవల్లి గ్రామ రెవెన్యూ 294 సర్వే నెంబర్లలో 33 కుంటలు భూమిని కరెంటు సబ్ష్టేషన్ కొరకు కరెంటు డిపార్ట్మెంట్ కు స్వాధీనపరిచిన రెవెన్యూ అధికారులు కూడా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా యడవల్లి గ్రామ సర్పంచి యరకల భారతమ్మ రాష్ట్ర ప్రభుత్వానికి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చెరుకుపల్లి రాంబాబు, మండల యూత్ అధ్యక్షులు దొంతగాని నాగరాజు, గ్రామ శాఖ అధ్యక్షులు దొంతగానీ కాశయ్య, గుంజులూరు వీరయ్య , యడవల్లి మాజీ సర్పంచ్ చెరుకుపల్లి వెంకటేశ్వర్లు, గ్రామస్తులు, గ్రామ పెద్దలు భట్టి విక్రమార్కకి కృతజ్ఞతలు తెలిపారు.

## గెలుపు దిశలో 13వ వార్డు మెంబర్ ఉప్పు నాగమణి

- అధిష్టానం అండదండలు ఉన్నాయి గెలిపించండి
- ప్రజాసేవలో ముందుంటాను.. ఆశీర్వదించండి ఉప్పు నాగమణి



**సత్తుపల్లి ఫిబ్రవరి03(ప్రజా జ్యోతి)** ప్రజాసేవ చేసేందుకు కాంగ్రెస్ అధిష్టానం,13వ వార్డు ప్రజలు అవకాశం ఇచ్చినందుకు నేను ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటూ, వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని, అందరికీ అందుబాటులో ఉంటూ అధిష్టానం,పెద్దలు సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు అందరి సహాయ సహకారాలతో మంగళవారం బీఫామ్ అందజేశారు. ఈ సందర్భంగా ఉప్పు నాగమణి వార్డుల్లో కలియ తిరుగుతూ ప్రచారాన్ని ప్రారంభించారు. గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ పరిపాలన గురించి వివరిస్తూ,అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరు ఆశీర్వదించి, అందరి నిర్ణయంతో గెలిపిస్తే వార్డును అభివృద్ధిలో, అందరి సమిష్టి కృషితో అభివృద్ధి చేద్దామని,ప్రతి ఒక్కరిని వేడుకొన్నారు. మీ అమూల్యమైన ఓటు అస్సలు గుర్తుపై వేసి గెలిపించాలని అత్యధిక మెజారిటీ స్థానిక ఎమ్మెల్యేకు అందించాలని ఆమె ప్రజలకు విన్నవించారు. ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని సమస్యలు లేని జవహర్ నగర్ ను, అభివృద్ధిలో ముందు ఉంచుతానని ప్రచార సాగించారు. ఇప్పటికే జవహర్ నగర్ కు మంచి అభివృద్ధి జరిగిందని ఇంకా అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అభివృద్ధి చేసే వారికి సహకరించాలని ఓటర్ మహాశయులకు విన్నవించుకున్నారు. ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు, మహిళలు, వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డాక్టర్ ప్రియాంకను సన్మానించిన టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్

- అంతర్జాతీయ మహిళా వైద్యుల దినోత్సవం సందర్భంగా యర్రగుంట పీహెచ్‌సీలో కార్యక్రమం: సేవలకు ప్రశంసలు



**అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 3,ప్రజా జ్యోతి:** అంతర్జాతీయ మహిళా వైద్యుల దినోత్సవం సందర్భంగా యర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సేవలందిస్తున్న డాక్టర్ ప్రియాంకను టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ ఆధ్వర్యంలో పాత్రికేయ మిత్రులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొమరం భీమ్ పేపరు ప్రతినిధి కుంజా వెంకట్, ప్రజా జ్యోతి రిపోర్టర్ బుజ్జి కృష్ణ, జనం సాక్షి ప్రతినిధి వీరరాఘవులు, ప్రజా దర్బార్ ప్రతినిధి రమేష్ పాల్గొని డాక్టర్ ప్రియాంకకు స్వీట్స్ పంచి శుభాకాంక్షలు తెలిపారు. నేటి సమాజంలో వైద్య సేవలు ఎంతో విలువైనవని, ముఖ్యంగా పేద ప్రజలకు అందుబాటులో వైద్యం అందించడం గొప్ప సేవాభావమని వారు పేర్కొన్నారు. డాక్టర్ ప్రియాంక గత 8 సంవత్సరాలుగా యర్రగుంట పీహెచ్‌సీలో విధులు నిర్వహిస్తూ పేద ప్రజలకు నిస్వార్థంగా వైద్య సేవలు అందించి అనేక ప్రాణాలను కాపాడారని తెలిపారు.మండలంలోని ఆదివాసీ గ్రామాలకు స్వయంగా వెళ్లి వైద్యం అందించడం, విద్యార్థుల కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించడం ద్వారా ప్రజలకు మెరుగైన చికిత్స అందిస్తున్నారని చెప్పారు. వందల మంది గర్భిణీ స్త్రీలకు సాధారణ ప్రసవాలు నిర్వహించి తల్లీబిడ్డల ఆరోగ్యాన్ని కాపాడడంలో ఆమె కీలక పాత్ర పోషించారని కొనియాడారు. అలాగే పాము కాటు, తేలు కాటు, కుక్క కాటు వంటి అత్యవసర కేసుల్లో వెంటనే స్పందించి బాధితులకు ప్రత్యేక చికిత్స అందిస్తూ ధైర్యం చెప్పడం ద్వారా ఒక్కరి ప్రాణానికి కూడా హాని జరగకుండా చూసిన ఘనత డాక్టర్ ప్రియాంకకే దక్కుతుందని తెలిపారు. కరోనా సమయంలో స్వయంగా ప్రమాదాన్ని ఎదుర్కొంటూ సేవలందించి ప్రజలకు అండగా నిలిచిన తీరును కూడా వారు ప్రత్యేకంగా ప్రశంసించారు. డాక్టర్ ప్రియాంక అందిస్తున్న సేవలు అందరికీ ఆదర్శమని, ఇలాంటి సేవాభావంతో మరింత మంది వైద్యులు ముందుకు రావాలని టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ సభ్యులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మండల ప్రజలు కూడా డాక్టర్ ప్రియాంకకు అభినందనలు తెలియజేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ ప్రభుత్వ పాఠశాల పదవతరగతి విద్యార్థులకు గొప్ప అవకాశం

- ప్రతిభకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రోత్సాహం
- అన్నపురెడ్డిపల్లి మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో పథకం వివరాలు తెలిపిన సంస్థ ప్రతినిధులు





**అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 3 ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు మాత్రమే శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ నగదు బహుమతులు అందజేయనున్నట్లు ప్రకటించింది. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆర్థికంగా అండగా నిలిచి, వారి ప్రతిభను ప్రోత్సహించి ఉన్నత స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యంగా ఈ పథకాన్ని అమలు చేయనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ క్రమంలో అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని పలు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రతినిధులు పథకం వివరాలను విద్యార్థులకు పూర్తిగా వివరించారు. పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచే విద్యార్థులకు నగదు బహుమతులు అందించి ప్రోత్సహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి ఉండేటి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్ర స్థాయిలో పదవ తరగతిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థికి రూ.5 లక్షలు, రెండవ స్థానం సాధించిన విద్యార్థికి రూ.3 లక్షలు నగదు బహుమతిగా అందజేస్తారని వెల్లడించారు. అలాగే ప్రతి జిల్లాలో టాపర్‌కు రూ.2 లక్షలు, రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో టాపర్‌కు రూ.1 లక్ష అందజేస్తారని పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని 612 మండలాల్లో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు రూ.10 వేల నగదు బహుమతి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా అందజేయనున్నట్లు వివరించారు. ఇలాంటి ప్రోత్సాహక పథకాలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని, ప్రతి విద్యార్థి కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సత్తుపల్లి బ్రాంచ్ మేనేజర్ రాంబాబు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే పాత్రికేయ మిత్రులు కొమరం భీమ్ ప్రతినిధి వెంకట్, ప్రజాజ్యోతి ప్రతినిధి బుజ్జి కృష్ణ, ప్రజాదర్బార్ ప్రతినిధి రమేష్, జనం సాక్షి ప్రతినిధి వీర రాఘవులు, కాంగ్రెస్ మండల యువజన అధ్యక్షుడు మరియు పెద్దిరెడ్డిగూడెం ఉప సర్పంచ్ వేముల నరేష్ పాల్గొన్నారు.

## స్పర్శ లెప్రసీపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం: డీపీఎంఓ కృష్ణమూర్తి





**పినపాక, ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి):** స్పర్శ లెప్రసీ వ్యాధిపై సమాజంలో ప్రతి ఒక్కరికీ పూర్తి స్థాయి అవగాహన ఉండాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిపిఎంఓ కృష్ణమూర్తి అన్నారు. మంగళవారం పినపాక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆశా డే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పర్శ లెప్రసీ వ్యాధి గురించి ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. ఇది అంటువ్యాధి అయినప్పటికీ, సరైన సమయంలో గుర్తించి చికిత్స అందిస్తే పూర్తిగా నయం అవుతుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం లెప్రసీకి సమర్థవంతమైన నివారణ, ఉచిత వైద్యం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 15వ తేదీ వరకు స్పర్శ లెప్రసీ సర్వే కొనసాగుతుందని, ఈ సర్వేలో ఆశా కార్యకర్తలు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి, వెంటనే వైద్య సలహా అందించడమే ఈ సర్వే లక్ష్యమని వివరించారు.లెప్రసీ వ్యాధి ఉన్నవారిని తక్కువచేసి చూడకుండా, వారికి మానవీయంగా సహకరించాలని, సమాజంలో కలిసిమెలిసి జీవించేలా ప్రోత్సహించాలని డిపిఎంఓ సూచించారు. ప్రజల సహకారం ఉంటేనే వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చని అన్నారు.అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ఆశా కార్యకర్తలతో లెప్రసీ నివారణపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రతాప్‌తో పాటు ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపిలో క్వింటా ధాన్యానికి 12 కేజీలు కోత విధించి సొమ్ము చెల్లించారని కలక్టర్‌కు రైతులు మోర"


- మిల్లర్ల నుండి అన్ని ట్రక్ షీట్‌లు తెప్పించి న్యాయం చేస్తాం: శ్రీలత (సివిల్ సప్లై డిఏం)



**వేంసూరు ఫిబ్రవరి 03 ప్రజాజ్యోతి** ఖమ్మంజిల్లా వేంసూరు మండల పరిధిలోని లచ్చన్నగూడెం గ్రామంలో గతేడాది సారవ వరి పంట కొనుగోలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో 12/23 సన్నరకం (సాంబ) వరి ధాన్యానికి క్వింటాకు 4 నుండి 5 కేజీల వరకు కోత విధిస్తున్నట్లు వారికి అనుకూలంగా ఉన్న కొందరి రైతులకు తెలిపి 12 కేజీలు చొప్పున కోత విధించి మిల్లర్లు సొమ్ము తమ బ్యాంకు ఖాతాలలో జమ చేశారని తమకు న్యాయం చేయాలని నష్టపోయిన రైతులు గ్రామ రైతు సంఘం అధ్యక్షులు ఇమ్మడి మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం నగరంలోని కలక్టరేట్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ కు తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు,శీలం సత్యనారాయణరెడ్డి,అర్వపల్లి జగన్మోహన్ రావు,సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లూరు చంద్రశేఖర్ ల నాయకత్వంలో మొర పెట్టుకున్నారు. సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కలక్టర్ కు ఇచ్చారు.ఆయన స్పందిస్తూ పరిశీలించి న్యాయం చేయాలని జిల్లా సివిల్ సప్లై డి.ఎం.శ్రీలత కు బాధ్యత అప్పగించారు.ఈ సందర్భంగా రైతులు శ్రీలత కు వివరాలు వెల్లడిస్తూ ట్రక్ షీట్లు ఇవ్వమని అడిగినా ఇవ్వడం లేదని,గడప గడపకు తిరుగుతూ ముందే కోత విషయం చెప్పారని,రైతులు ఇష్టపడి ఒప్పుకున్నారని రాసిన దరఖాస్తుపై మేము ఇటీవల మాకు న్యాయం చేయాలని వేంసూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశాక ఐకెపి సిబ్బంది కొంతమందితో సంతకాలు చేయించారని తెలిపారు.అట్టి తప్పుడు దరఖాస్తును మీకు వాట్సాప్ లో కూడా పెట్టి మిమ్మలను తప్పు దోవ పట్టించడానికి యత్నాలు చేస్తున్నారన్నారు. పశాంతంగా ఉన్న గ్రామంలో రాజకీయ అడ్డుగోడలు పెడుతున్నారని నష్టపోయిన రైతులు అందరికీ పార్టీలకతీతంగా నష్టపోయిన సొమ్మును మిల్లర్ల నుండి ఇప్పించాలని శ్రీలత ను కోరారు.దీంతో అసలు సొమ్ము తో పాటు రాష్ట్ర ప్రభుత్వం రైతులపై గౌరవంతో ప్రకటించి ఇస్తున్న బోనస్ సొమ్ము కూడా నష్టపోయామని న్యాయం చేయాలని వేడుకొన్నారు.ఆమె స్పందిస్తూ నేలకొండపల్లి మిల్లర్ల నుండి అన్ని ట్రక్ షీట్స్ తెప్పించి లోపాలను పరిశీలించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో: నాయుడు శ్రీనివాసరావు,సిద్ధినిబోయిన వెంకటరమణ, బోయినపల్లి సత్యనారాయణ, పత్తేపురుపు రామాంజనేయులు, లక్ష్మయ్య,ఇమ్మడి పుల్లారావు,మా రాఘవరావు, పోలంపల్లి హనుమంతరావు, పర్సా నాగేశ్వరరావు, ఉమ్మడి యాకోబు,రాయల నరసింహారావు, పిల్లి వెంకటేశ్వరరావు, నాయుడు నరసింహారావు, ఇమ్మడి శంకరరావు, నందికోల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మెకు సిద్ధమైన ఆశాలు

మెడికల్ ఆఫీసర్ ఇందు ప్రియాంకకు సమ్మె నోటీసు



**వేంసూర్ ఫిబ్రవరి03( ప్రజాజ్యోతి):** ఫిబ్రవరి 12 న దేశవ్యాప్తశీగా కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరగనున్న దేశ వ్యాప్త సమ్మెలో మేము సైతం పాల్గొంటున్నామని సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండల ఆశాలు తెలిపారు.లేబర్ కోడ్లు రద్దు కాకుంటే తమకు కనీస వేతనం వచ్చే అవకాశం లేదని మేము సమ్మె లో పాల్గొంటున్నామని తెలుపుతూ మంగళవారం మధ్యాహ్నశీ బోజన విరామ సమయంలో సమ్మె నోటీసును సీఐటీయూ ఆధ్వర్యంలో మెడికల్ ఆఫీసర్ ఇందు ప్రియాంకకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లూరు చంద్రశేఖర్, అరుణ, స్వాతి, పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 10 లీటర్ల గుడుంబా పట్టివేత



**టేకులపల్లి, ఫిబ్రవరి03, ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీమ్ ఎస్సై గౌతమ్ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని కొత్త తండ, బొమ్మనపల్లి తండ,బిల్లుడు తండ, లచ్చ తండ, టేకులపల్లి గ్రామంలో నిమ్మర తనిఖీల నిర్వహించగా 10 లీటర్ల గుడుంబా స్వాధీన పరుచుకొని ఇద్దరు మహిళలపై భూక్య ఉష,అంకి అను మహిళలపై కేసు నమోదు అయినట్లు ఎస్సై తెలిపారు. ఈ తనిఖీల్లో సిబ్బంది వెంకటనారాయణ, గురువయ్య, సుమంత్, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

# దేశ గోప్యతను అడ్డుకోలేరు

మొదటిపేజీ తరువాయి..

వస్తుందని ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి స్పందిస్తూ.. మెటాను హెచ్చరించారు. వాట్సాప్ ప్రైవసీ పాలసీపై అసహనం వ్యక్తం చేసారు. భారత్‌లో కార్యకలాపాలు సాగించాలంటే ఇక్కడి చట్టాలను పాటించి తీరాల్సిందేనని స్పష్టం చేసారు. మా దేశ గోప్యతతో మీరు ఆడుకోలేరు. మా డేటాకు సంబంధించి ఒక్క అంకెను పంచుకోవడానికి కూడా మిమ్మల్ని అనుమతించము' అని అమెరికాకు చెందిన మెటాను సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ మందలించారు. దేశ చట్టాలను పాటించకపోతే భారతదేశం విడిచి వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించారు. వాట్సాప్ 2021 ప్రైవసీ పాలసీకి సంబంధించిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు తాజాగా విచారించింది. వాణిజ్య ప్రయోజనాల కోసం వినియోగదారుల డేటాను పంచుకోవడం దోపిడీ అని ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్



మెహతా వాదించారు. దేశంలోని లక్షలాది మంది పేదలు, చదువురాని ప్రజలు ప్రైవసీ పాలసీని అర్థం చేసుకోగలరా అని మెటా ప్రతినిధులను చీఫ్ జస్టిస్ సూటిగా ప్రశ్నించారు. .కొన్ని సందర్భాల్లో మెటా పాలసీలు అర్థం చేసుకోవడం తమకే ఇబ్బందిగా మారుతోందని, అలాంటప్పుడు గ్రామీణ భారత దేశ ప్రజలకు ఎలా అర్థం అవుతుందని ప్రశ్నించారు. కాగా, మెటా ఇంజినీరింగ్ బృందం ఇతరుల వాట్సాప్ మెసేజ్‌లను చదవగలదని వాట్సాప్ అంతర్జాతీయ వినియోగదారుల బృందం ఇటీవల అమెరికా కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ నేపథ్యంలో తాజాగా సుప్రీంకోర్టు హెచ్చరికలు మెటాను మరింత ఇబ్బందుల్లోకి నెట్టేస్తున్నాయి. కొన్నిసార్లు మెటా విధానాలను అర్థం చేసుకోవడానికి తాము కూడా ఇబ్బందిపడతామన్నారు. ఒకసారి తనకు ఓ వైద్యుడు వాట్సాప్‌లో మందుల ప్రిస్క్రిప్షన్ పంపితే.. దానికి సంబంధించిన ప్రకటనలే ఫోన్‌లో కనిపించాయన్నారు. ఇక దేశంలోని లక్షలాదిమంది పేద, చదువురాని ప్రజలు ఈ విధానాలను ఎలా అర్థం చేసుకుంటారని ప్రశ్నించారు. 2021 జనవరిలో వాట్సాప్ కొత్త ప్రైవసీ పాలసీని తీసుకొచ్చింది. దీని ప్రకారం.. యూజర్ల వాట్సాప్ బిజినెస్ అకౌంట్లతో జరిపే సంభాషణకు సంబంధించిన సమాచారాన్ని ఫేస్‌బుక్‌తో పంచుకోనేందుకు అనుమతి లభిస్తుంది. కొత్త పాలసీకి అంగీకరించని వారి ఖాతాలను రద్దు చేస్తామని తొలుత హెచ్చరించింది. కానీ, దీనిపై తీవ్రస్థాయిలో ఆందోళన వ్యక్తమైంది. ఇది వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించడమేనని అభ్యంతరాలు వచ్చాయి. దీనిపై జోక్యం చేసుకొన్న కేంద్ర ప్రభుత్వం వెంటనే పాలసీ అమలును నిలిపివేయాలని ఆదేశించింది. ఐటీ చట్టంలోని నిబంధనలకు ఈ కొత్త పాలసీ పూర్తి విరుద్ధంగా ఉందని తేల్చి చెప్పింది. ఈ పాలసీపై దాఖలైన పిటిషన్‌పై తాజాగా విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం పై వ్యాఖ్యలు చేసింది.

## భారత్ రష్యా వ్యూహాత్మక భాగస్వామి

మొదటిపేజీ తరువాయి..

దీతో జరిపిన ఫోన్ సంభాషణ గురించి ట్రంప్ ప్రస్తావిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. రష్యా నుంచి చమురు కొనుగోలును పూర్తిగా నిలిపివేస్తామని మోదీ తనకు మాటిచ్చారని ట్రంప్ ప్రకటించారు. తాము జరిపిన చర్చలు సఫలమయ్యాయని, ఇది అమెరికా సాధించిన గొప్ప విజయమని ఆయన అభివర్ణించారు. అయితే ట్రంప్ ప్రకటన వెలువడిన కొద్ది గంటల్లోనే రష్యా నుంచి ఈ



వివరణ రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. భారత ప్రభుత్వం మాత్రం ట్రంప్ వ్యాఖ్యలపై ఇంకా అధికారికంగా స్పందించాల్సి ఉంది. భారత్ వంటి దేశాలపై అమెరికా తన ఆధిపత్యాన్ని ప్రదర్శించేందుకు ప్రయత్నిస్తోందని పెస్కోవ్ ఆరోపించారు. వాషింగ్టన్ నుంచి బెదిరింపులు, ఒత్తిళ్లు వస్తున్నా న్యూఢిల్లీ వాటిని సమర్థంగా ఎదుర్కొంటోందని ప్రశంసించారు. ఇంధన భద్రత విషయంలో భారత్ తీసుకుంటున్న నిర్ణయాలు ఆ దేశ ప్రజల అవసరాలకు అనుగుణంగానే ఉంటాయని రష్యా బలంగా నమ్ముతోంది. ఇరు దేశాల మధ్య ఇంధన సహకారం కొనసాగుతుందని, ఎలాంటి మార్పులు ఉంటే దౌత్య మార్గాల్లో సమాచారం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఉక్రెయిన్ యుద్ధం మొదలైన తర్వాత రష్యాపై పాశ్చాత్య దేశాలు ఆంక్షలు విధించడంతో, భారత్ తక్కువ ధరకు రష్యా ముడి చమురును భారీగా దిగుమతి చేసుకుంటోంది. ప్రస్తుతం భారత్ చమురు అవసరాల్లో దాదాపు 40 శాతం రష్యా నుంచే తీరుతున్నాయి. ఈ వాణిజ్యం వల్ల భారత ఆర్థిక వ్యవస్థకు మేలు జరగడంతో పాటు, రష్యాకు కూడా ఆదాయం లభిస్తోంది. ఈ నేపథ్యంలో చమురు కొనుగోళ్లు ఆపేయడం అంత సులభం కాదని, ఇది కేవలం ట్రంప్ రాజకీయ విన్యాసాల్లో భాగం కావచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

# రేవంత్‌ను చూసి యువత ఛీ కొడుతోంది



మొదటిపేజీ తరువాయి..

హయాంలో లక్షా 65 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని, కానీ అప్పట్లో తమపై బురద చల్లి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడు పట్టుమని పది వేల పోస్టులకు కూడా నోటిఫికేషన్ ఇవ్వలేకపోయారని కేటీఆర్ ఆరోపించారు. మెగా డీఎస్సీ పేరిట దగా చేశారని, నిరుద్యోగ భృతి ఊసే లేదని మండిపడ్డారు. జాబ్ క్యాలెండర్‌కు పాతరేసి, పోటీ పరీక్షల నిర్వహణలో వరుస వైఫల్యాలు, కుంభకోణాలతో కాలం వెళ్లదీస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ వైఖరిని గమనిస్తున్న తెలంగాణ యువత, తమకు జరిగిన అన్యాయంపై ఆదిలాబాద్ నుంచి పోటీ పరీక్షల కేంద్రమైన అశోక్ నగర్ చౌరస్తా వరకు తిరుగుబాటుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.కేవలం నిరుద్యోగులనే కాకుండా రైతులు, మహిళలను సైతం కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా వంచించిందని కేటీఆర్ విమర్శించారు. గత మూడు విడతలుగా రైతుబంధు సాయాన్ని ఎగ్గొట్టి 70 లక్షల మంది అన్నదాతల పొట్టకొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో ఆత్మగౌరవంతో బతికిన రైతన్నను మళ్లీ అప్పుల ఊబిలోకి నెట్టారని ధ్వజమెత్తారు. అలాగే అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి మహిళకు రూ. 2500 ఇస్తామని చెప్పి, రెండేళ్లు గడుస్తున్నా ఒక్కరికి కూడా సాయం అందించలేదని, ఆరు గ్యారెంటీలు, 420 హామీలన్నీ బూటకమని తేలిపోయిందని ఎద్దేవా చేశారు.నిరుద్యోగుల జీవితాలను ఆగం చేసినందుకు ముఖ్యమంత్రి ముక్కు నేలకు రాసి క్షమాపణలు చెప్పినా యువత క్షమించే పరిస్థితి లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. మేధావుల ముసుగులో గతంలో గొంతు చించుకున్న వారంతా ఇప్పుడు మౌనంగా ఉండటం సిగ్గుచేటన్నారు. చైతన్యానికి ప్రతీకైన తెలంగాణ యువత పిడికిలి బిగిస్తే కాంగ్రెస్ పునాదులు కదిలిపోవడం ఖాయమని హెచ్చరించారు. రేవంత్ సర్కారుకు నిరుద్యోగుల ఉసురు తప్పక తగులుతుందని, త్వరలోనే ప్రజాగ్రహాన్ని రుచి చూడక తప్పదని జోస్యం చెప్పారు. అప్పటికే లక్షా 65 వేల ఉద్యోగాలను భర్తీ చేసిన బీఆర్‌ఎస్ ప్రభుత్వంపై పనిగట్టుకుని రేవంత్ చల్లిన బురద అంతా అబద్ధాలతో అందలం ఎక్కడానికేనని అందరికీ అర్థమైపోయిందని, పట్టుమని 10 వేల కొత్త ఉద్యోగాలకు కూడా నోటిఫికేషన్లు ఇవ్వని చేతకాని దద్దమ్మ పాలన చూసి నిరుద్యోగులే కాదు, వారి తల్లిదండ్రులు కూడా దుమ్మెత్తి పోస్తున్నారన్నారు. జాబ్ క్యాలెండర్‌కు పాతరేసి, వరుస కుంభకోణాలతో రేవంత్ సర్కారు జేబులు నింపుకుంటున్న తీరును నిత్యం తెలంగాణ సమాజం గమనిస్తూనే ఉందని, రెండు లక్షల ఉద్యోగాల హామీపై నాలుక మడతేసినంత మాత్రాన నాలుగు కోట్ల ప్రజలు ఊరుకుంటారని, ముఖ్యమంత్రి చేసిన మోసాన్ని మరిచిపోతారని అనుకుంటే అది పొరపాటే అని హెచ్చరించారు. తెలంగాణ నిరుద్యోగులను నమ్మించి నయవంచన చేసినందుకు ముఖ్యమంత్రి ముక్కును నేలకేసుకుని క్షమాపణలు చెప్పినా, పొర్లుదండాలు పెట్టినా క్షమించే ప్రసక్తే లేదని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిరుద్యోగులకు, విద్యార్థులకు చేస్తున్న ఈ ద్రోహంపై వెంటాడుతామన్నారు. మేధావుల ముసుగు వేసుకుని మాయమాటలతో మభ్యపెట్టిన గొంతులన్నీ గత రెండేళ్ల నుంచి మూగబోయినంత మాత్రాన మీరు చేసిన పాపం ఊరికే పోదని, నిరుద్యోగులకు, యువతకు అండగా ఉండాల్సిన బాధ్యత ఉందన్నారు కేటీఆర్. కేవలం నిరుద్యోగులను మాత్రమే కాకుండా రాష్ట్రంలోని అన్ని వర్గాలను రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఇప్పటికే మూడు దఫాలుగా రైతుబంధు ఎగ్గొట్టి 70 లక్షల మంది అన్నదాతల పొట్టకొట్టారు. కేసీఆర్ పాలనలో ఆత్మగౌరవంతో బతికిన రైతన్నను మళ్లీ అప్పులపాలు చేసి తీరని ద్రోహం చేశారని తెలిపారు. సీ.ఎం సీటుపై కూర్చున్న మరుక్షణంలోనే ప్రతి మహిళకు రూ. 2500 ఇస్తానని చెప్పిన మాటలకు రెండేళ్లయినా ఒక్కరికీ దిక్కులేకపోవడంతో ఆడబిడ్డలు కోపంతో రగిలిపోతున్నారన్నారు. ఆరు గ్యారంటీలన్నీ అక్షరాలా గారడీలేనని, 420 హామీలన్నీ నయవంచన మాత్రమేనని తన నిజస్వరూపాన్ని బయటపెట్టిన రేవంత్ సర్కారుకు నిరుద్యోగుల ఉసురు తగలడం ఖాయం అన్నారు. మెగా డీఎస్సీ పేరిట దగా, నిరుద్యోగ భృతి పేరిట చేసిన ద్రోహానికి గుణపాఠం చెప్పేందుకు ఆదిలాబాద్ నుంచి అశోక్ నగర్ చౌరస్తా వరకూ ప్రతి నిరుద్యోగి సిద్ధంగా ఉన్నాడని తెలిపారు. చైతన్యానికి ప్రతీకైన తెలంగాణ యువత సంఘటిత శక్తిలో ఉన్న బలం ఏంటో, వారు బిగించే పిడికిళ్లు కాంగ్రెస్ పునాదులను ఎలా పెకిలిస్తాయో త్వరలోనే చూస్తామని కేటీఆర్ తెలిపారు.

## రష్యా నుంచి చమురు కొనుగోళ్లలో హామీ

మొదటిపేజీ తరువాయి..

కొనే దేశాలపై 500 శాతం సుంకాలను బాదాలనే వివాదాస్పద బిల్లును ప్రతిపాదించిన అమెరికా సెనేటర్ లిండ్సే గ్రాహమ్ కీలక వ్యాఖ్యలు చేశారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లను తగ్గిస్తామనే స్పష్టమైన హామీని భారత్ ఇవ్వబట్టే, ట్రేడ్ డీల్‌కు ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ పచ్చజెండా ఊపారని ఆయన అన్నారు. ఉక్రెయిన్‌పై ఎడతెరిపి లేని దాడులు చేస్తున్న రష్యాకు అతిపెద్ద ఆదాయ వనరుగా మారిన భారత్ లాంటి కస్టమర్‌ను దూరం చేయడంలో ట్రంప్ సఫలం అయ్యారన్నారు. మొత్తం మీద భారత్‌తో ట్రేడ్ డీల్, రష్యా - ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించే విషయాల్లో ట్రంప్ ప్లాన్ సక్సెస్ అయిందని గ్రాహమ్ కొనియాడారు. ఈమేరకు ఎక్స్ వేదికగా ఆయన ఒక ట్వీట్ చేశారు. అమెరికా ప్రెసిడెంట్ భారీ సుంకాలను ప్రకటించినా, భారత్ చాలా సంయమనంతో వ్యవహరించిందని కొనియాడారు. ఈ విషయంలో భారత్‌ను ఇతర దేశాలు అనుసరించాల్సిందన్నారు. భారత్ తన ప్రవర్తనా విధానంతో సుంకాల తగ్గింపు కంటే ఎక్కువగా మంచిపేరును సంపాదించిందని లిండ్సే గ్రాహమ్ కితాబిచ్చారు. రష్యా నుంచి చమురును కొంటున్న మిగతా పెద్ద దేశాలు రాబోయే రోజుల్లో భారత్‌ను అనుసరిస్తాయనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. వాణిజ్యపరమైన ఒత్తిడి పెరిగితేనే ఉక్రెయిన్‌తో శాంతి చర్చలకు రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రాధాన్యం ఇస్తారన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లను తగ్గిస్తామని ఇప్పుడు భారత్ తీసుకున్న నిర్ణయం అనేది ఆ



దిశగా పడిన కీలక ముందడుగు లాంటిదన్నారు. "భారత్‌తో ట్రేడ్ డీల్ కుదుర్చుకున్నందుకు ప్రెసిడెంట్ ట్రంప్‌ను అభినందనలు. అమెరికాకు అత్యంత ఆప్తదేశం భారత్. దానితో వాణిజ్య అవరోధాలు తొలగినందుకు సంతోషంగా ఉంది. ఇండో- పసిఫిక్ ప్రాంతంలో చైనాను ఎదుర్కొనేందుకు అమెరికాకు భారత్ సహాయం అవసరం. కొత్త డీల్‌లో భాగంగా అమెరికా చమురును భారత్ కొంటుంది. రష్యాతో చమురు అనుబంధాన్ని తగ్గిస్తుంది. దీనివల్ల ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధాన్ని ఆపొచ్చు" అని పేర్కొంటూ అమెరికా సెనెట్ విదేశీ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ జిమ్ రిష్ ట్వీట్ చేశారు."ఇకపై భారత్‌కు మరిన్ని వ్యవసాయ ఉత్పత్తులను అమెరికా రైతులు ఎగుమతి చేయొచ్చు. అతిపెద్ద భారత మార్కెట్ వల్ల గ్రామీణ అమెరికాకు ఆర్థిక ప్రయోజనం చేకూరుతుంది. జనాభా పెరుగుతుండటం అనే అంశం భారత మార్కెట్‌ను మరింత ఆకర్షణీయంగా మారుస్తోంది. కొత్తగా కుదిరిన ట్రేడ్ డీల్ అమెరికాకు ప్రయోజనకరం. ప్రత్యేకించి మా వ్యవసాయ రంగానికి కలిసొస్తుంది. 2024 ఆర్థిక సంవత్సరంలో భారత్‌తో ట్రేడ్ చేసి 1.3 బిలియన్ డాలర్ల వాణిజ్య లోటును అమెరికా ఎదుర్కొంది. ఇకపై ఈ లోటు తగ్గుతుంది" అని అమెరికా వ్యవసాయ శాఖ మంత్రి బ్రూక్ రోలిన్స్ పేర్కొన్నారు. "భారత్‌తో అమెరికా ట్రేడ్ డీల్ కుదరడం సంతోషకరం. ఇందుకోసం ప్రెసిడెంట్ ట్రంప్‌ను 'డీల్ మేకర్ ఇన్ చీఫ్' అని పిలవొచ్చు. చమురు డీల్స్ ద్వారా అమెరికాపై సిరుల వర్షాన్ని ట్రంప్ కురిపిస్తున్నారు. దేశానికి భారీ పెట్టుబడులు వస్తున్నాయి. భారత్‌తో ఇంధన దౌత్యాన్ని నెరపడంలో ట్రంప్ సక్సెస్ అయ్యారు. అంతర్జాతీయ సంబంధాలు ఈ విధంగా బలోపేతం అయితేనే అమెరికా వికసిస్తుంది" అని అమెరికా హోం, ఇంధన వ్యవహారాల శాఖల మంత్రి డౌగ్ బర్గమ్ తెలిపారు."ట్రేడ్ డీల్‌పై అమెరికాతో చర్చలు జరిపే క్రమంలో భారత్ వ్యవహరించిన తీరు భేష్. భారత్ చాలా ఓపికగా ఆచితూచి పావులు కదిపింది. ఏ తరుణంలోనూ అమెరికాతో ఉద్రిక్తతలు పెరిగే అవకాశాన్ని ఇవ్వలేదు. అమెరికా వ్యవసాయ ఉత్పత్తులకు తమ మార్కెట్‌లోకి ఎంట్రీని ఇవ్వలేమని భారత్ తేల్చి చెప్పింది. కానీ వాణిజ్య లోటును తగ్గించేందుకు ఓపికగా చర్చలు జరిపింది" అని ... ట్రేడ్ డీల్‌ను మాత్రమే కుదుర్చుకుంటామని అమెరికా ప్రభుత్వం వాదించింది. దీంతో ఏటా దాదాపు 500 బిలియన్ డాలర్ల విలువైన అమెరికా వ్యవసాయ, టెక్నాలజీ, ఇంధన ఉత్పత్తులను కొనేందుకు భారత్ అంగీకరించింది. వస్తు,సేవల ఎగుమతిదారులుగా తనకు అత్యంత ముఖ్యమైన అమెరికా మార్కెట్ కోసం భారత్ వ్యూహాత్మకంగా ఈ నిర్ణయం తీసుకుంది. ఇందుకు ప్రతిగా భారత్‌పై విధించిన 25 శాతం సుంకాన్ని 18 శాతానికి తగ్గిస్తామని అమెరికా ప్రకటించింది" అని అమెరికాకు చెందిన వాణిజ్య వ్యవహారాల అధ్యయన సంస్థ సెంటర్ ఫర్ స్ట్రాటజిక్ అండ్ ఇంటర్నేషనల్ స్టడీస్ (సీఎస్ఐఎస్)కు చెందిన నిపుణులు రిచర్డ్ రోసో విశ్లేషించారు.

# జీవన్ రెడ్డి వర్గీయులకు మొండిచేయి

మొదటిపేజీ తరువాయి..

డాక్టర్ సంజయ్ కనున్నట్లోనే కేటాయించారు. ఆయన సూచించిన వారికే టికెట్లు దక్కాయి. దీంతో కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి మోమారు తీవ్ర అసంతృప్తితో



రగిలిపోతున్నారు. ఈ క్రమంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి మున్సిపల్ ఎన్నికల టికెట్ల పంపిణీ విషయంలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. సీట్ల పంపకంలో.. తన గొంతు కోశారని, కాంగ్రెస్ అధిష్టానం తన వర్గానికి న్యాయం చేయలేదని అనుచరుల ఎదుట ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. జగిత్యాల మున్సిపాలిటీలో మొత్తం 50 వార్డులు ఉండగా.. 29 టికెట్లు ఎమ్మెల్యే ఎం.సంజయ్ కుమార్ వర్గానికి, 21 టికెట్లు జీవన్ రెడ్డి వర్గానికి పార్టీ అధిష్టానం కేటాయించి నట్లు సమాచారం. ఈ అంశం జీవన్ రెడ్డి వర్గంలో మరింత అసంతృప్తిని పెంచినట్లు తెలుస్తోంది. మరోవైపు ఏడాదిన్నర కాలంగా సంజయ్ కుమార్, జీవన్ రెడ్డి మధ్య విభేదాలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన సంజయ్‌కు పార్టీలో ప్రాధాన్యం ఇవ్వడంపై జీవన్ రెడ్డి గతంలోనే ఘాటుగా విమర్శించారు. ఇప్పుడు టికెట్ల అంశంతో ఆ విభేదాలు మరింత ముదిరినట్లు తెలుస్తోంది. మున్సిపాలిటీ టికెట్ల కేటాయింపులో జీవన్ రెడ్డి రియాక్షన్‌పై జిల్లాలో ఉత్కంఠ నెలకొంది. ఈ క్రమంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ క్యాంప్ ఆఫీస్ వద్ద భద్రతా ఏర్పాట్లు పెంచారు పోలీసులు. కాంగ్రెస్ పార్టీలో జీవన్ రెడ్డి భవిష్యత్తు క్లైమాక్స్‌కు చేరుకుందనే చర్చలు జోరుగా వినిపిస్తున్నాయి.

## ట్రాక్టర్ బోల్తా: నలుగురు కూలీల మృతి

మొదటిపేజీ తరువాయి..

అదుపుతప్పి నీటి గుంతలో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో నలుగురు కూలీలు మృతి చెందగా, పలువురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.

# రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల

హైదరాబాద్,ఫిబ్రవరి 3(ప్రజాజ్యోతి): రైతుల అవసరాల మేరకు ప్రతి మంగళవారం నిర్వహించే రైతునేస్తంలో అంశం నిర్ణయించి, , దానికి తగ్గ రైతు అనుభవాలు, పొలాల నుండి ప్రత్యక్షంగా రైతులు వాటిని చూసేటట్లు ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. మంగళవారం జరిగిన రైతు నేస్తం కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని రైతులతో ముఖాముఖి ముచ్చటించారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన రైతులు తమ వ్యవసాయ అనుభవాలు, ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ పథకాల వల్ల పొందుతున్న ప్రయోజనాలను మంత్రితో పంచుకున్నారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా రైతు శివ సమగ్ర వ్యవసాయం మరియు ప్రకృతి వ్యవసాయం అంశాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించారు. అలాగే ఇఫ్కో కంపెనీ స్టేట్ మార్కెటింగ్ మేనేజర్ కృపా శంకర్ నానో యూరియా వినియోగం, దాని ప్రయోజనాలు, సరైన వాడక విధానంపై రైతులకు సమగ్రంగా వివరించారు. పీజేటీఎస్ఏయూ నుంచి వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ కిరణ్ బాబు , డాక్టర్ అరుణశ్రీ యాసంగి వరిలో వచ్చే పురుగులు, తెగుళ్లు,వాటి సమర్థవంతమైన యాజమాన్యంపై రైతులకు శాస్త్రీయంగా వివరించారు. కార్యక్రమంలో భాగంగా యూరియా యాప్ అమలుపై మంత్రి స్వయంగా రైతులను ప్రశ్నించి వివరాలను తెలుసుకున్నారు. యాప్ ద్వారా ఎరువుల సరఫరా పారదర్శకంగా, సులభంగా జరుగుతుండటంపై రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా యూరియా లభ్యత, సమయానికి సరఫరా వంటి అంశాలు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని వారు తెలిపారు. తేనెటీగల పెంపకం చేస్తూ అధిక ఆదాయం సాధిస్తున్న జగిత్యాల జిల్లా పూడూరు గ్రామానికి చెందిన రైతు రామక్రిష్ణని, అలాగే ప్రకృతి వ్యవసాయం ద్వారా లాభాలు పొందుతున్న రంగారెడ్డి



జిల్లాకు చెందిన రైతు శివని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి వినూత్న వ్యవసాయ విధానాలను మరింత మంది రైతులు అనుసరించేలా అధికారులు ప్రోత్సహించాలని సూచించారు. ఇటీవల ప్రభుత్వం చేపట్టిన కంది కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి రైతులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కేంద్రాల వల్ల రైతులకు గిట్టుబాటు ధర లభిస్తోందని, మధ్యవర్తుల బెడద తగ్గిందని రైతులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమంలో రైతుల అవసరాల మేరకు అంశాలను ముందుగానే నిర్ణయించాలని అధికారులకు సూచించారు. నిర్ణయించిన అంశాలకు అనుగుణంగా రైతుల అనుభవాలు, విజయగాథలను క్షేత్రస్థాయిలో పొలాల నుంచే ప్రత్యక్షంగా ఇతర రైతులు చూసేలా ప్రదర్శనలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. రైతు నేస్తం కార్యక్రమం సమర్థవంతంగా కొనసాగుతున్న తీరును, రైతులకు చేరువయ్యేలా అధికారులు, శాస్త్రవేత్తలు చేస్తున్న కృషిని మంత్రి ప్రశంసించారు.

భద్రకాళిని దర్శించుకున్న పవన్ సతీమణి

వరంగల్,ఫిబ్రవరి3(ప్రజాజ్యోతి): ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సతీమణి అన్నా లెజినోవా వరంగల్ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. మంగళవారం ఆలయానికి విచ్చేసిన అన్నా లెజినోవాకు.. ఆలయ ధర్మకర్త తొనుపునూరి వీరన్న స్వాగతం పలికారు. తొలుత ఆదిశంకరాచార్యులు, వల్లభ గణపతిని దర్శించుకున్న అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ స్వపన మండపంలో ముఖ్యఅర్చకులు వెంకటనాగరాజ శర్మ, వేదపండితులు ప్రదీప్ కుమార్ శర్మ మహదాశీర్వచనం పలికి.. అమ్మవారి శేషవస్త్రాలు బహూకరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967